RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



26 జూన్ 2025 గురువారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:23

## నింగిలోకి దుసుకేల్లిన ఫాల్కన్-9 రాకెట్





న్యూ డిల్లీ జూన్ 25 : భారతీయులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా రోదసి యాత్ర ఎట్టకేలకు ప్రారంభమైంది. 'యాక్సియం-4' మిషన్‌లో భాగంగా శుభాన్షుతోపాటు మరో ముగ్గురు వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి బయల్దేరి వెళ్లారు. వీరు ప్రయాణిస్తున్న ఫాల్కన్-9 రాకెట్ ఫ్లోరిడాలోని నాసాకు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి నింగిలోకి దూసుకెళ్లింది. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12:01 గంటలకు ఈ ప్రయోగం జరిగింది. ఈ వ్యోమనౌక గురువారం సాయంత్రం 4:30 గంటలకు ఐఎస్ఎస్‌తో అనుసంధానం కానుంది. 14 రోజులపాటూ వ్యోమగాములు అంతరిక్షంలో ఉండనున్నారు. నాసా సహకారంతో శుక్లా ఐఎస్ఎస్‌లో వివిధ శాస్త్రీయ పరిశోధనలు చేయనున్నారు. ఈ మిషన్‌కు శుక్లా పైలట్‌గా వ్యవహరిస్తున్నారు.అమెరికా ప్రైవేట్ స్పేస్ సంస్థ యాక్సియం చేపడుతున్న మానవ సహిత అంతరిక్ష ప్రయోగం 'ఏఎక్స్-4' మిషన్ లో భాగంగా స్పేస్ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా శుభాన్షు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. దీంతో ప్రైవేట్ రోదసి యాత్ర ద్వారా ఐఎస్ఎస్‌కు వెళ్లిన తొలి భారత వ్యోమగామిగా శుభాన్షు చరిత్రకెక్కారు. ఇప్పటికే భారత్‌కు చెందిన ప్రముఖ వ్యోమగామి రాకేశ్ శర్మ రోదసి యాత్ర చేపట్టిన విషయం తెలిసిందే. రష్యా సహకారంతో అంతరిక్షయానం చేశారు. రాకేశ్ శర్మ రోదసి యాత్ర చేసిన నాలుగు దశాబ్దాల (1984) తర్వాత శుభాన్షు ఈ గౌరవాన్ని దక్కించుకున్నారు.

## శుభాంశు శుక్లా 140 కోట్ల మంది ఆకాంక్షలను మోసుకెళ్లారు : ప్రధాని మోదీ



న్యూ డిల్లీ జూన్ 25: భారత వ్యోమగామి శుభాంశు శుక్లా యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్షంలోకి వెళ్లారు. దాంతో దాదాపు 41 ఏళ్ల తర్వాత అంతరిక్షంలో అడుగుపెట్టిన తొలి భారత వ్యోమగామిగా ఆయన చరిత్రలో నిలిచారు. ఈ మిషన్‌కు శుక్లా గ్రూప్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. దీనిపై తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు.ఇక భారత్, హంగేరీ, పోలాండ్, యూఎస్ వ్యోమగాములతో కూడిన స్పేస్ మిషన్ ప్రయోగం విజయవంతం కావడంతో ప్రధాని మోదీ వ్యోమగాములకు అభినందనలు తెలియజేశారు. భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన తొలి భారతీయుడిగా చరిత్రలో నిలిచారన్నారు. కోట్ల మంది భారతీయుల కలలు, కోరికలు, ఆకాంక్షలను ఆయన మోసుకెళ్లారని కొనియాడారు.ఫ్లోరిడాలోని నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం 12:01 గంటలకు (భారత కాలమానం ప్రకారం) చేపట్టిన ప్రయోగం విజయవంతమైంది. ఫాల్కన్ 9 రాకెట్ సక్సెస్‌ఫుల్‌గా అంతరిక్షంలోకి వెళ్లింది. కొన్ని నిమిషాల తర్వాత వారు ప్రయాణిస్తున్న వ్యోమనౌక రాకెట్ నుంచి విడిపోయి భూకక్ష్యలోకి ప్రవేశించింది. 28 గంటల ప్రయాణం తర్వాత అంటే గురువారం సాయంత్రం 4.30 గంటలకు వ్యోమనౌక ఐఎస్ఎస్‌తో అనుసంధానం కానుంది.ఐఎస్ఎస్‌లో శుభాంశు బృందం 14 రోజులపాటు ఉంటుంది. భారరహిత స్థితిలో పలు ప్రయోగాలు నిర్వహించడంతోపాటు ప్రధాని మోదీ, పాఠశాల విద్యార్థులు, ఇతరులతో వ్యోమగాములు అక్కడి నుంచి ముచ్చటించనునునారు.

## భారత అంతరిక్ష చరిత్రలో కొత్త మైలురాయి..

### శుభాంశు శుక్లా రోదసి యాత్రపై రాష్ట్రపతి



న్యూ డిల్లీ జూన్ 25 : భారతదేశానికి చెందిన వ్యోమగామి శుభాంశు శుక్లా యాక్సియం-4 మిషన్‌లో భాగంగా బుధవారం రోదసిలోకి వెళ్లారు. దాంతో దాదాపు 41 ఏళ్ల తర్వాత అంతరిక్షంలో అడుగుపెట్టిన తొలి భారత వ్యోమగామిగా ఆయన చరిత్రలో సృష్టించారు. ఈ మిషన్‌కు శుక్లా గ్రూప్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రయోగం సక్సెస్‌పై తాజాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మ స్పందించారు.ఫాల్కన్ 9 రాకెట్‌లో భారత్ నుంచి గ్రూప్ కెప్టెన్‌గా వెళ్లిన శుభాంశు శుక్లా భారత అంతరిక్ష చరిత్రలో కొత్త మైలురాయిని నెలకొల్పారని రాష్ట్రపతి అన్నారు. వారి ప్రయాణంపై దేశం మొత్తం సంతోషంగా, గర్వంగా ఉందని వ్యాఖ్యానించారు. 'మీరు, యాక్సియం-4 మిషన్‌లోని ఇతర దేశాల వ్యోమగాములు కలిసి ప్రపంచం అంతా ఒకే కుటుంబమని నిరూపించారు.' అని రాష్ట్రపతి ప్రశంసించారు.నాసా, ఇస్రో మధ్య శాశ్వత భాగస్వామ్యాన్ని ప్రతిబింబించే ఈ మిషన్ విజయవంతం కావాలని తాను ఆకాంక్షిస్తున్నానని రాష్ట్రపతి ముర్మ చెప్పారు. అక్కడ వ్యోమగాములు చేసే విస్తృత ప్రయోగాలు, శాస్త్రీయ అధ్యయనాలు, అంతరిక్ష యాత్రలకు ముందడుగుగా మారనున్నాయని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. ఫ్లోరిడాలోని నాసాకు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం మధ్యాహ్నం 12:01 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ప్రయోగం విజయవంతమైంది.ఫాల్కన్ 9 రాకెట్ సక్సెస్‌ఫుల్‌గా అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత కొన్ని నిమిషాలకు వారు ప్రయాణిస్తున్న వ్యోమనౌక రాకెట్ నుంచి విడిపోయి భూకక్ష్యలోకి ప్రవేశించింది. 28 గంటల ప్రయాణం తర్వాత అంటే గురువారం సాయంత్రం 4.30 గంటలకు వ్యోమనౌక ఐఎస్ఎస్‌తో అనుసంధానం కానుంది. ఐఎస్ఎస్‌లో శుభాంశు బృందం 14 రోజులపాటు ఉంటుంది. భారరహిత స్థితిలో పలు ప్రయోగాలు నిర్వహించడంతోపాటు ప్రధాని మోదీ, పాఠశాల విద్యార్థులు, ఇతరులతో వ్యోమగాములు అక్కడి నుంచి మాట్లాడనున్నారు.

## విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలి...

జిల్లాల్లోని ఐఏఎస్ అధికారులు వారానికి రెండు పాఠశాలలను సందర్శించాలి..

పాఠశాలల్లో అవసరమైన మేర నూతన గదులు నిర్మించాలి...

పాఠశాలల్లో సోలార్ కిచెన్లు ఏర్పాటు చేయాలి

పదో తరగతి ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరూ ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలి


విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి




హైదరాబాద్: తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. విద్యా శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 48 వేల మంది చేరారని అధికారులు సీఎంకు వివరించారు. పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీకి సంబంధించి గ్యాస్, కట్టెల పొయ్యిల బాధల నుంచి మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు విముక్తి కల్పించాలని... సోలార్ కిచెన్లు ఏర్పాటుపై తక్షణమే దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు తెలియజేశారు. పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్మీడియట్‌లో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా కచ్చితంగా ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ అనంతరం జీవనోపాధికి అవసరమైన స్కిల్ కోర్సుల్లో శిక్షణ పొందవచ్చని.. తద్వారా వారి జీవితానికి ఢోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ ఏ.శ్రీదేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం.హరిత తదితరులు పాల్గొన్నారు.

## మాకు దేశమే తొలి ప్రాధాన్యం. కానీ, కొందరికి ప్రధాని మోదీనే ప్రాధాన్యం'

### ఎంపీ శశిథరూర్ పై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు





న్యూ దిఇల్లీ జూన్ 25: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎంపీ శశిథరూర్ మోదీ ప్రభుత్వ అనుకూల వ్యాఖ్యలు చేస్తూ గత కొంత కాలంగా సొంత పార్టీ నుంచే తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ప్రచారం కోసం అఖిలపక్ష బృందానికి నాయకత్వం వహించడానికి శశిథరూర్‌ను మోదీ ప్రభుత్వం ఎంపిక చేసినప్పటి నుంచి థరూర్-కాంగ్రెస్ మధ్య విభేదాలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలో మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానాలపై ప్రశంసలు కురిపిస్తూ ఆయన ఓ ఆంగ్ల పత్రికలో రాసిన వ్యాసం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ఇలా మోదీని పదేపదే ప్రశంసిండచంపై కాంగ్రెస్ అధిష్ఠానం థరూర్‌పై గుర్రుగా ఉంది.ఈ క్రమంలో థరూర్‌ను ఉద్దేశించి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. 'మాకు దేశమే తొలి ప్రాధాన్యం. కానీ, కొందరికి ప్రధాని మోదీనే ప్రాధాన్యం' అంటూ వ్యాఖ్యానించారు. విలేకరుల సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ .. 'శశి థరూర్ ఆంగ్ల భాషలో నిష్ణాతులు. ఆయన భాష చాలా బాగుంది. అందుకే ఆయనను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడిని చేశాం. ఆయన వ్యాఖ్యలపై దృష్టి పెట్టాల్సిన అవసరం లేదు. దేశ క్షేమం, రాజ్యాంగ పరిరక్షణపైనే మా దృష్టి. మేము దేశం కోసం కలిసి నిలబడతాం. ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా దేశం కోసమే నిలబడ్డాం. మాకు దేశమే తొలి ప్రాధాన్యం. ఆ తర్వాతే పార్టీ. కానీ కొంతమందికి మాత్రం ప్రధాని మోదీయే తొలి ప్రాధాన్యం' అంటూ వ్యాఖ్యానించారు.శశిథరూర్ రాసిన వ్యాసాన్ని ప్రధాని కార్యాలయం సోమవారం ఎక్స్‌లో పోస్టు చేసింది. ప్రపంచవ్యాప్తంగా దేశం ఒంటరిగా ఉందంటూ మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానంపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలకు విరుద్ధంగా ఆ వ్యాసంలో థరూర్ అభిప్రాయాలు ఉండటం గమనార్హం. 'ఆపరేషన్ సింధూర్' తర్వాత జరిగిన దౌత్యపరమైన కృషి జాతీయ సంకల్పం, ప్రభావవంతమైన వ్యక్తీకరణకు రుజువుగా పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత జరిగిన పరిణామాలు, ఆపరేషన్ సింధూర్‌తో భారత్ దృఢమైన ప్రతిస్పందనను చాటి చెప్పిందని తెలిపారు. ఇది మన విదేశాంగ విధానానికి కీలక ఘట్టాన్ని అందించిందని వ్యాఖ్యానించారు.

ప్రజాబలం

26 జూన్ 2025 గురువారం

# తీరప్రాంత పరిరక్షణలో నౌకాదళ అసమాన సేవలు

భారత నావికాదళం దేశం యొక్క సముద్ర సరిహద్దులను భద్ర పరచుటలో, ఓడరేవు సందర్శనల ద్వారా, భారతదేశం అంతర్జాతీయ సంబంధాలను విస్తరించుటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. భారతదేశ నావికా దళం భారత సైనిక దళాల యొక్క సముద్ర విభాగం. భారతదేశ రాష్ట్రపతి నౌకాదళానికి సర్వ సైన్యాధ్యక్షుడు. కేవలం దేశ రక్షణకే కాకుండా మానవతా సహాయాలకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు సహాయం కొరకు భారత ప్రభుత్వం నేవీని వినియోగిస్తుంది. ఉమ్మడి వ్యాయామాలు, మానవతావాద మిషన్లు, విపత్తు ఉపశమనం మొదలైనవి వారి కర్తవ్యాలు. భారత దేశంలో క్రీ. పూ. 2300లో ప్రస్తుత గుజరాత్ లోని మంగ్రోల్ దగ్గర మొట్టమొదటి నౌకాతీరం నిర్మించ బడినది. క్రీ.పూ. 4వ శతాబ్దంలో మౌర్య సామ్రాజ్యంలో మొదటిసారి నౌకా విభాగాన్ని ఏర్పరిచారు. చంద్రగుప్త మౌర్యుడి ప్రధాన మంత్రి అయిన చాణక్యుడు తాను రచించిన అర్ధ శాస్త్రంలో నవాధ్యక్ష పేరుతో నదీ జలాల వినియోగం గురించి నిర్దేశించాడు. బ్రిటిషు ప్రభుత్వం భారత దేశాన్ని పాలిస్తున్నప్పుడు 1830లో రాయల్ ఇండియన్ నేవిని ఏర్పరిచారు. ఇది 1946 నాటికి 78 ఓడలు, 2000 మంది నిబ్బంది కలిగి ఉండేది. 26 జనవరి 1950 న భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చిన రోజున నౌకా దళానికి ఇండియన్ నేవిగా, వాహకాలకు ఇండియన్ నావల్ షిప్ గా పేరు పెట్టారు. 1961లో జరిగిన ఆపరేషన్ విజయ్ లో ఇండియన్ నేవి మొట్ట మొదటి సారి యుద్ధంలో పాల్గొన్నది. 1965లో జరిగిన భారత్ – పాక్ యుద్ధంలో నేవి ఎక్కువ పాల్గొనక పోయిన తీర ప్రాంతాల పరిరక్షణలో కీలకపాత్ర వహించింది. 1971లో జరిగిన భారత్ – పాక్ యుద్ధంలో నేవి విశిష్టమైన పాత్ర పోషించింది. ఈ యుద్ధంలో పాకిస్తాన్ దగ్గర ఉన్న అత్యంత ప్రమాదకరమైన పి ఎన్ ఎస్ ఘాజి జలాంతర్గామిని ధ్వసం చేసి సముద్రంలో ముంచి వేసిన ఘనత ఐ ఎన్ ఎస్– రాజ్ పుత్ కు దక్కుతుంది. ఐ ఎన్ ఎస్ నిర్ఘాట్, ఐ ఎన్ ఎస్ నిపత్ లు కరాచీ పోరను చుట్టిముట్టి మిగిలిన పాకిస్తాన్ పోర్టులతో రాకపోకలను, పాక్ సైన్యానికి సహాయాన్ని అడ్డుకొని భారత దేశానికి విజయాన్ని అందించడంలో ముఖ్యపాత్ర వహించాయి. 2004లో దక్షిణ భారత దేశాన సునామి సంభవించి నపుడు కొద్ది గంటల్లోనే నేవి 27 నౌకలు, 19 హెలీకాప్టర్లు, 06 యుద్ధ విమానా నౌకలు, 5000 మంది సిబ్బందితో ముందుగా సహాయ చర్యలు చేపట్టింది. నేవి చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున సహాయ చర్యలు చేపట్టడం ఇదే ప్రథమం. ఆధునిక భారతీయ నౌకాదళం హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన స్థానాన్ని మెరుగు పరిచేందుకు వేగవంతమైన పునర్నిర్మాణంలో భాగంగా ఉంది. ఈ నివేదిక ప్రకారం 58,000 మంది సిబ్బంది, విమాన వాహక నౌక, పెద్ద రవాణా ఓడ, 15 యుద్ధ నౌకలు, 8 గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్లు, 24 కొర్వెట్టెలు, 13 సంప్రదాయ జలాంతర్గాములు, 1 అణు దాడి జలాంతర్గామి, 30 పెట్రోల్ ఓడలు, వివిధ సహాయక నౌకలు మొదలైనవి భారత నావికా దళంలో భాగం. భారత నావికా దళంలో తూర్పు కమాండ్ – విశాఖపట్నం, పశ్చిమ కమాండ్ – ముంబాయి దక్షిణ కమాండ్ – కోచి, అండమాన్ నికోబార్ నావల్ – పోర్ట్ బ్లెయిర్ అనే 4 కమాండ్ లు ఉన్నాయి. 1985 నుండి అణు జలాంత ర్గాములను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవి కృషి చేస్తోంది. 1987లో భారత నౌకా దళంలో జలాంతర్గాముల విభాగాన్ని ఏర్పాటు చేశారు. జలాంత ర్గాముల నుండి టర్ఫీడో అను క్షిపణులను ప్రయోగిస్తారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మొట్ట మొదటి సబ్ మెరైన్ – ఐ ఎన్ ఎస్ షల్కి. 8 డిసెంబర్ 1967లో భారత నౌకా దళంలో ప్రవేశ పెట్టబడిన తొలి జలాంతర్గామి – ఐ ఎన్ ఎస్ కల్వరి. జలయుద్ధం చేయాల్సి వచ్చినప్పుడు, భారత నావికా దళానికి ఎంతగానో ఉ పకరిస్తుందని భావిస్తున్న ఎలక్ట్రానిక్ టోర్పెడో 'వారుణాస్త్ర' స్వదేశీ పరిజ్ఞానంతో భారత్ అభివృద్ధి చేసిన జలాంతర్గామి విధ్వంసక టార్పెడో. భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థకు చెందిన నేవల్ సైన్స్ అండ్ టెక్నొలాజికల్ లేబొరేటరీ ఈ హెవీవెయిట్ టార్పెడోను అభివృద్ధి చేసింది. సముద్ర గర్భంలో... శత్రు దేశపు సబ్ మెరైన్ ధ్వంసం చేసే టార్పెడో ఇది. ఓడనుండి ప్రయోగించే రకపు వారుణాస్త్రను 2016 జూన్ 26న న భారత నౌకాదళంలో చేర్చుకున్నారు. యుద్ధ నౌక నుంచే ఈ హెవీ వెయిట్ టార్పెడోను సముద్రంలో దాగి ఉన్న శత్రు దేశపు జలాంతర్గామిపై ప్రయోగించవచ్చు. 95 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో తయారైంది. ప్రపంచంలో జీపీఎస్ ఆధారంగా దూసుకుపోయే ఏకైక టార్పెడోగా వారుణాస్త్ర వినుతికెక్కింది. ఐ ఎన్ ఎస్ కల్వరి – 14 డిసెంబర్ 2017న, ఖండేరి సెప్టెంబర్ 2019న, కరంజ్ మార్చి 2021న, వేలా నవంబర్ 2021న, వాగిర్– నవంబర్ 2020లో ప్రారంభించ బడింది. 2023 జనవరి 23న వగీర్ జల ప్రవేశం చేయడంతో, భారత నౌకాదళంలో చేరి, భారతదేశం జలాంతర్గామి నిర్మాణ దేశంగా తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంది. వగీర్ అంటే ఇసుక సొరచేప. ఐఎన్ఎస్ వగీర్లో ప్రపంచంలోని అత్యుత్తమ సెన్సార్లు ఉన్నాయి.

# నల్ల పోచమ్మ ఆలయంలో అన్నప్రసాద వితరణ





**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** అమావాస్య శుభ సందర్భంగా, బజరంగ్ సేన అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు కోటిలోని రాణి పార్క్ సమీపంలోని నల్ల పోచమ్మ ఆలయంలో పవిత్ర చండీ హోమం నిర్వహించారు. సమాజ శ్రేయస్సు మరియు శ్రేయస్సు కోసం ఈ శక్తివంతమైన వేద ఆచారం నిర్వహించబడింది.

హోమం తర్వాత బజరంగ్ సేన చేపట్టిన సమాజ సేవలో భాగంగా భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. బజరంగ్ సేన బృందంతో సురేందర్ సురానా జీ, రాఘవ, రవి, సాయి బిల్లా, శేఖర్, నరేష్, చోటు శ్యామ్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# మూడు వేల కార్ల లోడుతో మహా సముద్రంలో మునిగిన ఆ కార్గో నౌక

న్యూ డిల్లీ జూన్ 25 :మూడు వేల కార్ల లోడుతో మెక్సికో కు వెళ్తూ అగ్నిప్రమాదానికి గురైన ఆ కార్గో నౌక ఉత్తర పసిఫిక్ మహా సముద్రంలో మునిగిపోయింది. కొన్ని వారాల క్రితం ఆ నౌకలో మంటలు చెలరేగాయి. అప్పటి నుంచి క్రమంగా మునుగుతూ ఆ నౌక ఇప్పుడు పూర్తిగా మునిగిపోయింది. నౌకలో మొత్తం 3 వేల కార్లు ఉండగా, వాటిలో 800 ఎలక్ట్రిక్ కార్లు ఉన్నాయి.అలస్కాలోని అలూటియన్ దీవుల వద్ద ఈ నౌక మునిగిపోయిందని లండన్‌కు చెందిన ఓడ నిర్వహణ సంస్థ జోడియాక్ మారిటైమ్ ఒక ప్రకటనలో తెలిపింది. అయితే ఈ ఘటన తర్వాత అంత పెద్దగా కాలుష్యం వెలువడలేదని యూఎస్ కోస్ట్‌గార్డ్ ప్రతినిధి వెల్లడించారు. కాలుష్య నియంత్రణ పరికరాలు కలిగిన రెండు సాల్వేజ్ టగ్‌లను అక్కడ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జూన్ 3న రవాణా నౌకలో అగ్నిప్రమాదం జరిగిందని తమకు సమాచారం వచ్చిందని యూఎస్ కోస్ట్ గార్డ్ ప్రతినిధి తెలిపారు. ప్రమాద సమయంలో నౌకలో 22 మంది సిబ్బంది ఉండగా వారందరూ లైఫ్‌బోట్‌ల ద్వారా బయటపడ్డారని వివరించారు. ఆ సమయంలో సమీపంలోని మర్చంట్ మెరైన్ అనే మరో నౌక వారిని రక్షించిందన్నారు. నౌక వెనుక భాగంలో ఎక్కువగా ఎలక్ట్రిక్ వాహనాలు ఉండటంతో పెద్ద మొత్తంలో పొగలు కనిపించాయని తెలిపారు.

# వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం.. తెలంగాణకు ఐదురోజులు వర్ష సూచన..!

హైదరాబాద్ జూన్ 25 : వాయువ్య బంగాళాఖాతం, దాన్ని ఆనుకొని ఉన్న ఒత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని.. ఎత్తుకు వెళ్లేకొద్దీ నైరుతి దిశగా వొంగి ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఈ దీని ప్రభావం రాగల 24గంటల్లో ఆ ప్రాంతంలో అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశాలున్నాయని పేర్కొంది. ఇక తెలంగాణలో రాగల ఐదురోజులు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది.బుధవారం కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఆదిలాబాద్, పెద్దపల్లి, ఖమ్మం, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో వర్షాలు పడే సూచనలున్నాయని తెలిపింది. ఈ క్రమంలో వాతావరణశాఖ ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడుతాయని చెప్పింది. శుక్రవారం ఉరుములు, మెరుపులు, గంటకు 30–40 నుంచి కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వానలు కురుస్తాయని పేర్కొంది.శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఈదురుగాలులతో వానలు పడే అవకాశం ఉందని చెప్పింది. ఆదివారం ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్షాలు పడుతాయని వివరించింది.

# ఇళ్ల స్థలాలు ఇవ్వకుంటే ఉద్యమం ఆగదు టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ




**ప్రజాబలం ప్రతినిధి**కొల్లాపూర్ , కొల్లాపూర్ నియోజక వర్గంలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు తాటికొండ కృష్ణ అన్నారు. నియోజకవర్గంలో మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండ్లు ఇవ్వలేదని అందుకే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రిలే దీక్షలను చేపట్టామని తెలిపారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి నియోజకవర్గంలోని జర్నలిస్టులు అందరికీ ఇందులో ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా పరిపూర్ణం రామచందర్, జలకం మద్దిలేటి, సీనియర్ జర్నలిస్టులు బచ్చల కూర. కురుమయ్య, సీపీ నాయుడు, కారంగి గోవిందు. రమణలు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ బుధవారం కొల్లాపూర్ పట్టణంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలను ఆ సంఘ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ నియోజవర్గంలో జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు పట్టణంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తూ ప్రోసిడింగ్ కూడా వచ్చిందన్నారు కానీ జర్నలిస్టులకు మాత్రం ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజ చైతన్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు నరేందర్ రెడ్డి, కాటం జంబులయ్య, కట్ట శ్రీనివాసులు సురేందర్ రావు, నరేంద్రలు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈరోజు జర్నలిస్టులు న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని అడుగుతున్నారు. తెలంగాణ తెచ్చిన విలేకరులకు కచ్చితంగా ఇండ్లు స్థలాలు ఉండాలన్నారు. మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విలేకరులకు సంబంధించి ఇండ్ల స్థలాల ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సొంతంగా ఐదు లక్షల దాకా ఖర్చు చేసి ఎంతో విలువైన స్థలాలను విలేకరులకు ఇచ్చేందుకు కలెక్టర్ మాట్లాడి ప్రొసీడింగ్లు కూడా తీసుకొని వచ్చారు. భవిష్యత్తులో జర్నలిస్టులు చేసే పోరాటానికి తమ మద్దతు ఎప్పుడు ఉంటుంది అన్నారు. బిజెపి టౌన్ అధ్యక్షుడు కాడం శ్రీనివాసులు మాట్లాడుతూ బిజెపి పట్టణ శాఖ నుంచి జర్నలిస్టులకు ప్రత్యేకంగా అభినందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా మా పార్టీ తరఫునుంచి జర్నలిస్టులకు మద్దతు తెలియజేస్తున్నాం అన్నారు. ఈరోజు ప్రజాస్వామ్యంలో పత్రిక రంగం అన్నది నాలుగో స్తంభం ఏక్కడ ఏ విధమైనటువంటి సమాచారం తెలుసుకోవాలన్న అది కేవలం ప్రింటింగ్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వాళ్ళతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ యొక్క సామాజిక సేవకు వాళ్లకి ఇప్పటివరకు కూడా ఎక్కడ కూడా తగిన గౌరవం లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అన్నారు. ఆశించకుండా వాళ్ళు చేస్తున్నటువంటి ఈ యొక్క సేవకు ప్రభుత్వం కనీసం ఇప్పటివరకు డిమాండ్లకు న్యాయం చేయాలని చెప్పి సందర్భంగా ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నాం అన్నారు. సామాజిక సేవలో ముందున్నటువంటి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలన్నారు. పెంట్లవెల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా పార్టీ తరపున మద్దతు ఉంటాం ఎప్పుడు కూడా మా మండలం మా పెంట్లవెల్లి మండలం తరఫునుంచి రిలే నిరాహార దీక్షలకు మద్దతు ఇస్తామన్నారు. రాజకీయ పార్టీలు. పెంట్లవెల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పోతుల వెంకటేశ్వర్లు. బిసీనియర్. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి కాట%శీ% జమలయ్య. కొల్లాపూర్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిరాజు కట్ట శ్రీనివాస్. బిజెపి టౌను మాజీ అధ్యక్షులు తమటం సాయి కృష్ణ గౌడ్. బిజెపి నాయకులు. బి సీనియర్ నాయకులు. మాజీ కోఆప్షన్ సభ్యులు మతీన్ లు టిడిపికి చెందిన ఉరి సుధాకర్ సత్యనారాయణ సుధాకర్ నాయుడు ఆర్యవైశ్య సంఘం సుదర్శన్ శెట్టి మాజీ వైస్ ఎంపీపీ హనుమంతు దండోరా సంఘం లీడర్లు ఒక పాక రాము మాట్లాడారు. వనపర్తి జిల్లా సంఘ నాయకులు రాము శ్రీనివాస్ గౌడ్ రమేష్ స్వామి రమేష్ గద్వాల్ జిల్లా జాతీయ సభ్యులు రంగమొని నియోజకవర్గ మండలాలు తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలల్లోగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి రాష్ట్ర ఎన్నికల సంఘాన్నిఆదేశించిన తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్ జూన్ 25 :రాష్ట్రంలో మూడు నెలల్లోగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అదేవిధంగా ఎన్నికల సంఘానికి ఎన్నికల నిర్వహణకు కావాల్సిన అన్ని రకాల సహకారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ మేరకు జస్టిస్ టీ మాధవీ దేవి తీర్పును వెలువరించారు.రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణలో తీవ్ర జాప్యం జరుగుతోందని, ఇప్పటికైనా నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో పలువురు రిట్ పిటిషన్‌లు దాఖలు చేశారు. ఆ పిటిషన్‌లపై గత సోమవారం విచారణ జరిపిన హైకోర్టు తీర్పును బుధవారానికి రిజర్వ్ చేసింది. ఇవాళ తీర్పు వెలువరిస్తూ మూడు నెలల్లోగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది.సోమవారం విచారణ సందర్భంగా హైకోర్టు.. రాష్ట్ర ఎన్నికల సంఘం ఉదాసీన వైఖరిపై సీరియస్‌గా స్పందించింది. పంచాయతీల గడువు 2024 జనవరి 31 నాటికే ముగిసినా ఇప్పటివరకు ఎందుకు ఎన్నికలు నిర్వహించడంలేదని ప్రశ్నించింది. కాగా, పంచాయతీ ఎన్నికల నిర్వహణలో జాప్యం రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 జు , ఆర్టికల్ 243 ఖ లకు విరుద్ధమని పిటిషనర్‌లు తమ పిటిషన్‌లలో పేర్కొన్నారు.అయితే రాష్ట్రంలో కులగణన సర్వే జరుగుతున్నందున ఎన్నికల నిర్వహణకు తమకు మరికొంత సమయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోర్టును కోరింది. అదేవిధంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఎన్నికల నిర్వహణకు తమకు అదనంగా మరో 60 రోజుల సమయం ఇవ్వాలని కోర్టుకు విన్నవించింది. అయితే పంచాయతీ ఎన్నికల గడువు ముగిసిన ఆరు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నా నిర్వహించకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని జస్టిస్ మాధవీ దేవి నిలదేశారు.

# అమ్మపూజకు అనువైన మాసం ఆషాఢం

జ్యోతిష శాస్త్ర ప్రకారం ప్రతి మాసం నిర్ణయం ఆ మాసంలో పౌర్ణమి రోజున వచ్చే నక్షత్రం ఆధారంగా చేయబడుతుంది. చైత్ర పౌర్ణమి రోజున చంద్ర సంచారము చిత్తా నక్షత్రం అవుతుంది. కనుక ఆ మాసానికి చైత్ర మాసమని, విశాఖ నక్షత్రమందు సంచరించుట వల్ల వైశాఖ మాసం అని, ఇలా పన్నెండు మాసాలు పౌర్ణమిలలో చంద్రుని సంచారం ఆధారంగా పేర్లను నిర్ణయించారు. చంద్రుడు పౌర్ణమి రోజున పూర్వాషాఢ /ఉత్తరాషాఢ నక్షత్ర సమీపాన సంచరించే మాసం ఆషాఢ మాసం. దీనిని శూన్య మాసం అంటారు. వైశాఖ, జ్యేష్ట మాసాలు వివాహాలు, గృహ ప్రవేశాలు, ఉపనయనాలు వంటి శుభకార్యాలతో కళకళలాడితే అషాఢమాసం వాటన్నింటికీ విరామం ప్రకటించే మాసం. ఆషాఢ మాసము తెలుగు సంవత్సరంలో నాలుగవ నెల. ఈ నెలలో పౌర్ణమినాడు చంద్రుడు ఉత్తరాషాఢ/పూర్వాషాఢ నక్షత్రాల సమీపంలోనికి వచ్చే నెల, ఉత్తరాయణ పుణ్యకాలం పూర్తయి సూర్యుడు మిథునరాశి నుంచి కర్కాటకరాశి లోనికి ప్రవేశిస్తాడు. దాంతో దక్షిణాయనం మొదలవుతుంది. ఆషాఢ శుద్ధ ఏకాదశి నాడు విష్ణువు పాలకడలిపై యోగనిద్రలోకి వెళ్ళే సందర్భాన్ని "తొలి ఏకాదశి"గా పరిగణిస్తారు. ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజున "గురు పౌర్ణమి"గా వ్యవహరిస్తారు. మహా భాగవతాన్ని రచించిన వేద వ్యాసుడు జన్మించిన రోజును "వ్యాస పౌర్ణమి" అని కూడా అంటారు. వ్యాసుడు వేదాల్ని నాలుగు భాగాలుగా విభజించిన రోజు కూడా ఇదేనంటారు. ఆషాడం నుండే దక్షిణాయనం, వర్షరుతువు ప్రారంభం అవుతాయి. సూర్యుడు కర్కాటక రాశి లోనికి ప్రవేశించడంతో ప్రారంభమయ్యే దక్షిణాయనం, తిరిగి మకర రాశి గతుడు కావడం వరకు, ఆరు మాసాలు ఉంటుంది. సూర్యుడు భూమధ్య రేఖకు దక్షిణంగా సంచరిస్తారు. దక్షిణాయనం ప్రీతికరం. ఉత్తరాయణం కన్నా దక్షిణాయణం లోనే పండుగలు, పబ్బాలు అధికం. ఆషాడంలో ప్రధానంగా, శుక్ల పక్ష విదియ నాడు జగన్నాథ, బలభద్ర, సుభద్ర, రథయాత్రలో నిర్వహిస్తారు. "ఆషాఢ శుద్ధ పంచమ్యాం, వచ్చెనే వృద్ధ గౌతమి... అథవా తప్పి దారేణా, ద్వాదశ్యామది తప్పదు". అని లోకోక్తి ఉంది. గోదావరి తీర వాసుల్లో పంచమి తప్పితే ద్వాదశి గోదావరి వరద రాగలరని భావన, స్కంద పంచమి నాడు సుబ్రమణ్య స్వామిని ఆరాధించే దినంగా "కుమార షష్ఠి"గా, "భాను సప్తమి" పర్వదినాలను ఆచరిస్తారు. దశమి నాడు మహాలక్ష్మి ఆరాధిస్తారు. ప్రధానంగా శుక్ల ఏకాదశి "తొలి ఏకాదశి" అంటారు. "మహా ఏకాదశి"గా "ప్రథమైకాదశి" గా "శయన ఏకాదశి" గా పిలువబడే ఈ దినం నాడు చాతుర్మాస దీక్షలు ప్రారంభిస్తారు. ఉ త్తరాయణంలో పండగలు పబ్బాలు అధికం. అయితే దక్షిణాయనంలో ఆరోగ్య పరిరక్షణార్థం, నియమాలు ఎక్కువగా పాటించాల్సిన సమయంలో, పూర్వీకులైన పెద్దలు, వ్రతాలు ఉత్సవాలు ఎక్కువ పెట్టారు. వాటికి బోణీ వంటిది తొలి ఏకాదశి. త్రైమూర్త్య స్వరూపుడైన గురువును పూజించే దినం "గురు పూర్ణిమ" లేదా "వ్యాస పూర్ణిమ". తెలంగాణలో ఆషాడంలో "బోనాల పండుగ" జరుపు కోవడం, అనాది నుండి వస్తున్నది. భోజనానికి వికృతి అయిన బోనాన్ని అమ్మవారికి నివేదించడం గ్రామీణ ఆచారం. హైదరాబాదు, సికింద్రాబాదు, తెలంగాణ, రాయలసీమలోని కొన్ని ప్రాంతాలలో ఆషాఢ మాసంలో బోనాలు పండుగ జరుపుకో బడుతుంది. మార్పు వల్ల, ఆరోగ్యానికి హాని చేకూర్చే వ్యాధుల నుండి కాపాడే, అన్నం, బెల్లం, పెరుగు, పసుపు నీళ్ళు, వేపాకులు, బోనాల్లో చేరుస్తారు. రైతులు వ్యవసాయ పనులలో నిమగ్నమయ్యే కాలమిది. గ్రామీణులు వ్యవసాయ పనులకు వెళుతూ, తీరిక లేకుండా పని చేయాల్సి ఉన్నందున, విత్తడానికి అనువైన కాలం అయినందున, వైవాహిక జీవితం ధ్యాస నుండి మళ్ళించేందుకు, అత్తవారింటికి అల్లుడు వెళ్లకూడదనే నియమం పెట్టారు. పూర్వకాలంలో వ్యవసాయమే జీవనాధారం. సంపాదన మాట అటు నుంచి తినడానికైనా కొన్ని గింజలు ఉండాలని, కొత్త వలపు మోజులో పడి జీవనాధారమైన వ్యవసాయాన్ని ఎక్కడ నిర్లక్ష్యం చేస్తారో. అనీ ఈ నిబంధన పెట్టారు. అంతే కాదు ఈ మాసంలోని వాతావరణంలో చాలా మార్పులు చోటు చేసుకుటాయి. చల్లని వాతావరణం వల్ల బ్యాక్టీరియా, వైరస్లు అంటువ్యాధులుగా బాగా ప్రబలుతాయి. ఇలాంటి సమయంలో కొత్త పెళ్ళి కూతురు గర్భం దాల్చితే, పుట్టబోయే బిడ్డమీద వాటి ప్రభావం ఉంటుందనేది శాస్త్రీయ నమ్మకం. పిండానికి తొలి మూడు నెలలు చాలా ముఖ్యం. ఆ సమయంలోనే అవయవాలు ఏర్పడతాయి. జన్మించిన సమయం కన్నా, గర్భధారణ సమయం ముఖ్యమని పూర్వకాలంలో భావించేవారు. ఆషాఢంలో గర్భం దాల్చితే తొమ్మిది నెలలకి అంటే చైత్రం పూర్తవుతుంది. ఆ సమయంలో ఎండకు పుట్టిన పిల్లలు, బాలింతలు తట్టుకోలేదని ఈ నియమం పెట్టారు. అలాగే ఒక నెల వియోగం తర్వాత కలుసుకుంటే అన్యోన్యత దాంపత్యాన్ని పొందుతారని అని కూడా అంటారు. కావున ఈ నెలలో వధువు పుట్టింట్లో ఉండడమే క్షేమమని, పెద్దలు ఆధారంగా పెట్టారు. దీన్ని అనారోగ్య మాసంగా పేర్కొంటారు. అందుకే కొత్తగా వివాహం అయిన నవ వధువులు, అత్త వారిళ్ళలో కాకుండా, తల్లిగారిళ్ళలో నెల రోజులు ఉండే సంప్రదాయం, ఇంకా కొనసాగుతూనే ఉంది. ఆషాఢ మాసంలో నవదంపతులు కలవ కూడదనే ఆచారాన్ని మనదేశం లోని హైందవేతర మతస్తులు కూడా కొన్నిచోట్ల పాటిస్తుంటారు. ఈ మాసంలో పాదరక్షలు, గొడుగు, ఉప్పు, దానం చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయి. స్నానం, దానం జపం సత్కర్మల ఆచరణకు ముఖ్యమైన మాసం. గృహ నిర్మాణ ఆరంభాలకు శుభ సూచకమైన మాసంగా చెప్పబడింది. ఆషాఢంలో గృహ నిర్మాణం ప్రారంభిస్తే భృత్య, రత్న, పశు ప్రాప్తి కలుగుతుందని మత్స్యపురాణం వివరిస్తున్నది. ఆషాడంలో ఒక్కసారైనా గోరింటాకు పెట్టుకోవడం, ములగ కూర తినడం, అనప పప్పు వాడకాలు, ఆచారాలు ఉన్నాయి.

# మారక ద్రవ్యాల వినియోగానికి అడ్డుకట్ట అనివార్యం

ప్రపంచాన్ని మాదక ద్రవ్యాల ముక్తం చేయాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు సహకారాన్ని, చర్యలను బలోపేతం చేసేందుకు ప్రతి ఏడాది 26 జూన్న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమరవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ డిసెంబర్ 7, 1987న చేసిన తీర్మానం 42/112 ద్వారా ప్రతి సంవత్సరం జూన్ 26వ తేదీని అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవంగా జరపాలని నిర్ణయించింది. ఈ తీర్మానం 1987 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ డ్రగ్ అబ్యూస్ అండ్ ఇల్లిసిట్ ట్రాఫికింగ్ నివేదిక ఇతర అంశాల పై మరికొన్ని చర్యల కోసం సిఫార్సు చేసింది. ప్రపంచ వ్యాప్తంగా ది యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ (యూఎన్ఓడిసి) ఈ రోజున మత్తు పదార్థాల వల్ల ఏర్పడే సమస్యల పట్ల చైతన్యం కోసం అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. ప్రతి ఏటా జూన్26న ప్రపంచ వ్యాప్తంగా మాదక ద్రవ్యాలను స్వాధీన పర్చుకుని దేశ దేశాల్లో బహిరంగంగా వాటిని తగులబెట్టడం, బహిరంగ సభలు, ప్రదర్శనల ద్వారా ప్రజలను చైతన్యపర్చడం మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడం వంటి చర్యలను పెద్ద ఎత్తున ఐరాస ప్రోత్సహిస్తోంది. మాదకద్రవ్యాలు మానసికస్థితిపై ప్రభావం చూపడమే కాకుండా శరీరంలోని అన్ని అవయవాలను అస్తవ్యస్తం చేస్తాయి. వాటికి బానిసలై ఒక్కసారిగా దూరమైన వారి ప్రవర్తన చాలా భిన్నంగా ఉంటుంది. వీటికి అలవాటు పడి ప్రాణాలు కోల్పోతున్న వారెందరో. ఇంతకుముందు ఇరవై అయిదేళ్ల వయస్సులో వ్యసనాలకు లోనైన వారు ఇప్పుడు పదహారేళ్లకే ఈ పదార్థాలను వాడుతున్నారని నివేదికలు చెబుతున్నాయి. మత్తు పదార్థాల వాడకం వల్ల మెదడులో కొన్ని రసాయనాలు విడుదలవుతాయి. వాటిని ఎండార్ఫిన్స్ అంటారు. 'మత్తు' ఉంటేనే ఎండార్ఫిన్స్ విడుదలవుతాయి. అవి దొరకని సమయంలో వారు నీరసంగా కనిపిస్తారు. కుటుంబ విలువలు విచ్ఛిన్నం కావడం, కుతూహలం, పిచ్చెక్కిస్తున్న పోటీ, భావోద్వేగ సమస్యలు, నిత్య జీవిత సమస్యల ఒత్తిడులు, చేతిలో డబ్బు బాగా ఆడడం యువకులలో, పెద్దలలో, వృత్తి నిపుణులలో మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుతుండడానికి మరికొన్ని కారణాలు. మహిళలు చాలా మంది కోక్కు అలవాటు పడిపోతున్నారు. దానిని ఒకసారి వాసన చూస్తే ఆకలి నశిస్తుంది. చాలా గంటల పాటు శక్తివంతంగా వుండేటట్లుగా చేస్తుంది. మహిళలు అనేక సమస్యల నుంచి తప్పించు కోవడానికి కూడా ఒక మార్గంగా మాదక ద్రవ్యాలను ఆశ్రయిస్తున్నారు. మాదక ద్రవ్యాల మీద ఆధారపడటం వల్ల జీవ రసాయనికంగా, మానసికంగా, సామాజికంగా దెబ్బతినడం, మందులలోని రసాయనిక పదార్థాలు నాడీ వ్యవస్థ మీద దాడి చేయడం, తీవ్రమైన ప్రవర్తనలు, కాలక్రమంలో ఆత్మీయులతో సంబంధాలు విచ్ఛిన్నం కావడం జరుగుతాయి. భారతదేశంలో కొకైన్పై వ్యసనపడుతున్న వారి సంఖ్య రానురానూ పెరుగుతోందని అధికారులు నిర్ధారిస్తున్నారు. ఖచీూణజ వరల్డ్ డ్రగ్ రిపోర్ట్ ప్రకారం, 2020లో 275 మిలియన్ల మంది డ్రగ్స్ వాడారు. 36 మిలియన్ల మంది డ్రగ్స్ వినియోగ రుగ్మతలతో బాధపడుతున్నారు. డ్రగ్స్ ఆరోగ్యాన్ని నాశనం చేస్తున్నాయి మరియు భవిష్యత్తును దొంగిలిస్తున్నాయి, డ్రగ్స్ వాడకం మాత్రమే 2019లో దాదాపు అర మిలియన్ల మందిని చంపింది. గంజాయి చౌకగా దొరకడంతో చాలా మంది దీనికి బానిసలవుతున్నారు. మహారాష్ట్రకు చెందినవారే ఎక్కువగా ఈ పంట సాగుచేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో అమాయక గిరిజనులకు మాయమాటలు చెప్పి వారి భూములను తక్కువధరకు కౌలుకు తీసుకుని అందులో నిషేధిత గంజాయి పండించి దొడ్డిదారిన రూ. లక్షలు గడిస్తున్నారనే ఆరోపణలున్నాయి. రసాయనిక పరమైన మందులతో భారతదేశానికి వచ్చి గంజాయి లాంటి వాటిని తిరిగి తీసుకువెళ్లే విదేశీ పర్యాటకుల నుంచి వీటికి ఎక్కువ గిరాకీ లభిస్తోంది. 25 శాతం మంది శారీరక సమస్యలకు గురవుతారు. 42 శాతం ఒత్తిడికి, మానసిక సమస్యలతో బాధపడతారు. 25 శాతం మంది భార్యల నుండి విడాకులు కోరుతున్నారు. 40 శాతం నేరపూరిత ఆలోచనలతో గడుపుతున్నారు. యువత 45 శాతానికి పైగా సెక్స్ లో విఫలమవుతున్నారు. 24 శాతం మంది స్థూలకాయంలాంటి సమస్యలతో బాధపడుతుంటారు. మద్యం మత్తులోనే 90 శాతం నేరాలు. ఘోరాలు జరుగుతున్నాయి. మాదక ద్రవ్యాలు నల్ల బజారులో అందుబాటులో ఉంటున్నాయి. వివిధ ప్రాంతాలలో సంకేత నామాలతో చెలామణిలో ఉన్నాయి, నల్లమందు, మార్ఫిన్, హెరాయిన్, చరస్, గంజాయి, మారిజువానా, కొకైన్, ఎల్ఎస్డీ ఇందులో ముఖ్యమైనవి. వీటిని కొందరు అక్రమ వ్యాపారాలతో దొంగ రవాణాకు పాల్పడుతూ కోట్లాది రూపాయలను గడిస్తుంటే, యువత వానిని వినియోగిస్తూ చెడిపోతున్నారు. వీటికి అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులవుతున్నారు. ఒకసారి దీనికి బానిసలైన తర్వాత వీటిని సంపాదించడానికి ఎంతటి అకృత్యాలు, నేరాలు చేయడానికైనా వారు వెనుకాడరు. మాదక ద్రవ్యాల నిరోధానికి భారత ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్స్టెన్సస్ చట్టాన్ని చేసింది. ఈ మత్తు మందులు పండించేవారు, వ్యాపారం చేసేవారు, కలిగివున్నవారు చట్టపరంగా కఠినంగా శిక్షార్హులు. మారక ద్రవ్యాల వినియోగానికి అడ్డుకట్ట వేస్తూ, మాదక ద్రవ్యాలు తీసుకునే వారిని నేరస్థుల్లా చూడటం మానేసి, వారిని డీఅడిక్ట్ చేసేందుకు సహకారం అందించాల్సిన అవసరముంది. దీనికి తల్లి తండ్రులు, డాక్టర్లు, సమాజం, మీడియా కూడా సహకారం అందించాలి.

# వరదాయిని వారాహి దేవి

ఆషాఢ శుద్ధ పాడ్యమి నుంచి ఆషాఢ శుద్ధ నవమి వరకు గల తిథుల రాత్రి సమయంలో వారాహీ అమ్మవారిని పూజిస్తారు. వీటిని గుప్త నవరాత్రులు అంటారు. వారాహి దేవి అమ్మవారి శక్తి రూపాలలో ఒకటి. ఈమెను సప్త మాతృకలలో ఒకామెగా, దశ మహావిద్యలలో ఒకామెగా కొలుస్తారు. బ్రాహ్మి, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి., ఇంద్రాణీ, చాముండి, వంటి సప్త మాతృకలలో వారాహి ఒకరు. వారాహి దేవి వరాహ ముఖం అనగా పంది ముఖం కలిగి, చక్రం, కత్తి ధరించి భక్తులకు దర్శనమిస్తోంది. లలితా సహస్ర నామాలలో వారాహి దేవి నామం ఉండటం కనిపిస్తుంది. వారాహి దేవిని శైవులు, వైష్ణవులు, శాక్తేయులు పూజిస్తారు. పూర్వం హిరాణ్యాక్షుడు అనే రాక్షసుని సంహరించి, భులోకాన్ని ఉద్ధరించిన విష్ణువు అవతారమే వరాహమూర్తి. ఆ వరాహమూర్తికి ఉన్న స్త్రీతత్వమే వారాహి అంటారు. వారాహీ అమ్మవారు అంటే భూదేవి. వరాహుని స్త్రీతత్వమే వారాహి. శ్రీ వరాహస్వామి వారి స్త్రీతత్వముగా వారాహీ తల్లిగా మన పురాణాలు పేర్కొన్నాయి. మన ధర్మ సాహిత్య గ్రంథాల్లో శ్రీ వరాహస్వామికి తల్లి గా ప్రకటితమవుతుంది. దేవీ భాగవతం, మార్కండేయ పురాణం, వరాహ పురాణం వంటి పురాణాలలో ఈమె ప్రసక్తి కనిపిస్తుంది. ఆయా పురాణాలలో అంధకాసురుడు, రక్తబీజుడు, శుంభ నిశుంభులు వంటి రాక్షసులను సంహరించడంలో ఆమె పాత్ర స్పష్టంగా కనిపిస్తుంది. లలితాదేవికి సైన్యాధిపతిగా వారాహిదేవిని వర్ణిస్తారు. అందుకే ఈమె ప్రస్తావన లలితా సహస్ర నామంలో కూడా కనిపిస్తుంది. వారాహి రూపం దాదాపుగా వరాహమూర్తినే పోలి ఉంటుంది. ఈమె శరీరఛాయను నల్లని మేఘ వర్ణంలో ఉన్నట్లు పేర్కొంటారు. సాధారణంగా ఈ తల్లి వరాహ ముఖంతో, ఎనిమిది చేతులతో కనిపిస్తుంది. అభయవరద హస్తాలత శంఖము, పాశము, హలము వంటి ఆయుధాలతో దర్శనమిస్తుంది. నామ స్తోత్రంలో వారాహీ ధరణీ ధ్రువా అని కనిపిస్తుంది. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఈమె ఆలయాలు ఉన్నప్పటికీ చౌరాసి (ఒడిశా), వారణాసి, మైలాపూర్ (చెన్నై)లో ఉన్న ఈమె ఆలయాలకు ప్రాధాన్యత ఎక్కువ. వారాహి అమ్మవారు వారణాసికి గ్రామ దేవత. అంటే వారణాసిని ఎల్లప్పుడూ రక్షిస్తూ ఉండే దేవత. ఈమెకు వారణాసిలో ఒక విచిత్రమైన దేవాలయం ఉంది. ఆషాఢ శుద్ధ పాడ్యమి నుంచి ఆషాఢ శుద్ధ నవమి వరకు గల తిథుల రాత్రి సమయంలో వారాహీ అమ్మవారిని పూజిస్తారు. వీటిని గుప్త నవరాత్రులు అంటారు. ఆషాఢ శుద్ధ పాడ్యమి నుండీ వారాహీ నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. అమ్మవారిని చిత్రాన్ని పరిశీలిస్తే, హలము (నాగలి), ముసలము (రోకలి) ధరించి కనిపిస్తుంది. నాగలిని భూమిని దున్నడానికి ఉపయోగిస్తే, రోకలిని ధాన్యం దంచడానికి వాడతారు. నుంచి పురాణాల ప్రకారం సస్య శామలం కావడానికి భూమాత రూపమైన వారాహీ దేవతను పూజించడం ఆనవాయితీగా ఉంది. అమ్మవారిని పూజిస్తే అన్ని కోరికలను నెరవేర్చు తుంది. భూతగాదాలను నివారిస్తుంది, పరిష్కరిస్తుంది. దేశం సుభిక్షంగా ఉండాలని, అందరూ చల్లగా ఉండాలని, ధర్మం వైపు మనం నడవాలని... అమ్మ మహా వారాహినిని పూజించడం సత్సాంప్రదాయం.

# కాంగ్రెస్ హామీలపై సీఎం రేవంత్ కు ఎమ్మెల్సీ కవిత సవాల్

## సోనియాకు వేలాది పోస్టు కార్డులు పంపిన జాగృతి కార్యకర్తలు

హైదరాబాద్ సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత సవాల్ విసిరారు. అసెంబ్లీ సమావేశాలు పెట్టి ఆరు గ్యారెంటీల అమలు, మహిళలకు కాంగ్రెస్ చేసిన మోసంపై చర్చిద్దాం. రేవంత్ రెడ్డి చంద్రబాబును పిలిచి హైదరాబాద్ బిర్యాని పెట్టి గోదావరి నీళ్లను గిఫ్ట్ గా ఇచ్చారు. 2016లో పోలవరం, బనకచర్ల అంశమే లేదు. రేవంత్ రెడ్డికి అబద్ధాలు ఆడడం అలవాటైందని ఆరోపించారు.

గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రజల దృష్టిని మళ్లించడం సరికాదు. యస్.. అసెంబ్లీ పెడుదాం... ఆరు గ్యారెంటీల అమలు, మహిళలను మోసం చేసినదానిపై చర్చిద్దాం. కేసీఆర్ దమ్మెంతా అన్నది ఒరిజినల్ కాంగ్రెస్ పార్టీకి తెలుసు కాబట్టే తెలంగాణ వచ్చింది. తెలంగాణ వచ్చింది కాబట్టే ఇవాళ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. అది మరిచిపోయి రేవంత్ రెడ్డి మాట్లాడడం బాధాకరం. రేవంత్ రెడ్డి హుందాగా వ్యవహరించాలి. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీని ప్రజలు క్షమించరని అన్నారు.

మహిళలకు 2500, పెన్షన్ల మొత్తాన్ని పెంపుపై ఎమ్మెల్సీ కవిత పోస్టు కార్డు ఉద్యమం చేసారు. ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలో సోనియా గాంధీకి వేలాది పోస్టు కార్డులు పంపించారు. అబిడ్స్ జీపీవోలో పోస్ట్ కార్డులను ఎమ్మెల్సీ కవిత, తెలంగాణ జాగృతి కార్యకర్తలు పోస్ట్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తయినా ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. వృద్ధులకు రూ 2 వేల పెన్షన్ ను రూ 4 వేలు చేస్తామన్న హామీని విస్మరించిన కాంగ్రెస్. వికలాంగుల పెన్షన్ ను రూ 4 వేల నుంచి రూ 6 వేల కు పెంచకుండా మోసం చేసిన కాంగ్రెస్. మహిళలకు నెలకు రూ 2500 ఇస్తామన్న హామీ ఏమైందని ఆమె ప్రశ్నించారు. గ్యారెంటీలపై సోనియా గాంధీ సంతకం పెట్టిన గ్యారెంటీ కార్డులను ఇంటింటికి పంచారు. సోనియాగాంధీ ముఖం చూసి ఓట్లేసిన మహిళలను, వృద్ధులను, వికలాంగులు మోసం చేశారు. అందుకే సోనియా గాంధీకి వేలాది పోస్టు కార్డులు పంపించాము. పెన్షన్ల మొత్తాన్ని పెంచాలని రేవంత్ రెడ్డికి ఆదేశాలివ్వాలని సోనియా గాంధీని కోరామని అన్నారు.

# డిజిటల్ యుగంలో అమానవీయ చిత్రహింసలు

చిటికెడు రుణం కోసం వెట్టిచాకిరీ దురాచారాలు, బాల కార్మికుల శ్రమను దోచే సంపన్న కుసంస్కారులు, ఆలి నోట్లో గుడ్డలు కుక్కి చిత్రహింసలు చేస్తున్న మనసులేని భర్తలు, దినదినం అమానవీయ చిత్రహింసలకు గురవుతున్న అభాగ్యులు ఎందరో నిశ్శబ్దంగా రోధిస్తున్నారు, ఓదార్పుకి ఆమెడ దూరం అవుతున్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలు, సంక్షోభాలు, తీవ్ర విపత్తుల నడుమ మిలియన్ల కొద్ది ప్రజలు ఇప్పుడు కూడా చిత్రహింసలను అనుభవించడం కొనసాగుతున్న వేళ ప్రపంచ దేశాలు ప్రతి ఏట 26 జూన్న "ఐరాస అంతర్జాతీయ చిత్రహింస బాధితుల మద్దతు దినం (యూఎన్ ఇంటర్నేషనల్ డే ఇన్ సపోర్ట్ ఆఫ్ విక్టిమ్స్ టార్చర్)" పాటించడం ఆనవాయితీగా మారింది. సరైన కారణం లేకుండా అమానవీయంగా, ఉద్దేశ పూర్వకంగా హింసించడం లేదా బాధ పెట్టడాన్ని 'టార్చర్' లేదా 'చిత్రహింస'గా నిర్వచిస్తారు. చిత్రహింస పెట్టడం నేరమని, మానవ హక్కులను హరించడం అమానవీయమని, చిత్రహింసలు బాధితుల కనీస జీవించే హక్కులను కాలరాస్తున్నారని, వ్యక్తిత్వ హననం జరుగుతున్నదని తెలుసుకోవాలి. నేడు కనీసం వందకు పైగా సాయుధ పోరాటాలు జరుగుతున్నాయని, ఆయా ప్రాంతాల్లో అన్ని వయస్సుల ప్రజలు చిత్రహింసలకు గురవుతున్నారని అర్థం అవుతున్నది. ఐరాస ఏర్పాటు చేసిన 'చిత్రహింస బాధితుల స్వచ్ఛంద నిధి' ద్వారా ప్రతి ఏట కనీసం 50,000 మంది బాధితులకు న్యాయ, మానవీయ, మానసిక, వైద్య అవసరాలకు చేయూత ఇవ్వడం కొనసాగుతున్నది. స్వేచ్ఛకు దూరంగా నిర్బంధాల వలలో చిక్కుకున్న వారు, పిల్లలు–కౌమార యువత, శరణార్థులు, వలసదారులు, ఆదివాసీ జాతులు, లైంగిక – లింగ ఆధార హింస బాధితులు లాంటి మిలియన్ల అభాగ్యులు నేడు ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా అల్పాదాయ దేశాల్లో చిత్రహింసలు కొనసాగుతున్నాయి. చిత్రహింస బాధితులు అధికంగా శ్రీలంక, ఇరాన్, ఇరాక్, అఫ్ఘానిస్థాన్, కాంగో, సూడాన్, ఇథియోపియా, టర్కీ, సిరియా లాంటి దేశాల్లో ఉన్నట్లు వివరాలు స్పష్టం చేస్తున్నాయి. ఇటువంటి అభాగ్య చిత్రహింస బాధితులకు మద్దతుగా ప్రజల్లో అవగాహన పెంచడం, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం, వారికి మానవ హక్కులు కల్పించడం, సామాజిక మాధ్యమాల వేదికగా బాధితుల పక్షాన గళాలు విప్పడం, బాధితుల పరిరక్షణ చట్టాలకు పదును పెట్టడం, బాధితుల జీవిత గాథలను వినిడం లాంటివి ఐరాస అంతర్జాతీయ చిత్రహింస బాధితుల మద్దతు దినం వేదికగా జరగాలి. చిత్రహింస బాధితులు దీర్ఘకాలిక మానసిక సమస్యలు, ఆందోళనలు, నిరాశలు, ఒత్తిడులు, నొప్పులు, తలనొప్పి, శ్వాస ఇబ్బందులు లాంటి వ్యాధి లక్షణాలు కనిపిస్తాయని గమనించాలి. ప్రతి ఒక్కరు కనీస గౌరవాన్ని, మర్యాదను పొందడానికి అర్హులని తెలుసుకోవాలి. ఇలాంటి చిత్రహింస బాధితులకు మద్దతుగా నిలుస్తూ, అవసర చేయూతను అందిస్తూ, స్వేచ్ఛను బహుకరిస్తూ, మానవీయతను బతికిస్తూ వారి జీవితాల్లో సానుకూల మార్పులకు కారణం కావాలి. ఇలాంటి చిత్రహింసలు జరగకుండా చూసుకోవడం, బాధితులకు అండగా నిలవడం మన కనీస కర్తవ్యమని తెలుసుకుందాం, చిత్రహింసలు లేని పౌర సమాజాన్ని నిర్మించుకుందాం.

# ఈ ఆవు 10 లక్షలు

అనంతపురం, జూన్ 25, ఐదు వేలు కాదు.. పదివేలు కాదు.. ఓ ఆవు ఏకంగా లక్షల్లో పలికింది. అది కూడా 10 లక్షల రూపాయలు పలికింది. నిజంగా ఆశ్చర్యపోతున్నారు కదా.. ఇది ముమ్మాటికీ నిజం. ఆవు ఏంటి? అంత ధర పలకడం ఏంటి? అనేది కదా మీ ప్రశ్న. ఆ ఆవు చాలా ప్రత్యేకం. రెండు పూటలా ఎక్కువగా పాలిస్తుంది. అందుకే ఆ ఆవుకు అంతటి డిమాండ్. ఇంతకీ ఆ ఆవు ఎక్కడ ఉందంటే శ్రీ సత్య సాయి జిల్లాలోని పెనుగొండలో. అక్కడ అమిత్ కిసాన్ హెబ్బేవ్ గోశాల నిర్వహిస్తున్నారు. ఆయన యాదాద్రి జిల్లా రామన్నపేట మండలం లక్ష్మాపురం లో ఉన్న భూమి రామిరెడ్డికి చెందిన ఫామ్ హౌస్ లో అరుదైన జాతి ఆవును కొనుగోలు చేశారు అమిత్ కిషన్.ఈ ఆవు భారీగా పాలు ఇస్తుంది. రోజుకు 16 లీటర్ల పాలు ఇస్తుందని చెబుతున్నారు. ఈ ఆవును యాదాద్రి జిల్లా నుంచి వాహనంలో పెనుగొండకు తీసుకొచ్చారు. రామిరెడ్డి నాలుగున్నర ఏళ్ల కిందట గుజరాత్ లోని రాజ్కోట్ నుంచి గిర్ జాతి ఆవులను రెండింటిని తెప్పించారు. యాదాద్రి జిల్లాలో గో శాలను ప్రారంభించారు. రెండు ఆవులతో ప్రారంభమైన ఆ గోశాలలో ఇప్పుడు 132 గిర్ ఆవులు ఉన్నాయి. ఈ జాతి ఆవులకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ ఆవుల చర్మం ఎరుపు రంగులో ఉంటుంది. కొన్ని ఆవులు నలుపు, తెలుపు, ఓల్డ్ కలర్ లలో కూడా ఉంటాయి. 400 కిలోల వరకు బరువు ఉంటుంది. ఈ ఆవుల చెవులు పొడవుగా ఉంటాయి. రోజుకు 10 నుంచి 20 లీటర్ల వరకు పాలు ఇస్తాయి. మరికొన్ని ఆవులైతే 28 లీటర్ల వరకు పాలు ఇస్తాయి.మరోవైపు ఈ పాలు చాలా శ్రేష్టమైనవన్నీ నిపుణులు చెబుతుంటారు. ఈ ఆవులు అత్యధిక ఉష్ణోగ్రతలను( కూడా తట్టుకుంటాయి. చాలావరకు సాధుస్వభావంతో ఉంటాయి. ఎక్కడి వాతావరణం అయినా తట్టుకోగలవు. అందుకే ఈ ఆవులకు ప్రపంచవ్యాప్తంగా ఎనలేని ఆదరణ ఉంది. ముఖ్యంగా మన రాష్ట్రంలో సంప్రదాయ పశు రైతులుకు ఈ ఆవులు ఎంతో శ్రేయస్కరమని నిపుణులు సూచిస్తున్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు సైతం ఈ ఆవుల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నారు.

# కూటమి కాన్ఫిడెన్స్ లెక్కంటో...

విజయవాడ, జూన్ 25,ఏపీ పాలిటిక్స్‌లో మళ్లీ జగన్ వర్సెస్ పవన్ ఎపిసోడ్ ఇంట్రెస్టింగ్‌గా మారుతోంది. ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరకు ఆ ఇద్దరి మధ్య నెక్స్ట్ లెవల్‌లో మాటల యుద్ధం కొనసాగింది. ఇక ఏడాదిగా చూస్తే జగన్, పవన్ మధ్య అప్పుడప్పుడు డైలాగ్ వార్ నడుస్తున్నా ఇష్యూ బేస్డ్‌గా మాట్లాడి అక్కడితో వదిలేస్తున్నారు. ఇప్పుడు మరోసారి జగన్, వైసీపీపై పవన్ కౌంటర్లు వేస్తుండటంతో రాజకీయ వేడి రాజుకుంటోంది.జగన్ రెంటపాళ్ల పర్యటనలో ప్లకార్డులు, ఆ తర్వాత ఆయన కామెంట్స్‌తో పొలిటికల్ హీట్ పెరిగింది. వైసీపీ, జగన్ టార్గెట్‌గా పవన్ స్ట్రాంగ్ వార్నింగే ఇచ్చారు. తొక్కి నార తీస్తామని, మక్కెలు విరగగొట్టి కూర్చోబెడతామంటున్నారు పవన్. అసాంఘిక శక్తులను ఏరివేస్తామన్నారు. రోడ్లెక్కి పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే అసలు ఊరుకోమంటున్నారు. గొంతు కోస్తామని అంటే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. సరదాగా ఇక్కడ ఎవరూ కూర్చోలేదంటున్న పవన్..అధికారంలో ఉన్నపుడు అరాచకాలు సృష్టించారని ఇపుడు కూడా అలాగే చేద్దామనుకుంటే లైట్ తీసుకునే ముచ్చటే లేదంటున్నారు.అంతే కాదు కూటమి ఐక్యతకు తాను ప్రాధాన్యత ఇస్తానని 20 ఏళ్లు కూటమే అధికారంలో కొనసాగుతుందని క్లారిటీగా చెబుతున్నారు పవన్. మళ్లీ జగన్ ప్రభుత్వం రానే రాదు..తాను మాట ఇస్తున్నానంటున్నారు పవన్. కనీసం పదిహేనేళ్లు కూటమి పవర్‌లో ఉంటుందని భరోసా ఇస్తున్నారు.అటు సీఎం చంద్రబాబు మాట తీరులోనూ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజలకు వాస్తవాలు చెప్పాలనే ఆలోచన బాబు ప్రసంగాల్లో స్పష్టమవుతోంది. అన్నీ చేసేశామని చెప్పటం లేదు కానీ..ఊహించిన దానికంటే ఎక్కువగా..చెప్పనివి కూడా చేశామని మాత్రం చెప్పగలను అంటున్నారు చంద్రబాబు. కూటమి అధికారంలోకి వచ్చాక ఎక్కడ ప్రయాణం మొదలైందో..ఏడాదిలో ఏం సాధించామో ప్రజలే విశ్లేషించుకోవాలని కోరుతున్నారు.అయితే అటు చంద్రబాబు, ఇటు పవన్ మాటల్లో అయితే వైసీపీ మళ్లీ అధికారంలోకి రాదనే భావన స్పష్టంగా కనిపిస్తోంది. దీని వెనుక మర్మమేంటన్న దానిపై మాత్రం పెద్దఎత్తున డిస్కషన్ జరుగుతోంది. ఇప్పటికే సూపర్ సిక్స్ స్కీమ్‌లలో చాలావరకు అమలు చేశారు. ఇంకా ఒకటో, రెండో స్కీమ్‌లు పెండింగ్‌లో ఉంటే..వాటిని ఎప్పటి నుంచి ఇంప్లిమెంట్ చేస్తామో షెడ్యూల్ కూడా ప్రకటించేశారు.ఇక రోడ్లు బాగు చేశారు. ఎమ్మెల్యేల పనితీరుపై ఎప్పటికప్పుడు ఫోకస్ పెడుతున్నారు. పైగా వైసీపీ వ్యవహరిస్తున్న తీరు తమకు ప్లస్ పాయింట్ గా మారుతుందని భావిస్తున్నారట కూటమి పెద్దలు. అపోజిషన్‌లో ఉన్నప్పటికీ అరాచకాలు, అడ్డగోలు మాటలు.. మాట్లాడుతున్నారని..వైసీపీని ప్రజలు ఓడించిందే అందుకని..రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటమి తప్పదని అంచనా వేస్తున్నారట కూటమి లీడర్లు.ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న స్కీమ్‌లు..ఇప్పటికీ ప్రజల్లో వైసీపీపై వ్యతిరేకత ఉందన్న నమ్మకం..కూటమి ఐక్యతే తమను తిరిగి మళ్లీ మళ్లీ నిలబెడుతుందని నమ్ముతున్నారట కూటమి అగ్రనేతలు. మొన్నటి ఎన్నికలకు ఇప్పటికి కూటమికి మైలేజ్ పెరిగిందని..చంద్రబాబు పాలనపై ప్రజలకు నమ్మకం ఉందని భరోసాగా ఉన్నారట. అందుకే వైసీపీ మళ్లీ రానే రాదన్న గట్టి నమ్మకంతో ఉన్నారట పవన్. పైగా మళ్లీ కూటమిగా వెళ్తామని చెప్పడం ద్వారా పబ్లిక్ మూడ్‌ను మరింతగా తమవైపునకు తిప్పుకునే స్కెచ్ వేస్తున్నారని అంటున్నారు.అయితే పవన్ మాటలను లైట్ తీసుకోలేమని అంటున్నారు పొలిటికల్ ఎనలిస్టులు. సేమ్‌టైమ్ పవన్ అంత నమ్మకంతో చెప్తున్నారంటే కూటమి దగ్గర ఫ్యూచర్ ప్లాన్స్ ఉండే ఉంటాయంటున్నారు. ఎలక్షన్స్ ముందు ఫాలో అయ్యే స్ట్రాటజీ.. స్కీమ్‌ల ఇంప్లిమెంటేషన్ కూడా అంతా పక్కా స్కెచ్ ప్రకారమే చేసుకుంటూ వస్తున్నారని చెప్పుకొస్తున్నారు. పవన్ మాటలు నిజం అవుతాయా? జగన్ ఒంటరి పోరు ఆయన్ను తిరిగి నిలబెడుతుందా? అనేది చూడాలి.

# విశాఖలోనే భారీగా ఐటీ జాబ్స్..

విశాఖపట్టణం, జూన్ 25, విశాఖపట్టణం మధురవాడ పేరు వినిపిస్తే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. సాధారణంగా శాంతంగా ఉండే ఈ ప్రాంతం, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతోంది. అక్కడ ఎలాంటి మలుపు తిరిగిందంటే.. పెద్ద ఎత్తున ఉద్యోగాలు, అంతర్జాతీయ కంపెనీ, కోటి రూపాయల పెట్టుబడులు అన్నీ ఒకే వేదికపైకి వచ్చాయి. ఇక్కడి యువతకు ఇదొక భారీ గుడ్ న్యూస్ అని చెప్పవచ్చు. విశాఖపట్నం జిల్లా మధురవాడ ప్రాంతంలోని సర్వే నంబర్లు 394, 395, 396, 397లలో ఉన్న మొత్తం 22.19 ఎకరాల భూమిని ఎకరానికి ఒక ప్రముఖ ప్రైవేట్ కంపెనీకి అప్పగించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది మామూలు భూమి కేటాయింపు కాదు దీని వెనక ఉంది భారీ స్థాయిలో ఐటీ పెట్టుబడి, లక్షల రూపాయల రాబడి, వేల మందికి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నది ప్రభుత్వ వాదన. ఈ భూమిని పొందబోతున్న సంస్థ పేరు కాగ్నిజెంట్ ఐటీ రంగంలో ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన కంపెనీ. విశాఖపట్నంలో వారు ఏర్పాటు చేయబోయే కేంద్రం ద్వారా రూ. 1582.98 కోట్లు విలువైన పెట్టుబడి రానుంది. ఇది ఎక్కడినుంచైనా ఒక మేజర్ ఇన్వెస్ట్‌మెంట్ అనే చెప్పాలి. ఈ ప్రాజెక్టు ద్వారా 8000 మందికి ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంది. ఉద్యోగాలంటే కేవలం కంప్యూటర్ బేసిక్ జాబ్స్ అనుకోవద్దు.. ఇందులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, డేటా అనలిస్టులు, టెక్నికల్ సపోర్ట్, మేనేజ్‌మెంట్ వంటి విభాగాల్లో అవకాశాలు వస్తాయన్న మాట. అంటే విశాఖ, ఆంధ్రప్రదేశ్ యువతకు ఇది నేరుగా ఉపాధి అవకాశాలను దరికి చేర్చనుంది. ఈ ప్రాజెక్టును 2024-25 కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఈ పాలసీ ద్వారా పెట్టుబడిదారులకు భూమి, మౌలిక సదుపాయాలు, పన్ను సడలింపులు, విద్యుత్, నీటి సరఫరా వంటి అవసరాల్లో ప్రభుత్వ సహకారం లభిస్తుంది. అంటే ఇందులో ప్రభుత్వ రోల్ కేవలం భూమి ఇవ్వడమే కాదు, పూర్తి ప్రోత్సాహాన్ని అందించడమనే చెప్పాలి. ఈ ప్రతిపాదనకు తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. అర్థం ఏంటంటే.. ఇక ఈ ప్రాజెక్ట్ ప్రభుత్వ అధికారిక మద్దతుతో ప్రారంభం కాబోతోంది. ఇది విశాఖపట్నానికి, ముఖ్యంగా మధురవాడకు ఐటీ కేంద్రంగా రూపం తీసుకునే అవకాశం. ఇదే కాకుండా, కంపెనీ ఏర్పాటు చేసిన తర్వాత చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు జోరుగా పెరుగుతాయి. ప్రైవేట్ స్కూల్స్, ట్రైనింగ్ సెంటర్లు, హోటల్స్, ట్రాన్స్‌పోర్ట్, చిన్న వ్యాపారాలు ఇవన్నీ బాగా అభివృద్ధి చెందుతాయి. అంటే ఇది కేవలం ఉద్యోగాలకే కాదు, ప్రాంత అభివృద్ధికీ బీజం వేస్తుందన్నమాట. ఈ ప్రకటనపై ఇప్పటికే విశాఖపట్నంలో యువతలో ఉత్సాహం కనిపిస్తోంది. మనం బెంగుళూరు వెళ్ళకుండా ఇక్కడే జాబ్ దొరకాలంటే ఇదే ఆరంభం అనే భావన కూడా కలుగుతోందని టాక్. ఐటీ స్టూడెంట్స్, ట్రైనింగ్ సెంటర్లు, ఇంజనీరింగ్ కాలేజీలు.. అందరూ ఈ అవకాశాన్ని ఎలా వాడుకోవాలా అనే దిశగా ఆలోచిస్తున్నారని చెబుతున్నారు. ప్రభుత్వం కూడా ఇటువంటి పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా రాష్ట్రంలో యువతను ఉద్యోగ రాహిత్యం నుండి బయటపడేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఎి, ఎమా రంగాల్లో వందలాది కంపెనీలను ఆకర్షించేందుకు పలు మార్గసూచనలు, నూతన పాలసీలను తీసుకువస్తోంది. ఈ ప్రాజెక్ట్ వాటికి ఒక మైలురాయి అవుతుంది. మధురవాడలో మొదలైన ఈ ప్రయోగం కేవలం భూమి కేటాయింపు కాదని, అది రాష్ట్ర భవిష్యత్తు కోసం వేసిన బలమైన బాట అని చెప్పొచ్చు. వేల మందికి ఉద్యోగం, కోట్లాది పెట్టుబడి, ఐటీ రంగానికి కొత్త కేంద్రం అన్నీ కలిపి ఇది ఒక గేమ్ చేంజర్. ఇక మిగతా జిల్లాలు కూడా ఇదే దిశగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వ ఆలోచనగా విశ్లేషకులు భావిస్తున్నారు

# కాడెద్దులకు మారిన గిరిజనులు

విశాఖపట్టణం, జూన్ 25, రైతులు పొలం పనులు చేయాలంటే దుక్కి దున్నాలి. దుక్కి దున్నాలంటే ఎద్దులతో పని. కానీ తమ ఎద్దులు, ఆవులను బెంగాల్ టైగర్ చంపడంతో, పరిహారం అందకపోవడంతో రైతు కుటుంబాలే కాడెద్దులుగా మారి దుక్కి దున్నుతూ నిరసన తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం రొంపిల్లి పంచాయతీ పరిధిలో ఈ సీన్ కనిపించింది. అన్నదాతల కష్టాలు చూసిన వారు ప్రభుత్వం వారికి అండగా నిలవాలని, వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.అల్లూరి జిల్లా అనంతగిరి మండలం రొంపిల్లి పంచాయతీ బూరిగ. చిన్నకోనిల గ్రామాల్లో గిరిజన ఆదివాసి రైతులు సోముల పైడమ్మ, సోముల చిన్న గంగమ్మ, కోటపర్తి గంగులు, కరాసి లచ్చమ్మ, బూరిగ గౌరమ్మ లి/0 ధర్మయ్యలకు చెందిన 3 ఆవులు, 4 ఎద్దులు 2023 జనవరి మొదటి వారంలో అడవిలో మేతకు వెళ్లాయి. ఆ సమయంలో బెంగాల్ టైగర్ దాడి చేసి వారి ఆవులు, ఎద్దులను చంపింది. ఈ విషయంపై అనంతగిరి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రాక్. ఓసీ. 492/2022/తం. 8-2-2023 న పులి చంపేసిందని నిర్ధారించారు. పాడేరు డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ కు ఆవుల మృతిపై నివేదిక సైతం పంపించారు. ఫారెస్ట్ అధికారులు వారి కుటుంబాలకు నష్టపరిహారం ఇస్తామని చెప్పారు. నేటికీ మూడు సంవత్సరాలు గడుస్తున్నా చనిపోయిన తమ ఎద్దులకు, ఆవులకు సంబంధించి రావాల్సిన నష్ట పరిహారం రాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే తమది వ్యవసాయ ఆధారిత కుటుంబం. ఎద్దులు, ఆవుల ద్వారానే దున్నుతూ పొలం సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఎద్దులు కొనుక్కోవాలంటే సంతలకు వెళ్లి కనీసం జత ఎద్దులకు లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. అంత డబ్బులు మా దగ్గర లేవు. దీంతో మా వ్యవసాయ పనులు సాగాలంటే తామే స్వయంగా నాగలి పట్టి కాడెద్దులుగా మారి పొలాన్ని దున్నుతూ నిరసన వ్యక్తం చేశారు. ఐటిడిఏ ఖనీ, అల్లూరి జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని పులి చంపేసిన తమ దుక్క ఎద్దులు, ఆవులకు ఫారెస్ట్ అధికారుల ద్వారా నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. రొంపిల్లి బీట్ ఆఫీసర్ కు పలుమార్లు తమకు రావాల్సిన నష్ట పరిహారం కోసం అడిగారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నిధులు వస్తే ఇస్తామని వారు చెబుతున్నారు. మూడు ఏళ్లు గడిచినా తమకు నష్ట పరిహారం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో ఎద్దులు లేక, వ్యవసాయం చేయలేకపోతున్నాం.. పూట గడవటం కష్టంగా మారిందని వాపోయారు. తక్షణమే అల్లూరి జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని నష్ట పరిహారం ఇప్పించాలని కోరారు. నెల రోజుల్లో తమకు రావాల్సిన నష్ట పరిహారం ఇవ్వకపోతే కనుక అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్ ఎదుట నాగళ్లతో తాము కాడెద్దులుగా దుక్క దున్నుతూ ఆందోళనకు దిగుతామని చెప్పారు.

బాధిత గిరిజన రైతులకు వెంటనే పరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గోవిందరావు డిమాండ్ చేశారు.

# అఖండ గోదావరికి శ్రీకారం

రాజమండ్రి, జూన్ 26, అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకు జూన్ 26న ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. ఉదయం 10 గం.లకు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరీ చేతుల మీదుగా శంకుస్థాపన జరుగనుంది. ఇందుకు సంబంధించిన వివరాలను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

అఖండ గోదావరి ప్రాజెక్ట్ - ముఖ్యమైన వివరాలు శంకుస్థాపన కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి పనులన్నీ పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువస్తారు.

ఏటా దాదాపు 15 -20 లక్షల మంది పర్యాటకులు వచ్చే అవకాశముందని ఏపీ సర్కార్ అంచనా వేస్తోంది.

కేంద్ర ప్రభుత్వ పథకం సాస్కి -2024-25 (స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్) స్కీమ్ ద్వారా దాదాపు రూ.94.44 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన అఖండ గోదావరి ప్రాజెక్టుతో గోదావరి పరివాహక ప్రాంతాలకు కొత్త సొబగులు రానున్నాయి.

ఈ నిధులతో చారిత్రక నగరంగా పేరొందిన రాజమహేంద్రవరంలో 127 ఏళ్ల చరిత్ర గలిగి వారసత్వ సంపదకు ప్రతీకగా నిలిచిన ప్రతిష్టాత్మక హేవలాక్ వంతెన పునర్నిర్మిస్తారు. చారిత్రక, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలకు వేదికగా చేయాలని నిర్ణయించారు.

ఇందులో భాగంగా 2.7 కి.మీ ల పొడవైన వంతెనపై 54 స్పాన్‌లు ఉన్నాయి. వీటిలో 25 స్పాన్‌లను అభివృద్ధి చేయాలని ఏపీ సర్కార్ నిర్ణయించినట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు.

హేవలాక్ వంతెన ప్రాంతంలో ఒక్కో స్పాన్ క్రింద ఒక్కో థీమ్ ను ఏర్పాటు చేయనున్నామన్నారు. అందులో రాజమహేంద్రవరం చరిత్ర, ఏపీ చరిత్రను తెలిపే స్పాన్ ఉంటుందన్నారు.

జలపాతాలు, గ్లాస్ వంతెనలు, గేమింగ్ జోన్, స్పేస్ థీమ్, అర్బన్ హాట్ క్రాఫ్ట్ బజార్, హ్యాంగింగ్ గార్డెన్స్, హాలోగ్రామ్ జూ, టైమ్ ట్రావెల్, రైల్ మ్యూజియం, ఆక్వేరియం టన్నెల్ లు ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తారు.

ఈ థీమాటిక్ జోన్‌లకు ఆనుకుని సందర్శకులకు అవసరమైన సౌకర్యాలను అందించేలా 10 బఫర్ స్పేస్‌లు ఏర్పాటు చేయనున్నారు.

18వ స్పాన్ అనంతరం 120 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బ్రిడ్జిలంకలో టెంట్ సిటీ ఏర్పాటు చేస్తారు. గోదావరి నది వెంట ఘాట్ లకు వెళ్లేలా బ్రిడ్జి లంక వద్ద బోటింగ్ సౌకర్యం అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి దుర్గేశ్ తెలిపారు. గేమింగ్ జోన్ ఏర్పాటు చేసి పర్యాటకులకు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని కల్పిస్తామన్నారు.

అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టులో భాగంగా హేవలాక్ వంతెన పక్కనే ఉన్న పుష్కర్ ఘాట్ల అభివృద్ధికి ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయింది. తొలుత పుష్కర్ ఘాట్ సుందరీకరణ పనులు ప్రారంభించనున్నారు. అధ్యాత్మిక గమ్యస్థానంగా పుష్కర్ ఘాట్ ను తీర్చిదిద్దుతారు. హేవలాక్ వంతెన, పుష్కర్ ఘాట్ రెండింటిని అనుసంధానించి డైనమిక్ టూరిస్ట్ డెస్టినేషన్ గా తీర్చిదిద్దాలని ఏపీ సర్కార్ భావిస్తోంది.

ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తోన్న కడియం నర్సరీలకు మరింత ప్రోత్సాహాన్నిచ్చి ఎక్స్ పీరియన్స్ సెంటర్ గా వృద్ధి చేస్తామని మంత్రి దుర్గేశ్ తెలిపారు. కడియపులంక, పొట్టిలంక మరియు చుట్టుపక్కల నర్సరీల చుట్టూ పర్యావరణ అనుకూల పర్యాటక సౌకర్యాలను అభివృద్ధి చేయనున్నామని చెప్పారు.

శ్రీ కోట సత్తమ్మ దేవాలయాన్ని అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా అదనపు యాత్రికుల వసతి గృహాలు ఏర్పాటు చేయనున్నారు. ఆలయ రాజగోపురం ఆధునికీకరించనున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.

రాజమహేంద్రవరానికి జీవనాడి అయిన గోదావరి కాలువను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నామన్నారు.

గోదావరి హారతి ఘాట్ ను ఏర్పాటు చేయనున్నామన్నారు.

శాస్కి (స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్) స్కీమ్ ద్వారా రూ.94.44 కోట్లతో అఖండ గోదావరి, రూ.75.91 కోట్లతో గండికోట ప్రాజెక్టుల అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నారు

# లోకేష్ పై ప్రధాని పొగడ్తలు.. టీడీపీలో భయం

విజయవాడ, జూన్ 25, ఏపీలోతెలుగుదేశం పార్టీ కంటే సీనియర్ భారతీయ జనతా పార్టీ. తెలుగుదేశం పార్టీ ఎంట్రీ సమయంలోనే విశాఖ నగరపాలక సంస్థను బిజెపి గెలుచుకుంది. కాంగ్రెస్ పార్టీని ఢీ కొట్టాలంటే బిజెపి అవసరమని గుర్తించారు నందమూరి తారక రామారావు. అప్పటినుంచి ఇప్పటివరకు బిజెపితో అప్పుడప్పుడు తప్ప మైత్రి కొనసాగుతూనే ఉంది. అయితే ఏపీలో టిడిపి బలమైన శక్తిగా ఎదిగింది. కానీ బిజెపి పరిస్థితి మాత్రం ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉంది. దీనికి కారణం చంద్రబాబు చతురత. చంద్రబాబు ఉన్నంతవరకు బిజెపి ఎంట్రీ అంత ఆషామాషీ కాదు. అదే బిజెపి పూర్తిస్థాయిలో ఎంట్రీ ఇస్తే టిడిపి మనుగడ కష్టం. అందుకే చంద్రబాబు చేతికి టీడీపీ పగ్గాలు వచ్చిన తర్వాత ఆయన ఒక వ్యూహాత్మకంగా వ్యవహరించారు. బిజెపిని నిలువరించారు. అయితే ఇప్పటికిప్పుడు కాకపోయినా.. ఏపీలో మాత్రం బిజెపి బలపడేందుకు తప్పకుండా ప్రయత్నం చేస్తుంది. అది కూడా లోకేష్ ద్వారా వర్కౌట్ చేయాలన్నది ప్లాన్ గా తెలుస్తోంది.గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రధాని మోదీ నారా లోకేష్ కు ఎనలేని ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రత్యేకంగా సమావేశాల్లో లోకేష్ ప్రస్తావన తీసుకొస్తున్నారు. పొగడ్తలతో ముంచేత్తుతున్నారు. ఢిల్లీకి ప్రత్యేకంగా ఆహ్వానించి చర్చలు జరుపుతున్నారు. మొన్నటికి మొన్న యోగాంధ్రా వేడుకల్లో లోకేష్ ను ఆశీర్వదించారు. అయితే గతంలో చాలా రాజకీయ పార్టీలు, నేతల విషయంలో ప్రధాని మోదీ ఇలానే వ్యవహరించారు. చాలా చనువు తీసుకున్నారు. అటు తరువాత వారి పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. బిజెపి నుంచి వారికి రాజకీయ ఇబ్బందులు ఎదురయ్యాయి. మహారాష్ట్రలో శివసేన ఠాక్రే ఫ్యామిలీకి, ఉత్తరప్రదేశ్లో బీఎస్పీ మాయావతి, కర్ణాటకలో జేడిఎస్ దేవే గౌడ, తమిళనాడులో అన్న డిఎంకె, ఒడిస్సాలో నవీన్ పట్నాయక్, బీహార్లో నితీష్ కుమార్ వంటి వారిని ఇలానే దగ్గర తీసుకొని దెబ్బేశారు. ఇప్పుడు కూడా లోకేష్ విషయంలో అటువంటి పరిస్థితి ఉంటుందన్న టాక్ ప్రారంభం అయింది.చంద్రబాబు ఉన్నంతవరకు నో డౌట్. ఆయన విషయంలో బిజెపి క్రాష్ చేసే అవకాశం లేదు. ఆ చాన్స్ కూడా ఆయన ఇవ్వరు. ఎందుకంటే చంద్రబాబు గురించి బిజెపికి తెలుసు. అందుకే భవిష్యత్తు అవసరాల దృష్ట్యా లోకేష్ తో సఖ్యతగా ఉన్నారు బిజెపి పెద్దలు. ఒకవేళ భవిష్యత్తులో బిజెపి గ్రాఫ్ తగ్గినా లోకేష్ సేవలను వినియోగించుకోవాలని చూస్తున్నారు. ఒకవేళ గ్రాఫ్ పెరిగినా ఏపీలో అదే లోకేష్ ద్వారా.. అధికార పంపకాలు చేయాలని చూస్తున్నారు. భవిష్యత్తులో లోకేష్ ని సీఎంగా చేయడానికి బిజెపి నుంచి అభ్యంతరం రాదు. కానీ అటు తరువాత మాత్రం పెద్ద ఎత్తున ఆ పార్టీ పావులు కదుపుతుంది. మహారాష్ట్ర ఎపిసోడ్లో అదే జరిగింది. త్వరలో లోకేష్ కు టిడిపి పగ్గాలు అప్పగించాలని చంద్రబాబు భావిస్తున్నారు. టిడిపి మొత్తం లోకేష్ కంట్రోల్లోకి వెళ్తుంది. అందుకే కమలనాథులు ముందుగానే జాగ్రత్త పడినట్లు తెలుస్తోంది. మరి వారి ప్రయత్నాలు ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

# కర్నూలు బ్యాంక్ చోరీలో ఇంటిదొంగలు

కర్నూలు, జూన్ 25, చాలా మంది లక్కీ భాస్కర్ సినిమా చూసే ఉంటారు. అందులో హీరో ఓ బ్యాంక్‌లో పనిచేస్తూ.. తన అవసరాల కోసం బ్యాంక్‌లో డబ్బును అడ్డదారిలో తీసుకెళ్లి, తన అవసరాలును తీర్చుకొని.. మళ్లీ తీసుకొచ్చి బ్యాంక్‌లో పెట్టేస్తాడు. ఇలాంటి స్కామ్‌లు సినిమాల్లోనే కాదు.. రియాల్‌గా కూడా చాలా జరుగుతున్నాయి. అందుకు నంద్యాల జిల్లా ఆత్మకూరు డివిజన్ పరిధిలోని కేంద్ర సహకార బ్యాంకు ప్రత్యక్ష ఉదాహరణ. ఉద్యోగులు అధికారులు ఎవరికి తోచినంత వారు బ్యాంకు డబ్బులు మాయం చేస్తున్నారు. జరిగిన విషయం గోప్యంగా ఉంచుతారు. అంతా పూర్తి చేసుకుని సస్పెండ్ చేసిన తర్వాత బయటకు చెబుతున్నారు. అసలు ఏం జరుగుతుందో కూడా ఎవరికీ అర్థం కావడం లేదు. తాజాగా కొత్తపల్లి మండలం నాగంపల్లి సొసైటీ సీఈవో కోటేశ్వరరావు సస్పెండ్ అయ్యారు. అంతకు ముందు కూడా ఇలాగే జరిగింది.రైతులు పెద్ద ఎత్తున కోట్ల రూపాయల్లో ఈ బ్యాంకులో డిపాజిట్లు చేశారు. అదేవిధంగా మరికొందరు రైతులు పంటల సాగు కోసం రుణాలు తీసుకున్నారు. ఒక్క ఉమ్మడి కర్నూలు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలో రూ.3 వేల కోట్ల టర్నవర్ ఉందంటే ఆ బ్యాంక్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అంత పెద్ద ఎత్తున రైతులతో మమేకమైన బ్యాంకులో లక్షలకు లక్షలు మాయమవుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం అవుతుంది.ఆత్మకూరు కేంద్ర సహకార బ్యాంకులో గత డిసెంబర్‌లో రూ.90 లక్షల నగదు నిధులు మాయం అయ్యాయి. క్యాషియర్ అల్తాఫ్ హుస్సేన్, అసిస్టెంట్ మేనేజర్ రంగయ్య లను విధుల నుంచి తొలగించారు. వారి నుంచి రికవరీ రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇది రైతులు మరిచిపోక ముందే కొత్తపల్లి మండలం నాగంపల్లి సొసైటీ బ్యాంకులో రైతుల ఖాతాల నుంచి రూ.40 లక్షలు దారి మళ్లించి సీఈవో కోటేశ్వరరావు సొంతానికి వాడుకున్నారు. లెక్క తేలకపోవడంతో అధికారులు నిలదీయడంతో గుట్టురట్టయింది. వెంటనే కోటేశ్వరరావును సస్పెండ్ చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఇవి కేవలం ఉదాహరణలు మాత్రమే. ఇలాంటి సీఈఓ ల మీద పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు రావడంతో ఒక్కసారిగా కేంద్ర సహకార బ్యాంక్ ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. ఎక్కడెక్కడ అవినీతి ఆరోపణలు వచ్చాయో వారందరినీ గుర్తించి వారి విధుల పట్ల కదలికల పట్ల నిఘా పెట్టారు. పోయిన నిధులను రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు.

# రెండు కుటుంబాల కలయిక...

ఒంగోలు, జూన్ 25,రాజకీయాల కోసం కుటుంబాలు అడ్డగోలుగా చీలిపోతుంటాయి. ఇది గతంలో చాలా సార్లు చూశాం కూడా. తాజాగా ఏపీలో సోదరుడు జగన్మోహన్ రెడ్డితో రాజకీయంగా విభేదిస్తున్నారు షర్మిల. తెలంగాణలో సైతం కేసీఆర్ కుమార్తె కవిత తన సోదరుడు కేటీఆర్ ను విభేదించినట్టు కనిపించారు. అయితే రాజకీయాలు అన్నాక కుటుంబాలు విభేదాలు రావడం సర్వసాధారణం. ఈ విషయంలో నందమూరి తారక రామారావు కుటుంబం చక్కటి ఉదాహరణ. ఎన్టీఆర్ అల్లుళ్ళు రాజకీయంగా చాలా విభేదించుకున్నారు. కానీ ఇప్పుడు అంతా కలిసి పోయారు. మొన్నటికి మొన్న తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు పుస్తకావిష్కరణకు హాజరయ్యారు చంద్రబాబు. తమ మధ్య ఉన్న విభేదాలు గతం గతః అన్నట్టు విడిచి పెట్టేశారు. ఇప్పుడు తాజాగా నారా లోకేష్ సైతం దగ్గుబాటి కుటుంబంతో చట్టపట్టాలేసుకొని తిరుగుతుండడం విశేషం. తాజాగా దగ్గుబాటి వెంకటేశ్వరరావు కుమారుడు ఏర్పాటుచేసిన నూతన పాఠశాలను తన పెద్దమ్మ పురందేశ్వరి తో కలిసి ప్రారంభించారు నారా లోకేష్.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో పనిచేశారు దగ్గుబాటి వెంకటేశ్వరరావు. ఆ విషయంలో చంద్రబాబు కంటే ఆయనే సీనియర్. 1983 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు చంద్రబాబు. అప్పటివరకు ఉన్న కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టి టిడిపిలోకి వచ్చారు. అంతకు ముందు నుంచే దగ్గుబాటి వెంకటేశ్వరరావు పనిచేస్తూ వస్తున్నారు. అయితే తెలుగుదేశం పార్టీలో ఇద్దరి మధ్య గ్రూపులు నడిచేవి. కానీ 1995లో టిడిపి సంక్షోభ సమయంలో చంద్రబాబుకు అండగా నిలబడ్డారు దగ్గుబాటి వెంకటేశ్వరరావు. టిడిపిని స్వాధీనం చేసుకున్న తర్వాత.. చంద్రబాబు సీఎం అయ్యాక వారి మధ్య విభేదాలు పతాక స్థాయికి చేరాయి. దీంతో దగ్గుబాటి వెంకటేశ్వరరావు, పురందేశ్వరి దంపతులు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయారు.కాంగ్రెస్ పార్టీ నుంచి దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఎమ్మెల్యేగా, పురందేశ్వరి కేంద్రమంత్రిగా పనిచేశారు. అయితే 2014లో రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీ పతనం అయింది. దీంతో పురందేశ్వరి బిజెపిలో చేరారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు రాజకీయాలకు దూరమయ్యారు. క్రమేపి ఆ రెండు కుటుంబాల మధ్య ఉన్న విభేదాలు తగ్గుముఖం పడుతూ వచ్చాయి. 2019 నుంచి 2024 మధ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడంతో ఈ రెండు కుటుంబాలు రాజకీయంగా ఇబ్బంది పడ్డాయి. దీంతో మరింత దగ్గరయ్యాయి. బిజెపిలో చేరిన పురందేశ్వరి రాష్ట్ర అధ్యక్షురాలయ్యారు. 2024 ఎన్నికల్లో అదే బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు వెనుక పురందేశ్వరి కృషి ఉందన్న టాక్ కూడా ఉంది. ఈ పరిణామ క్రమంలో రెండు కుటుంబాల మధ్య సయోధ్య పెరిగింది. దీంతో అంతా రాజకీయంగా కలిసి పనిచేసిన పరిస్థితి కనిపిస్తోంది.ప్రస్తుతం నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ బాధ్యతలు చూస్తున్నారు. త్వరలో ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించడం తథ్యం. ఇటువంటి పరిస్థితుల్లో దగ్గుబాటి కుమారుడు హితేష్ చెంచురాం సైతం పొలిటికల్ ఎంట్రీ ఇస్తారని ప్రచారం నడుస్తోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే ఆయన ఒక సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేశారు. ఆ స్కూల్ ను ప్రారంభించారు నారా లోకేష్. వచ్చే ఎన్నికల నాటికి చెంచు రామ్ పొలిటికల్ ఎంట్రీ ఇవ్వాలని చూస్తున్నారు. అయితే అది తల్లి ప్రాతినిధ్యం వహిస్తున్న భారతీయ జనతా పార్టీ ద్వారానా.. లేకుంటే తెలుగుదేశం పార్టీ ద్వారానా అన్నది తెలియాల్సి ఉంది. మొత్తానికైతే ఆ కుటుంబాల మధ్య ఉన్న విభేదాలు తగ్గిపోయాయి. అయితే ఈ విషయంలో చంద్రబాబుతో పాటు లోకేష్ వ్యవహరించిన తీరు మాత్రం అదుర్స్.

# మళ్లీ తెరపైకి వంగ బాబా జోస్యం

రాజకీయాలు, యుద్ధాల మధ్య ప్రపంచం నలిగిపోతుంటే.. కొత్తగా మరో షాకింగ్ విషయం ప్రచారం అవుతోంది. రాబోయేది భయంకరమైన కాలమని ఓ పాపులర్ జోస్యం చెబుతోంది. ఇది అలాంటి ఇలాంటి జోస్యం కాదు. ప్రపంచానికి జోస్యం పవరేంటో చెప్పిన బాబా వంగా లాంటి జపాన్ బాబా వంగ ఊహించిన విషయం. ప్రపంచాన్ని రెండు మూడేళ్లు వణికించిన మహమ్మారి కరోనా మళ్లీ వస్తుందని షాకింగ్ ప్రిడిక్షన్ చెప్పారు ఈ జపాన్ బాబా వంగా! నిజానికి, 2025 సంవత్సరం యుగాంతానికి ఎంట్రీ పాయింట్ అవుతుందని బాబా వంగా చెప్పాగా.. ఇప్పుడు జపాన్‌కు చెందిన భవిష్యత్ దర్శిని, ర్యో టసుకి కూడా ఇలాంటి జోస్యమే చెప్పారు. మరి, ఇవన్నీ ఒట్టి మాటలేనని కొట్టి పారేయగలమా..? ప్రపంచానికి మరోసారి కరోనా కష్టాలు తప్పదా..? జపాన్ బాబా వంగగా ప్రఖ్యాతి చెందిన ర్యో టసుకీ. రాబోయేదంతా వినాశనమేనా..? మనుషులంతా నశించి పోతారా..? భూమి మనుగడ ఇక కష్టమైనా..? ఇప్పటి వరకూ ఊహిస్తున్న డూమ్స్ డేకు రోజులు దగ్గర పడ్డాయా..? ఈ సంవత్సరమే మనుషుల అంతానికి ఎండింగ్ పాయింటా..? ప్రపంచమంతా నమ్ముతున్న ఓ జోస్యం చెబుతున్న మాటలివి. రాబోయే విలయం గురించి ప్రపంచ ప్రఖ్యాత భవిష్యవాణి బాబా వంగా షాకింగ్ జోస్యం చెప్పగా.. ఇప్పుడు.. జపాన్ బాబా వంగగా ప్రఖ్యాతి చెందిన ర్యో టసుకీ జోస్యం కూడా ఇలాంటి భయంకరమైన విషయాన్నే వెల్లడించినట్లు తెలుస్తోంది. 2025 ఘోర కలిని చూపిస్తుందనే కంగారు. నిజానికి, బాబా వంగా చెప్పిన మాటలు తేలికగా కొట్టి పారేయలేం. ఎందుకంటే, 50 ఏళ్ల క్రితమే భవిష్యత్తును ఊహించిన బాబా వంగ చెప్పిన చాలా విషయాలు ఇప్పటికే నిజమై కనిపించాయి. అలాగే, ర్యో టసుకీ ఊహించిన అంశాలను కూడా చాలా మంది నమ్ముతారు. అందుకే, రాబోయే కరోనా దాడి గురించి ఆమె చెప్పిన మాటలు ఇప్పుడు ప్రపంచాన్ని కలవరానికి గురిచేస్తున్నాయి. 2025 ఘోర కలిని చూపిస్తుందనే కంగారు పుడుతోంది. జపనీస్ మాంగా కళాకారిణిగా పేరున్న ర్యో టసుకీ. కాస్త వింతగా ఉన్నా.. ర్యో టసుకీ అంచనాలకు చాలా ఖ్యాతి ఉందనడంలో సందేహం లేదు. జపనీస్ మాంగా కళాకారిణిగా పేరున్న ర్యో టసుకీ.. అందుకే, మరోసారి ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. కరోనా వైరస్ త్వరలో తిరిగి రావచ్చని ఆమె హెచ్చరికలను లైట్‌గా తీసుకోని పరిస్థితి ఉంది. ర్యో టసుకీ.. 1999లో రాసిన తన కామిక్ పుస్తకంలో.. 2020లో వచ్చిన కరోనా వ్యాప్తిని ముందే ఊహించినట్లు ఉంది. కాగా? ఇది జరిగిన దాదాపు ఒక దశాబ్దం తర్వాత అంటే.. ఇంచుమించుగా.. 2030లో కోవిడ్ వైరస్ మరోసారి ఆవిర్భావం చెందుతుందని ఆమె వెల్లడించినట్లు తెతుస్తోంది. "ది ఫ్యూచర్ యాజ్ ఐ సీ ఇట్" అనే తన కామిక్‌లో.. జపాన్ బాబా వంగా రాసింది గమనిస్తే.. "2020 చుట్టూ తెలియని వైరస్ కనిపిస్తుంది. "ది ఫ్యూచర్ యాజ్ ఐ సీ ఇట్" అనే కామిక్‌లో వెల్లడి. తర్వాత, ఏప్రిల్‌లో అది దాని గరిష్ట స్థాయికి చేరుకుంటుంది." అని రాశారు. అయితే, ఆ ఏప్రిల్‌కు సంబంధించిన ఖచ్చితమైన సంవత్సరాన్ని ఆమె పేర్కొనకపోయినా.. ప్రారంభంలో చెప్పిన 2020 అంచనా కళ్లముందే కనిపించింది. 2019 చివరిలో ప్రారంభమైన కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని ఎలా వణికించిందో అందరికీ అర్థం అయ్యింది. అలాగే, 2021లో దాని మరో విజృంభణ ఎంత ప్రాణాంతక పరిస్థితిని పరిచయం చేసిందో తెలిసింది. అందుకే, జపాన్ బాబా వంగ మాటల్లో.. ఏప్రిల్ నెల, దశాబ్దం తర్వాత అనే పదాలపై ఇప్పుడు భయం నెలకొంది. 2030లో వైరస్ తిరిగి రావచ్చన్న రియల్ బాబా వంగా. నిజానికి, 2030లో వైరస్ తిరిగి రావచ్చని రియల్ బాబా వంగా చెప్పారు. ఆమె రచనల ప్రకారం, "వైరస్ ఒకటి అదృశ్యమవుతుంది కానీ దాదాపు 10 సంవత్సరాల తర్వాత తిరిగి కనిపిస్తుంది" అని సూచించారు. ఇప్పుడు, వీళ్లద్దరి కాలక్రమం నిజమైతే.. అది 2030 సంవత్సరం నాటికి తిరిగి రావచ్చనే అంచనా ఉంది. అయితే, రెండు దశాబ్దాల క్రితం మొదటిసారిగా ప్రచురించబడిన ర్యో టసుకీ కామిక్ పుస్తకంపై.. ఇప్పుడు, ప్రజారోగ్య నిపుణులు చర్చిస్తున్నారు. ఎందుకంటే.. ప్రపంచ నిపుణులు కూడా దాదాపుగా ఇదే అంశాన్ని వెల్లడించిన సందర్భాలు లేకపోలేదు.జపాన్ బాబా వంగా ప్రిడిక్షన్ ఆసక్తిని రేపుతోంది. 15 సంవత్సరాల ప్రవచన చక్రం ప్రకారం.. ర్యో టసుకీ అంచనాల ప్రకారం.. 15 సంవత్సరాల ప్రవచన చక్రం ఉంది. అంటే 2030లో మహమ్మారి తిరిగి రాకపోతే? అది 2045 లో కూడా కార్యరూపం దాల్చవచ్చు. అయితే, దీన్ని ఎవరు నమ్మినా నమ్మకపోయినా.. ఆమె, జూలై 2025లో సునామీతో సహా ఇతర భయంకరమైన పరిణామాలు చూడాల్సి వస్తుందని అంచనా వేసింది. అయితే, గతంలో ఆమె దర్శనాల ఖచ్చితత్వాన్ని నమ్మిన చాలా మంది దీన్ని నమ్ముతున్నారు. ఈ జపానీస్ బాబా వంగా.. గతంలో ప్రిన్సెస్ దయానా మృతి, పాపులర్ సింగర్ ఫ్రెడ్డీ మెర్క్యూరీ మరణాలతో సహా అనేక అంచనాలు నిజమయ్యాయి. అయితే, ఇవన్నీ ఆమె తన కలలలో దర్శనాల ద్వారా చెప్పగలుగుతున్నట్లు ఆమె ప్రకటించారు. ఈ కలలను ఆమె వ్రాతపూర్వకంగా కానీ, లేదంటే చిత్రాలు రూపంలో గాని వెల్లడిస్తుంది. ఈ జోస్యంలో నిజానిజాలు ఎంత..? ఇటీవల, మూడో ప్రపంచ యుద్ధం గురించి అంతర్జాతీయంగా ఆందోళనలు వచ్చిన సందర్భంలో.. 2025లో యూరప్ యుద్ధం వస్తుందని బాబా వంగా జోస్యం చెప్పారు. ఇది నిజమైతే పరిస్థితి ఏంటా అనే ఆందోళనను పెంచింది. ఇప్పుడు, జపాన్ బాబా వంగా చెప్పిన మాట కూడా ఇలాంటి చర్చనే లేవదీసింది. ఈ జోస్యంలో నిజానిజాలు ఎంతనే దాని కంటే.. ఆమె రాసిన మంగా పుస్తకంలో వాస్తవాలు స్పష్టంగా ఉన్నాయా లేదా అని నెటిజన్లు చర్చించుకుంటున్నారు. 1995 కోబ్ భూకంపం, 2011 గ్రేట్ ఈస్ట్ జపాన్ భూకంపం.. 70 సంవత్సరాల వయసున్న ర్యో టసుకీ చాలా కాలం తర్వాత మళ్లీ వార్తల్లోకి ఎక్కారు. ఆమె కలలుగా చెప్పుకుంటున్న అంశాలు ఇప్పుడు కలవరానికి కారణం అవుతున్నాయి. 1995 కోబ్ భూకంపం నుండీ 2011 గ్రేట్ ఈస్ట్ జపాన్ భూకంపం, సునామీ వంటి ప్రధాన సంఘటనలను అంచనా వేసిన తర్వాత మాంగా మళ్ళీ వెలుగులోకి వచ్చింది. "మార్చి 2011 గ్రేట్ డిజాస్టర్ కమ్స్" అనే హృదయ విదారకమైన అధ్యాయం.. ఆ సంవత్సరం మార్చి 11న సంభవించింది. ఆ నిజమైన విపత్తుకు సంబంధించిన స్థాయిని చూసిన తర్వాత జపాన్ బాబా వంగా శక్తి చాలా మందిని ఆకర్షించింది. 'ది ఫ్యూచర్ దట్ ఐ సా' అని ఆమె రాసిన భవిష్యత్ దర్శినిలో.. టసుకీ భారీ సునామీతో కూడిన ఒక పీడకల వివరాలను అందించారు. జపాన్ బాబా వంగాకు మాత్రం అలాంటి సందర్భాలు లేవు. అయినప్పటికీ.. జపనీస్ బాబా వంగా రో టసుకీ రాసిన సాధారణ కామిక్ పుస్తకం.. అంచనాల కంటే తీవ్రమైనది అనే చర్చ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో హల్ చల్ చేస్తోంది. ర్యో టసుకీ రాసిన మంగా పుస్తకం 20 ఏళ్ల క్రితానిదే! టసుకీ రచనలను అనుచరించే వారు సోషల్ మీడియా వ్యాప్తంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిజానికి, ఈ జోస్యం ఆన్‌లైన్‌లో డూమ్స్‌డే ప్రిపరేషన్ నుండి డెడ్‌పాన్ హాస్యం వరకు పలు రకాల కామెంట్లకు కారణం అయ్యింది. కొందరు, "ఆమె డైరీ నిజమైన డెత్ నోట్" అని అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ.. భూమిపై పెరుగుతున్న భూతాపం, పర్యావరణ మార్పులు, భౌగోళిక రాజకీయ పరిస్థితుల దృష్ట్యా.. నిపుణులు కూడా జాగ్రత్త వహించాలని కోరుతున్నారు. అయితే, ఈ అంశాల్లో మంగా లాంటి పుస్తకాలనో.. బాబా వంగా లాంటి జోస్యాలను నమ్మడం కంటే సైన్స్, భూకంప శాస్త్రం చెప్పింది వినడమే కరెక్ట్ అంటున్నారు.

## అమ్మాయిలు అంత క్రూరంగా మారిపోతున్నారే...

## 11 రాష్ట్రాల పోలీసులకు ముప్పతిప్పలు

చెన్నై, జూన్ 25, (న్యూస్ పల్స్) ఓ యువకుడిని చెన్నైకు చెందిన ఓ అమ్మాయి "వన్ సైడ్ లవ్" చేసింది. అయితే, ఆమె ప్రేమను అతడు ఒప్పుకోకపోవడంతో ఆ అమ్మాయి ప్రతీకారం తీర్చుకోవడానికి భారీ ప్లాన్ వేసింది. ఇందులో భాగంగా దేశంలోని 11 రాష్ట్రాలను కూడా భయపెట్టింది. చివరకు ఆమెను పోలీసులు అరెస్టు చేసి, వివరాలు తెలిపారు.రోబోటిక్స్ చదువుకుని డెలాయిట్ సంస్థలో సీనియర్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న రెని జోషిల్డా అనే యువతి డివిజ్ ప్రభాకర్ అనే యువకుడిని వన్ సైడ్ లవ్ చేసింది. 2025 ఫిబ్రవరిలో ప్రభాకర్ మరో అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. దీంతో ప్రభాకర్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని అతడి పేరుతో అనేక ఫేక్ ఈ-మెయిల్ అకౌంట్లు క్రియేట్ చేసింది. ఆ ఈ-మెయిల్ ఐడీలతో వివిధ ప్రాంతాకు ఆమె బాంబు బెదిరింపులు మెసేజ్‌లు పంపింది.ప్రభాకర్ పేరుతో జోషిల్డా పంపిన ఈ బెదిరింపులు దేశంలోని 11 రాష్ట్రాల్లో అలజడి రేపాయి. పబ్లిక్ ప్రాంతాలను టార్గెట్ చేస్తూ పంపిన ఈ బెదిరింపులకు అనేక పోలీస్ విభాగాలు సంయుక్తంగా స్పందించాయి. బెదిరింపు ఈ-మెయిల్స్ ఎవరు పంపుతున్నారన్న విషయంపై పోలీసులు విచారణ చేపట్టారు. చివరకు అహ్మదాబాద్‌లోని సైబర్ క్రైం విభాగం జోషిల్డాను గుర్తించి అరెస్టు చేసింది.జోషిల్డా డార్క్ వెబ్ ద్వారా ఈ బెదిరింపు ఈ-మెయిల్స్‌ను పంపింది. దీంతో తనను ఎవరూ గుర్తుపట్టరని అనుకుంది. ఆ సమయంలో ఆమె చేసిన ఓ చిన్న తప్పిదంతో పోలీసులకు దొరికిపోయింది. చెన్నైలోని ఆమె లొకేషన్‌ను పోలీసులు ట్రేస్ చేసి పట్టుకున్నారు. పోలీసులు ఆమె వద్ద నుండి డిజిటల్ డేటా, పలు ఆధారాలు స్వాధీనం చేసుకున్నారు.తనను ప్రేమించనందుకు ప్రభాకర్‌ను ఇరికించాలన్న ఉద్దేశంతోనే ఆమె ఈ చర్యలకు పాల్పడిందని పోలీసులు వెల్లడించారు. తమిళనాడు రాజధాని చెన్నైలో ఓ మల్టీనేషనల్ కంపెనీలో సీనియర్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న మహిళా ఇంజినీర్ రెనె జోషిడానే.. గుజరాత్ పోలీసులను ఉరుకులు పరుగులు పెట్టించి ముప్పతిప్పలు పెట్టింది. వరుస బాంబు బెదిరింపులకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించి, ఆమెను అరెస్ట్ చేశారు. అయితే ఆమె పంపించిన ఈమెయిల్స్ నకిలీ ఇమెయిల్ ఐడీలు, వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్‌లు (ఎఖఔ), డార్క్ వెబ్ నుంచి వచ్చాయి. ఈ క్రమంలో బాంబు బెదిరింపులకు ఎందుకు పాల్పడ్డావని పోలీసులు ప్రశ్నించగా ఆమె చెప్పిన సమాధానం మరింత షాక్‌కు గురి చేసింది. తాను ప్రేమించిన విజయ్ ప్రభాకర్ అనే వ్యక్తి తనను మోసం చేసి మరో అమ్మాయిని పెళ్లిచేసుకున్నాడని, అతడిపై కక్ష సాధించేందుకే అతడి పేరుతో బాంబ్ బెదిరింపు ఈమెయిల్స్ పంపినట్లు జోషిడా తెలిపింది. బెదిరింపు మెయిల్స్ కేసులో అతడు ఇరుక్కుంటాడని భావించినట్లు చెప్పింది. తనను గుర్తించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ.. చిన్న పొరబాటువల్ల దొరికిపోయిందని పోలీసులు వెల్లడించారు.ఇంత పెద్ద మోసం వెనుక మరెవరైనా ఉన్నారా? లేదా ఆమె ఒంటరిగా చేసిన చర్యలేనా? అన్న కోణాల్లోనూ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. 11 రాష్ట్రాల పోలీస్ విభాగాలు మిగతా సమాచారాన్ని సేకరిస్తున్నాయి.

## ఆరేళ్ల తర్వాత పెంపు

## జూలై 1 నుంచి పెరగనున్న రైల్వే చార్జీలు

హైదరాబాద్, జూన్ 25, రైలు టికెట్ ధరలు స్వల్పంగా పెరుగనున్నట్లు రైల్వే శాఖ వెల్లడించింది. కోవిడ్ 19 తర్వాత రైల్వే మొదటిసారిగా ఈ నిర్ణయం తీసుకుంది. ఈ స్వల్ప ఛార్జీల పెరుగుదల జూలై 1 నుంచి అమల్లోకి రానున్నాయి. నాన్ ఏసీ మెయిల్/ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధర కిలోమీటర్‌కు 1 పైసా, ఏసీ తరగతి టికెట్ ధర కిలోమీటర్‌కు 2 పైసల చొప్పున పెరగనున్నాయి. 500 కిలోమీటర్లలోపు ప్రయాణానికి సబర్బన్ టిక్కెట్లు, సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఛార్జీల పెంపు ఉండదు. 500 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరాలకు టికెట్ ధరలు పెరుగుతాయి. 500 కిలోమీటర్లకు పైగా ప్రయాణించాలంటే కిలోమీటరుకు సగం పైస పెరుగుతుంది. నెలవారీ సీజన్ టికెట్‌లో ఎటువంటి పెంపు ఉండబోదని రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ మేరకు రైల్వే వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్లమీడియా వెబ్‌సైట్లలో వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై రైల్వే శాఖ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.అలాగే జూలై 1 నుంచి తత్కాల్ రైలు టిక్కెట్ బుకింగ్‌లకు ఆధార్ ప్రామాణీకరణ తప్పనిసరి చేస్తూ ఇండియన్ రైల్వే ఇటీవల ప్రకటన జారీ చేసిన సంగతి తెలిసిందే. రైల్వే మంత్రిత్వ శాఖ అన్ని రైల్వే జోన్‌లకు ఈ మార్పును అమలు చేయనుంది. తత్కాల్ పథకం ప్రయోజనాలను సామాన్యులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకే ఆధార్ ప్రామాణీకరణ తీసుకువచ్చినట్లు రైల్వే శాఖ తెలియజేసింది. దీంతో జూలై 1,2025 నుంచి తత్కాల్ పథకం కింద టిక్కెట్లను ఆధార్ ప్రామాణీకరించిన వినియోగదారులు మాత్రమే ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ ద్వారా టికెట్ బుకింగ్‌కు అవకాశం ఉంటుంది.

జూలై 15 ప్రయాణికులు తత్కాల్ టిక్కెట్లను బుక్ చేసుకునేటప్పుడు ఆధార్ ఆధారిత ౯ుఖ ప్రామాణీకరణ దశ అమలులోకి వస్తుందని, ప్రయాణికులు విధిగా దీనిని పూర్తి చేయాల్సి ఉంటుందని మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కొత్త మార్గదర్శకాల ద్వారా భారతీయ రైల్వేల అధీకృత బుకింగ్ ఏజెంట్ల తత్కాల్ టికెట్ రిజర్వేషన్లపై పరిమితులను విధించినట్లైంది.ం౧ క్లాస్ బుకింగ్‌లకు ఉదయం 10.00 నుంచి ఉదయం 10.30 వరకు, నాన్-ం౧ క్లాస్ బుకింగ్‌లకు ఉదయం 11.00 నుంచి ఉదయం 11.30 వరకు అవకాశం ఉంటుంది.

రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ సెంటర్ (అఖీమీ), ఎఖీఖుం.. ఈ రెండింటినీ అవసరమైన సిస్టమ్ మార్పులు చేయాలని, ఈ మార్పులను అన్ని జోనల్ రైల్వే డివిజన్లకు తెలియజేయాలని రైల్వే మంత్రిత్వ శాఖ ఆదేశించింది. ఈ చొరవ ప్రయాణికుల కోసం తత్కాల్ రిజర్వేషన్ ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి ఈ ప్రక్రియను తీసుకువచ్చింది. జూలై 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. అదేరోజు నుంచి టికెట్ ధరల పెంపు కూడా అమల్లోకి రానున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి

## మారన్ సోదరుల మధ్య తారాస్థాయికి విభేధాలు

హైదరాబాద్, జూన్ 25,తమిళనాడు రాజకీయ, వ్యాపార వర్గాల్లో గణనీయమైన ప్రభావం కలిగిన మారన్ కుటుంబంలోని అన్నదమ్ములు దయానిధి మారన్, కళానిధి మారన్ మధ్య ఉద్భవించిన వివాదం ఇప్పుడు రాష్ట్రంలో దుమారం రేపుతోంది.

సంపన్నులైనా.. నిరుపేదలైనా అన్నదమ్ముల మధ్య గొడవలు కామన్. ఆస్తి పంపకాల విషయంలోగానీ, ఇతర అంశాల్లో గానీ గొడవలు జరుగుతుంటాయి. తాజాగా అలాంటి గొడవే తమిళనాడు అధికార పార్టీని షేక్ చేస్తోంది. ఈ గొడవ కారణంగా ఐపీఎల్ క్రికెట్ టీం ఎస్ఆర్‌హెచ్ మేనేజ్‌మెంట్‌పైనా ప్రభావం చూపుతుంది. సన్ నెట్‌వర్క్ ఛానెల్, డీఎంకే పార్టీని ప్రభావితం చేస్తుంది.తమిళనాడు రాజకీయ, వ్యాపార వర్గాల్లో గణనీయమైన ప్రభావం కలిగిన మారన్ కుటుంబంలోని అన్నదమ్ములు దయానిధి మారన్, కళానిధి మారన్ మధ్య ఉద్భవించిన వివాదం ఇప్పుడు రాష్ట్రంలో దుమారం రేపుతోంది. డీఎంకే ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి అయిన దయానిధి మారన్, తన సోదరుడు, సన్ టీవీ నెట్‌వర్క్ చైర్మన్ కళానిధి మారన్‌పై 2003లో సన్ టీవీ షేర్ల అక్రమ బదిలీలు, ఆర్థిక మోసాలు చేశారని ఆరోపిస్తూ జూన్ 10న లీగల్ నోటీసు జారీ చేశారు. ఈ వివాదం సన్ టీవీ నెట్‌వర్క్‌లో షేర్‌హోల్డింగ్ నిర్మాణంపై దృష్టి సారిస్తుంది, ఇది గతంలో మారన్ కుటుంబం, మాజీ ముఖ్యమంత్రి ఎం. కరుణానిధి కుటుంబం మధ్య సమానంగా పంచబడింది.దయానిధి మారన్ తన లీగల్ నోటీసులో కళానిధి మారన్‌పై గంభీరమైన ఆరోపణలు చేశారు. 2003లో, వారి తండ్రి మురసోలి మారన్ అనారోగ్యంతో ఉన్న సమయంలో, కళానిధి 12 లక్షల ఈక్విటీ షేర్లను తన పేరిట అక్రమంగా బదిలీ చేసుకున్నారని, ఇది సరైన విలువ లేకుండా మరియు షేర్‌హోల్డర్ల అనుమతి లేకుండా జరిగిందని ఆరోపించారు. ఈ బదిలీల వల్ల కళానిధి సన్ టీవీలో 75% వాటాను సొంతం చేసుకున్నారని, దీని వల్ల ఆయన 2023 వరకు 5,926 కోట్ల రూపాయల డివిడెండ్‌లను, 2024లో మాత్రమే 455 కోట్ల రూపాయలను ఆర్జించారని దయానిధి పేర్కొన్నారు. అదనంగా, ఈ ఆర్థిక లాభాలను సన్ డైరెక్ట్, స్పైస్‌జెట్, సన్‌రైజర్స్ హైదరాబాద్ వంటి వివిధ వ్యాపారాలలో పెట్టుబడులకు ఉపయోగించారని ఆరోపణలు ఉన్నాయి.మారన్ సోదరుల వివాదం డీఎంకే పార్టీకి గణనీయమైన రాజకీయ సవాళ్లను తెచ్చిపెట్టింది. మారన్ కుటుంబం డీఎంకేతో దశాబ్దాలుగా గాఢమైన సంబంధాలు కలిగి ఉంది. ఈ వివాదం పార్టీ ఇమేజ్‌ను దెబ్బతీసే అవకాశం ఉంది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే. స్టాలిన్ గత మూడు నెలల్లో ఈ సోదరుల మధ్య సంధానం కుదర్చడానికి రెండుసార్లు ప్రయత్నించినట్లు సమాచారం, కానీ దయానిధి సంధానానికి నిరాకరించినట్లు తెలుస్తోంది. ఈ వివాదం 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు డీఎంకేకు ఇబ్బందికరమైన పరిస్థితిని సృష్టించింది, ఎందుకంటే ఇది పార్టీలోని అంతర్గత విభేదాలను, కరుణానిధి కుటుంబంతో సంబంధాలను ప్రశ్నార్థకం చేస్తుంది.ఈ వివాదం సన్ టీవీ నెట్‌వర్క్‌తోపాటు, కళానిధి మారన్ కుమార్తె కావ్య మారన్ నేతృత్వంలోని ఐపీఎల్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్)పై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. దయానిధి మారన్ ఆరోపణలు నిజమైతే, బీసీసీఐ (బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా) ఎస్ఆర్‌హెచ్‌పై కఠిన చర్యలు తీసుకోవచ్చని ఊహాగానాలు ఉన్నాయి. ఇది ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం, ఆర్థిక స్థిరత్వంపై ప్రశ్నలను లేవనెత్తవచ్చు. ఇది జట్టు యొక్క భవిష్యత్తు కార్యకలాపాలను ప్రభావితం చేయవచ్చు. అయితే, ఎస్ఆర్‌హెచ్ ఇటీవల ఐపీఎల్ 2025లో కొన్ని విజయాలను సాధించింది, ఉదాహరణకు ఇషాన్ కిషన్ వంటి ఆటగాళ్లను కొనుగోలు చేయడం, ఇది జట్టు ఆన్?ఫీల్డ్ పనితీరును బలోపేతం చేసింది.సన్ టీవీ నెట్‌వర్క్, దాదాపు 24,400 కోట్ల రూపాయల మార్కెట్

క్యాపిటలైజేషన్‌తో భారతదేశంలోని అతిపెద్ద మీడియా సంస్థలలో ఒకటిగా ఉంది. ఈ వివాదం వెలుగులోకి వచ్చిన తర్వాత, సన్ టీవీ షేర్లు జూన్ 19, 2025న 5% కంటే ఎక్కువ పడిపోయాయి, ఇన్వెస్టర్లలో ఆందోళనను సూచిస్తున్నాయి. దయానిధి మారన్ సన్ టీవీ షేర్‌హోల్డింగ్‌ను 2003 స్థితికి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇది కళానిధి 18 వేల కోట్ల రూపాయల వాటాను రద్దు చేసి, నియంత్రణను దయానిధి,కరుణానిధి కుటుంబ సభ్యులకు బదిలీ చేయవచ్చు. ఈ వివాదం సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్(ఎస్ఎఫ్ఐఓ) దర్యాప్తుకు దారితీస్తే, సన్ టీవీ కార్పొరేట్ పరిపాలన, ఆర్థిక స్థిరత్వంపై దీర్ఘకాలిక ప్రభావం ఉండవచ్చు.ఈ వివాదం తమిళనాడు రాజకీయ, వ్యాపార వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సామాజిక మాధ్యమాలలో ఈ గొడవ డీఎంకేకు రాజకీయంగా ఇబ్బందికరంగా ఉందని, సన్ టీవీ ఆర్థిక లావాదేవీలపై ప్రభావం చూపుతుందని చర్చలు జరుగుతున్నాయి. కొందరు ఈ వివాదాన్ని డీఎంకేలో అంతర్గత విభేదాలకు సంకేతంగా చూస్తున్నారు, మరికొందరు దీనిని కుటుంబ ఆస్తి విభజనలో సాధారణ వివాదంగా భావిస్తున్నారు. అదనంగా, కావ్య మారన్ వ్యక్తిగత జీవితం, ముఖ్యంగా ఆమె రూమర్డ్ సంబంధం గురించిన వార్తలు, ఈ వివాదంతో ముడిపడి మీడియా దృష్టిని ఆకర్షిస్తున్నాయి, ఇది ఈ సమస్యకు మరింత సంక్లిష్టతరం చేస్తుంది.

### కరసేవకుడి నుంచి కార్యసాధకుడి దాకా...

కరీంనగర్, జూన్ 25, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్‌లో రాజకీయంగా అనేక విజయాలు సాధించినప్పటికీ, సొంతిల్లు లేని నాయకుడిగా గుర్తింపు పొందారు.బండి సంజయ్.. తెలంగాణలో రాజకీయాలపై అవగాహన ఉన్న ప్రతి ఒక్కరికీ తెలిసిన నేత. కరుడుగట్టిన హిందుత్వ వాది. హిందూ టైగర్‌గా కరీంనగర్ పట్టణ ప్రజలు, యువత పిలుచుకునే మాస్ లీడర్. సామాన్య కరసేవకుడిగా ప్రయాణం ప్రారంభించి.. ప్రస్తుతం కేంద్ర మంత్రిగా ఎదిగి. కార్య సాధకుడిగా గుర్తింపు పొందాడు. 30 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో ఎట్టకేలకు సొంత ఇల్లు కొనుగోలు చేశాడు.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్‌లో రాజకీయంగా అనేక విజయాలు సాధించినప్పటికీ, సొంతిల్లు లేని నాయకుడిగా గుర్తింపు పొందారు. ఇటీవల ఆయన చైతన్యపురి కాలనీలో రూ.98 లక్షలతో ఇంటిని కొనుగోలు చేసి, రాజకీయ జీవంతోపాటు వ్యక్తిగత జీవితంలో కూడా కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు.బండి సంజయ్ కరీంనగర్‌లో కార్పొరేటర్‌గా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. అక్కడి నుంచే రెండుసార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. కానీ రెండుసార్లు ఎంపీగా విజయం సాధించారు. ఇటీవల కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా నియమితులై, ఆయన రాజకీయ ప్రభావం మరింత పెరిగింది. ఈ విజయాలన్నీ కరీంనగర్‌లోని అత్తగారి ఇంటి నుంచే సాధించడం విశేషం. ఈ నేపథ్యం ఆయన సామాన్యత, స్థానికులతో ఉన్న సన్నిహిత సంబంధాన్ని తెలియజేస్తుంది.ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో సొంతిల్లు లేకపోవడం బండి సంజయ్ వ్యక్తిగత జీవితంలో ఒక విశిష్ట అంశం. అయితే, చైతన్యపురిలోని తన కార్యాలయం సమీపంలో రూ.98 లక్షలతో ఇంటిని కొనుగోలు చేయడం ద్వారా ఆయన ఈ లోటును భర్తీ చేశారు. ఈ ఇంటి కొనుగోలుకు ఆయన సతీమణి అపర్ణ పేరిట రూ.85 లక్షల బ్యాంకు రుణం తీసుకోవడం, ఆర్థిక ప్రణాళికలో వారి జాగ్రత్తను సూచిస్తుంది. సోమవారం రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ పత్రాలు తీసుకోవడం ఈ ప్రక్రియను పూర్తి చేసిందిబండి సంజయ్ సతీమణి అపర్ణ బ్యాంకు అధికారిగా పనిచేస్తూ, కుటుంబ ఆర్థిక స్థిరత్వానికి దోహదపడుతున్నారు. రాజకీయ నాయకుడిగా ఉన్నప్పటికీ, అత్తగారి ఇంట్లో నివసించడం ద్వారా సంజయ్ సామాన్య జీవనశైలిని కొనసాగించారు. సొంతిల్లు కొనుగోలు చేసిన తర్వాత కూడా, బ్యాంకు రుణం ద్వారా ఆర్థిక బాధ్యతను స్వీకరించడం ఆయన ఆర్థిక సమతుల్యతను ప్రతిబింబిస్తుంది.సొంతిల్లు కొనుగోలు చేయడం బండి సంజయ్ జీవితంలో కేవలం ఆర్థిక నిర్ణయం మాత్రమే కాదు, ఇది ఆయన రాజకీయ, వ్యక్తిగత జీవితంలో స్థిరత్వానికి సంకేతం. కరీంనగర్‌లోని చైతన్యపురిలో కార్యాలయం సమీపంలో ఇంటిని ఎంచుకోవడం, ఆయన స్థానికులతో సన్నిహితంగా ఉండాలనే సంకల్పాన్ని చాటుతుంది. కేంద్ర మంత్రిగా ఆయన కావాలనుకుంటే ఢిల్లీలో కూడా ఇంటిని కొనుగోలు చేయగలరు. హైదరాబాద్‌లో అయినా కొనుగోలు చేయవచ్చు. కానీ తాను పుట్టిన గడ్డకు, తనకు రాజకీయ భిక్ష పెట్టిన కరీంనగర్‌కు ప్రాధాన్యం ఇచ్చారు. స్థానికతకు పెద్దపీట వేశారు. ఈ నిర్ణయం ఆయన కుటుంబ జీవితంలో కొత్త దశను సూచిస్తూ, సామాన్య ప్రజలతో ఆయన అనుబంధాన్ని మరింత బలపరుస్తుంది.

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కవిత పేరు

హైదరాబాద్, జూన్ 25, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. తెలంగాణలో ఏడాదిగా ప్రకంపనలు రేపుతోన్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో లేటెస్ట్‌గా సిట్ విచారణ స్పీడప్ అయింది. ఇప్పుడు ఎమ్మెల్సీ కవిత పేరు కూడా తెరమీదకు వచ్చింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై విచారణ జరుపుతున్న సిట్ ముందుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ కవిత పేరును ప్రస్తావించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కవిత ఫోన్ మీద కూడా నిఘా పెట్టిందని ఆయన చెప్పారు. దీంతో ఇన్నాళ్లు వినిపించని కవిత పేరు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఒక్కసారిగా లైమ్‌లైట్‌లోకి వచ్చింది. కవిత మాత్రం తన ఫోన్ ట్యాపింగ్ అయిందన్న ప్రచారంపై నోరు మెదపడం లేదు. ఇటువంటి సమయంలో సిట్ గనుక కవితను సాక్షిగా పిలిస్తే ఆమె వెళ్తారా? వెళ్తే ఏం చెబుతారన్నది రాజకీయవర్గాల్లో ఆసక్తిరేపుతోంది.కొన్నాళ్లుగా బీఆర్ఎస్ పార్టీతో అంటీముట్టనట్లుగా ఉంటున్నారు ఎమ్మెల్సీ కవిత. ఆమె రాసిన లేఖ బయటికి రావడం..ఆ తర్వాత చిట్‌చాట్లు, ప్రెస్‌మీట్లు అంటూ కవిత చేసిన వ్యాఖ్యలతో గులాబీ బాస్ ఆగ్రహంగా ఉన్నారన్న టాక్ ఉంది. అందుకు తగ్గట్లే కాళేశ్వరం విచారణ రోజు ఫాంహౌస్‌కు వెళ్లిన కవితతో మాట్లాడేందుకు కూడా కేసీఆర్ ఇష్టపడలేదంటున్నారు. ఈ నేపథ్యంలో కవిత బీఆర్ఎస్‌లో ఉన్నారా? లేరా? అన్నట్లుగా ఉంది ఆమె ప్రజెంట్ సిచ్యువేషన్.సరిగ్గా ఇదే టైమ్‌లో బీఆర్ఎస్ హయాంలో కవిత ఫోన్ కూడా ట్యాప్ అయిందని గోనె ప్రకాశ్ బాంబ్ పేల్చారు. అయితే ఫోన్ ట్యాపింగ్ అంశంపై ముందు నుంచి సైలెంట్‌గా ఉంటూ వస్తున్నారు కవిత. మీ ఫోన్ కూడా ట్యాప్ అయ్యింది కదా అని మీడియా అడిగినా సమాధానం చెప్పేందుకు కవిత ఇష్టపడలేదు. తన ఫోన్ ట్యాప్ అయ్యిందని గాని..లేదని గాని చెప్పలేదు కవిత. కనీసం తన ఫోన్ ట్యాపింగ్ వార్తను కూడా ఖండించలేదు.అయితే బీఆర్ఎస్ పవర్‌లో ఉన్నప్పటి నుంచే కవిత రాజకీయంగా సొంతంగా ఎదిగే ప్రయత్నం చేశారని, ఆ క్రమంలోనే ఆమె ఫోన్ ట్యాప్ చేశారన్న ప్రచారం జరుగుతోంది. ఇందులో వాస్తవాలేంటో తెలియదు గాని..అదే నిజమైతే మాత్రం కవిత ఫోన్‌ను ట్యాప్ చేయాలని ఆదేశించింది ఎవరన్న దానిపైనే రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది.మరోవైపు తన ఫోన్ ట్యాప్ అయిందన్న సమాచారం కవితకు కూడా తెలుసు కాబట్టే ఆమె ఖండించడం లేదన్న టాక్ వినిపిస్తోంది. ఈ విషయంలో తాను ఏం మాట్లాడినా అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న తండ్రి కేసీఆర్‌కు ఇబ్బందిగా మారుతుందనే కవిత సైలెంట్ ఉంటున్నారట. దీంతో విచారణ జరుపుతున్న సిట్ అధికారులు బయటపెట్టే పేర్లలో కవిత ఉంటారా లేదా అన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది. కవిత ఫోన్ ట్యాప్ అయ్యిందన్న ప్రచారం నేపథ్యంలో సిట్ ఆమెను కూడా పిలిచి స్టేట్‌మెంట్ రికార్డు చేయొచ్చన్న టాక్ వినిపిస్తోంది. అదే గనుక జరిగితే కవిత సిట్ ముందుకు వస్తారా? రారా అన్నది ఆసక్తి రేపుతోంది.ఒకవేళ సిట్ ముందుకు కవిత వస్తే ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి ఏం చెబుతారన్నది ఉత్కంఠ రేపుతోంది. ఎందుకంటే కొన్నాళ్లుగా కవిత బీఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటున్నారు. మరీ ముఖ్యంగా సోదరుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తున్నారు. కవితను తండ్రి కేసీఆర్ కూడా దూరం పెట్టారన్న చర్చ జరుగుతోంది. ఇలాంటి టైమ్‌లో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ పిలిస్తే కవిత ఏం చెబుతారోనని అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్‌తో పాటు రాజకీయవర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# ఇందిరమ్మ ఇళ్లపై ఆసక్తి చూపని గ్రామస్తులు

అదిలాబాద్, జూన్ 25, ఆదిలాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. లబ్ధిదారులను ఎంపిక చేసి ఐదు నెలలు గడిచినా, ఆర్థిక స్థోమత లేక, వర్షాకాలంలో ఎక్కడ ఉండాలనే భయంతో చాలామంది నిర్మాణాలు ప్రారంభించలేదు. ఇల్లు కట్టుకోని వారి స్థానంలో కొత్తవారిని ఎంపిక చేస్తామని అధికారులు తెలిపారు, అయితే పాత లబ్ధిదారులు ఎప్పుడైనా ముందుకొస్తే వారికి మంజూరు చేస్తామని చెప్పారు.ఇల్లు లేని నిరుపేదలకు సొంతిళ్లు నిర్మించి ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకం ఆదిలాబాద్ జిల్లాలో అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులను ఎంపిక చేసి 5 నెలలు గడిచినా.. చాలా మంది నిర్మాణ పనులను ప్రారంభించలేదు. మరీ ముఖ్యంగా సొంత ఖర్చులతో ఇళ్లను నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేకపోవడం, వర్షాకాలంలో ప్రస్తుతం నివాసం ఉంటున్న పాకలను తొలగిస్తే ఎక్కడ ఉండాలనే భయం వంటి కారణాలతో చాలా మంది ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేందుకు వెనుకంజ వేస్తున్నట్లు తెలుస్తోంది.అయితే ఇలాంటి వారికి ఐకేపీ ద్వారా రూ.50 వేల నుంచి రూ.1 లక్ష వరకు లోన్ ఇచ్చేందుకు కూడా అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. అయినప్పటికీ ఆ రుణం తీసుకునేందుకు చాలా మంది లబ్ధిదారులు ముందుకు రావడం లేదు. ప్రస్తుతం నివసిస్తున్న పాకలను తొలగిస్తే.. ఇప్పుడు వర్షాకాలంలో ఎక్కడ నివసించాలనే బెంగతో అక్కడి జనం ఆసక్తి చూపడం లేదని పలుచోట్ల అధికారుల దృష్టికి వచ్చింది.

మరోవైపు గ్రామాల్లో ఇళ్లు అద్దెకు దొరకడం చాలా కష్టంగా మారిందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఆదిలాబాద్ జిల్లాలో మొదటి విడతలో 17 మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేశారు. జనవరి 26వ తేదీన మండలానికి ఒక గ్రామం చొప్పున ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి అధికారులు మంజూరు పత్రాలు అందించారు. ఇప్పటికీ లబ్ధిదారులు పనులు ప్రారంభించకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు వారితో తరచూ సంప్రదింపులు జరుపుతునే ఉన్నారు. వారు మాత్రం రేపు, మాపు అంటూ వాయిదా వేస్తూ కాలం గడిపేస్తున్నారు.ఈ నేపథ్యంలోనే ఉన్నతాధికారుల ఆదేశంతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడానికి ఆసక్తి లేని లబ్ధిదారుల పేర్ల జాబితాను ఎంపీడీఓల నుంచి సేకరించారు. జిల్లాలోని ఏజెన్సీ పరిధిలోకి వచ్చే నార్నూర్, ఉట్నూర్, గాదిగూడ, సిరికొండ మండలాల్లో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవటం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తోంది. భోరజ్ మండలం పిప్పర్‌వాడలో 46 మంది.. మావల మండలం వాఘాపూర్‌లో 45 మంది.. తాంసి మండలం హస్నాపూర్‌లో 26 మంది ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేందుకు ఆసక్తి లేనట్లు అధికారులు గుర్తించారు.ఇక బేల మండలం డోప్టాలో 83 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా.. అందులో సగం మంది ఇంకా నిర్మాణ పనులు మొదలుపెట్టలేదు. వారిలో 30 మందికి అసలు ఇల్లు నిర్మించుకునేందుకు.. ఆసక్తి లేదని అధికారులు గుర్తించారు. బోథ్ మండలం కుచులాపూర్‌లో 232 ఇందిరమ్మ ఇళు మంజూరు చేయగా.. సగానికంటే ఎక్కువ ఇళ్ల పనులు ఇంకా ప్రారంభించనే లేదు. ఇక్కడ 142 మంది వరకు ఇళ్ల నిర్మాణానికి ఆసక్తి చూపడం లేదని అధికారుల పరిశీలనలో వెల్లడైంది.ఇక ఈ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై జడ్పీ సీఈఓ (ఇందిరమ్మ ఇళ్ల ప్రత్యేకాధికారి) జితేందర్‌రెడ్డి స్పందించారు.

ఇళ్లు నిర్మించుకోని వారికి రద్దు చేయడం అంటూ ఏమీ ఉండదని.. ఎంపీడీఓ లాగిన్‌లో వారి పేర్లు యథావిధిగా ఉంటాయని తెలిపారు. ఎప్పుడైనా ఆసక్తి ఉంటే ముందుకొస్తే జిల్లా కలెక్టర్ లాగిన్‌కు పంపించి ఇల్లు మంజూరు చేస్తామని తేల్చి చెప్పారు. ఆలోగా అదే స్థానంలో కొత్తవారిని ఎంపిక చేస్తామని వెల్లడించారు.

# హాట్ కేక్ లా కొనేసిన పోటీదారులు

హైదరాబాద్, జూన్ 25,దేశంలో అత్యంత డిమాండ్ ఉన్న నగరాలలో హైదరాబాద్ ఒకటి. కోకాపేట పేరు చెబితే ఏకరం వంద కోట్లు ధర పలుకుతుందని రికార్డు ఉంది. దక్షిణాదిన బెంగళూరు, చెన్నై నగరాలకు రియల్ ఎస్టేట్లో హైదరాబాద్ పోటీ ఇస్తోంది. ఈ క్రమంలో గజం భూమి ధర ఏకంగా రూ.2.22 లక్షలు పలికి రికార్డు సృష్టించింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలిలోని ఓ కమర్షియల్ స్థలం గజం ధర రెండు లక్షల పైగా పలకడం నగరవాసులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. హైదరాబాద్ పరిధిలోని హౌసింగ్ బోర్డు స్థలాల వేలం ప్రక్రియను కేపీహెచ్బీనిర్వహించారు. కమర్షియల్ స్థలాల వేలంలో 53 మంది వరకు పోటీదారులు పాల్గొన్నారు. నగరంలోని చింతల్, గచ్చిబౌలి, నిజాంపేట తదితర ప్రాంతాల్లో వివిధ రకాలైన ప్లాట్లకు సోమవారం నాడు హౌజింగ్ బోర్డు అధికారులు బహిరంగ వేలం నిర్వహించారు. చింతల్ ప్రాంతంలో 266 చదరపు గజాల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ ప్లాట్లు, గచ్చిబౌలి ప్రాంతంలో కమర్షియల్ ప్లాట్లు, నిజాంపేటలో 413 చదరపు గజాల ప్లాట్లు వీటిలో ఉన్నాయి. కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వంచిన ఈ స్థలాల వేలం పాటలో 55 మంది పాల్గొన్నారని హౌజింగ్ కమిషనర్ పేర్కొన్నారుగచ్చిబౌలి ప్రాంతంలో 3271 చదరపు గజాల భూములు, చింతల్ ప్రాంతంలో 799.98 చదరపు గజాలు, నిజాంపేటలో 1653 చదరపు అడుగుల విస్తీర్ణంలోని ప్లాట్లను వేలం వేయగా రూ.65.02 కోట్లు బోర్డుకు ఆదాయంగా వచ్చిందిగచ్చిబౌలి హౌజింగ్ బోర్డు కాలనీలో ఉన్న 1487 గజాల కమర్షియల్ ల్యాండ్ ను గజానికి రూ.2.22 లక్షలు చొప్పున సుమారు రూ. 33 కోట్లకు కొనుగోలు చేశారు. ఈ భూములకు చదరపు గజానికి 1.20 లక్షలను ఆఫ్ సెట్ ధరగా నిర్ధారించగా వేలం పాటలో అది 2.22 లక్షలు పలికింది. అట్లాగే ఇదే ప్రాంతంలోని 1200 గజాల పాఠశాల భూములకు ఆఫ్ సెట్ ధర చదరపు గజానికి 80 వేలుగా నిర్ధారించగా, వేలంలో ఆ భూములకు రూ 1.12 లక్షలకు కొనుగోలు చేశారు. ఇక్కడి రెండు ఎంఐజి ప్లాట్లు చదరపు గజం రూ.1.86 లక్షలు, రూ. 1.32 లక్షల ధరలు పలికాయి. ఒక్క గచ్చిబౌలి ప్రాంతానికి సంబంధించిన భూముల ద్వారానే 55 కోట్ల 56 లక్షల 84 వేల మేర ఆదాయం హౌజింగ్ బోర్డుకు సమకూరింది.కుత్బుల్లాపూర్ మండలంలోని చింతల్ ప్రాంతంలోని హౌజింగ్ బోర్డు ఎంఐజీ ప్లాట్లు కూడా అత్యధిక ధరలతో బహిరంగ వేలంలో అమ్ముడు పోయాయి. ఈ ప్రాంతంలో మొత్తం పది ప్లాట్లను వేలం వేయగా వీటిలో ప్లాట్ నెం.113,114,115ల ద్వారానే సుమారు 8.11 కోట్ల మేర ఆదాయం వచ్చింది. నిజాంపేట- బాచుపల్లిలోని నాలుగు ప్లాట్లను సుమారు రూ.70 లక్షలకు వేలం పాటలో కొనుగోలు చేశారు.గచ్చిబౌలిలో 4 స్థలాలను వేలం వేయగా హాట్ కేక్ లా అన్నీ కొనేశారు. కుక్కలపార్కును ఆనుకుని ఉన్న 1,487 చదరపు గజాల స్థలం వేలం వేయగా, గజానికి రూ.1.20 లక్షలుగా ధర నిర్ణయించారు. వేలంలో పోటీ పడి మరి ఒక్క గజం రూ.2.22 లక్షల చొప్పున రూ.33 కోట్లకు ఒక పోటీదారు దక్కించుకున్నారు.మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం చింతల్ లోని ఎంజీఐ 10 స్థలాలు వేలంలోకి రాగా, 3 స్థలాలు అమ్ముడుపోయాయి. వీటి వేలం ద్వారా సుమారు రూ.8 కోట్ల ఆదాయం సమకూరింది. బాచుపల్లిలో 8 ప్లాట్లను వేలం వేస్తే 4 కొన్నారు. బీ-1 బ్లాక్ లోని ఎఫ్17 ప్లాటు అత్యధికంగా రూ.18.21 లక్షల ధరకు అమ్ముడుపోయింది. వేలం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మొత్తం రూ.65 కోట్ల ఆదాయం సమకూరగా, గచ్చిబౌలి భూముల వేలం ద్వారా 55 కోట్ల రూపాయలు వచ్చాయని హౌసింగ్ బోర్డు కమిషనర్ గౌతమ్ వేలం వివరాలు తెలిపారు.

# వరంగల్ కాంగ్రెస్ లో ఆగని మంటలు

వరంగల్ జూన్ 25,ఓరుగల్లు కాంగ్రెస్ లొల్లి నెక్స్ట్ లెవల్‌కు చేరింది. ఏ స్థాయికి అంటే పార్టీలో ఉంటే కొండా దంపతులన్నా ఉండాలి. లేకపోతే మేమైనా ఉండాలన్నట్లుగా పట్టుబడుతున్నారట ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు. కొండా సురేఖ దంపతుల ఆధిపత్యాన్ని కంట్రోల్ చేయకపోతే తాము పార్టీలో ఉండలేమని తేల్చి చెప్పారట. పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌ను కలిసిన నేతలు..కొండా దంపతులు కావాలో లేక తాము కావాలో తేల్చాలని కోరారట.ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ, నాగరాజు, కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కుడా ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి గంపగుత్తగా..మీనాక్షికి ఫిర్యాదు చేశారట. కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో తలదూరుస్తూ, అడ్డగోలుగా మాట్లాడుతూ వివాదాలు సృష్టిస్తున్నారని కంప్లైంట్ ఇచ్చారట. కొండా దంపతులతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరంగా..రాతపూర్వకంగా రాసిచ్చారటఆ తర్వాత వరంగల్ కాంగ్రెస్ పంచాయితీపై పీసీసీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లురవితో డిస్కస్ చేశారట మీనాక్షి. వరంగల్ నేతల మధ్య విభేదాలపై విచారణ జరిపి రిపోర్ట్ ఇవ్వాలని సూచించారట. వరంగల్‌కే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఏ అసెంబ్లీ నియోజకవర్గంలో నేతల మధ్య ఎక్కువగా విభేదాలున్నాయనే అంశంపైనా ఆమె వివరాలు అడిగినట్లు తెలుస్తోందివరంగల్‌కు చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీతో పాటు పలువురు నేతలు మీనాక్షి నటరాజన్‌కు, క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లురవికి తమపై ఫిర్యాదు చేసిన నేపథ్యంలో..తగిన సమాధానం ఇచ్చేందుకు కొండా దంపతులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. తనపై ఎమ్మెల్యేలు దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెవిలో వేసినట్లు సమాచారం. అవసరమైతే మీనాక్షి నటరాజన్‌ను కూడా కలిసే యోచనలో ఉన్నారట కొండా దంపతులు.పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లురవికి కూడా లిఖిత పూర్వకంగా తమ వెర్షన్ తెలియజేసేందుకు రెడీ అవుతున్నారట. లేటెస్ట్ ఇష్యూకు సంబంధించి కొండా దంపతులు..పార్టీలోని సీనియర్ లీడర్లతో టచ్‌లో ఉన్నట్లు టాక్. కాంగ్రెస్‌లో చేరిన టీడీపీ నేతలు..తమ సాయంతో ఎమ్మెల్యేలుగా గెలిచి తమపై కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని పార్టీలోకి కీలక నేతలకు ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ ఇస్తున్నారట కొండా దంపతులు. సేమ్‌టైమ్ కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తప్పిస్తే..ఆ స్థానంలో జిల్లా నుంచి సీనియర్లలో ఎవరో ఒకరికి అవకాశం వస్తుందని కుట్ర చేస్తున్నారని కూడా కొండా దంపతులు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లబోతున్నారట.గతంలో టీడీపీలో పని చేసి..ఇప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలుగా కంటిన్యూ అవుతున్న వారంతా టీమ్‌గా ఏర్పడి తమపై కుట్ర చేస్తున్నారనేది కొండా దంపతుల వాదన. సీఎం కోటరీతో కలిసి కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి చేస్తున్న మంత్రాంగమంతా తమకు తెలుసని అంటున్నారట. ఈ విషయాలను ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు లాంటి నేతలకు ఎప్పటికప్పుడు చేరవేస్తున్నారట కొండా దంపతులు. ముందు నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్న సీనియర్లతో సంప్రదింపులు జరుపుతూనే..పార్టీ అధిష్టానం పెద్దల దగ్గర తమ వాదనను బలంగా వినిపించేందుకు రెడీ అవుతున్నారట. కొండా వర్సెస్ ఎమ్మెల్యేల ఇష్యూలో ఎవరు పైచేయి సాధించబోతున్నారు? ఈ పంచాయితీని కాంగ్రెస్ పెద్దలు ఎలా తెంచబోతున్నారో చూడాలి.

# 6 నెలల్లో 122 అవినీతి అధికారులు

హైదరాబాద్, జూన్ 25, తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులు అక్రమార్కులపై దృష్టి సారించారు. ఏసీబీ అధికారులు ఎన్నడూ లేని విధంగా ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో అక్రమార్కులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తున్నారు. గత 6నెలల్లోనే 122కేసులు నమోదు చేసి, వందలా మందిని కటకటాలపాలు చేశారు ఏసీబీ అధికారులు. లంచగొండి అధికారులపై మరింత దూకుడుగా వ్యవహరిస్తూ వరుస కేసులు, విచారణలతో ముచ్చెమటలు పట్టిస్తున్నారు.తెలంగాణలో ఏసీబీ అధికారులు గత ఏడాది 2024లో మొత్తం 129 ట్రాప్ కేసులు నమోదు చేస్తే, ఈ ఏడాది 6 నెలలు పూర్తికాక ముందే ఈ సంఖ్య 122కు చేరుకోవడం ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. రాష్ట్రంలో సగటున ప్రతి 3 రోజులకు 2 కేసుల చొప్పున నమోదవుతున్నాయి. ఏసీబీ అధికారులు కేసులు నమోదు చేస్తున్న లంచావతారులు ఏమాత్రం జంకడం లేదు. గత కొన్ని రోజులుగా అక్రమార్కులు వరుసబెట్టి ఏసీబీకి పట్టుబడుతున్నారు. తెలంగాణ ఏసీబీ ఈ స్థాయిలో విరుచుకుపడటం ఈ మధ్యకాలంలో ఇదే మొదటిసారి.. అందుకే కేసుల సంఖ్య గణనీయంగా నమోదవుతోంది. ఏసీబీ అధికారుల సత్వర స్పందనతో బాధితుల్లో సైతం నమ్మకం కుదురుతోంది. దీంతో బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులు కూడా పెరుగుతున్నాయి.అయితే ఏసీబీ అధికారుల అధికారిక టోల్‌ఫ్రీ నంబర్ 1064తోపాటు 94404 46106 వాట్సప్ నంబరు, ఫేస్‌బుక్, ఎక్స్ లాంటి సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్స్ ద్వారా కూడా ఫిర్యాదు చేసే సౌలభ్యం ఉంది. ప్రజల్లో టెక్నాలజీ వినియోగం పెరగడం కూడా ఫిర్యాదులు ఎక్కువ సంఖ్యలో రావడానికి కారణంగా మారింది. సమాచారం రాగానే అధికారులు తొలుత అసలైనద కదా బాధితున్ని నిజంగానే లంచం డిమాండ్ చేశారా..! లేక ఇంకేమైనా కారణాలు ఉన్నాయా అని నిర్ధారించుకుంటారు. ఎందుకంటే తమకు పడని అధికారులపైనా బాధితుల ముసుగులో ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. మరోవైపు చాలా సందర్భాల్లో బాధితులే ఫోన్, వీడియో రికార్డింగులు వంటివి సమర్పిస్తున్నారు. కొంతమంది లంచావతారులైతే యూపీఐ ద్వారానే ఆమ్యామ్యాలు స్వీకరిస్తూ అడ్డంగా దొరికిపోతున్నారు. బాధితులు సమర్పించిన ఇలాంటి ఆధారాలను మరోమారు పునఃపరిశీలించిన తర్వాతే ఏసీబీ అధికారులు రంగంలోకి దిగుతున్నారు. గతంలో ఒక ఫిర్యాదును నిర్ధారించుకొని లంచం అడిగిన ఉద్యోగిని పట్టుకోవడానికి సగటున వారం నుంచి పది రోజులు పట్టేది. ఇప్పుడది మూడు నాలుగు రోజులకు తగ్గింది.ఏసీబీకి వచ్చే ఫిర్యాదుల సంఖ్య క్రమంగా పెరుగుతుండటంతో అందుకు తగ్గట్టుగానే స్పందించేందుకు ఏసీబీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉండటంతో మరింత మంది సిబ్బందిని సమకూర్చుకునేందుకు ఏసీబీ అధికారులు ప్రయత్నిస్తున్నారు.

. ప్రతి పనికి ఓ రేటు

రాష్ట్రంలో ఏసీబీ దాడులు జరుగుతూ అధికారులు పట్టుబడుతున్నా.. అవినీతి అధికారుల్లో మాత్రం మార్పు రావడం లేదు. ప్రతి పనికి ఓ రేటు కట్టి మరి లంచం మా హక్కు అన్నట్లు మితిమీరి వ్యవహరిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురంలో తహసిల్దార్ అయితే వెయ్యి తక్కువ అయ్యాయని రైతును పీడించుకు తిన్నాడు. తహసీల్దార్ రాజారావు వసూళ్ల దందా, అంతా ఇంతా కాదు. తహసిల్దార్ కార్యాలయం కేంద్రంగా లంచం డిమాండ్, తన ఛాంబర్ లో రైతు నుండి ఐదు వేలు లంచం తీసుకుంటున్న వీడియో వైరల్ అవుతోంది. పాస్ బక్ లో పేరు మార్పు కోసం లంచం డిమాండ్ చేసిన తహసీల్దార్ రాజారావు రైతు వద్దు ఐదు వేలు తీసుకుంటూ ఇంతేనా అంటు రైతుతో సంభాషణ, గుంటకు వెయ్యి చొప్పున ఇవ్వాల్సిందే అంటూ పట్టు బట్టాడు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో తన కార్యాలయమే కేంద్రంగా చేసుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడు తహసిల్దార్ రాజారావు. ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలకు అందాల్సిన సేవలకు లంచం డిమాండ్ చేస్తూ తమ అవినీతి దాహాన్ని తీర్చుకుంటున్నారు. కొందరు అధికారులు అందుకు ఈ దృశ్యాలే నిదర్శనం. అశ్వాపురం మండలంలోని మల్లెల మడుగు గ్రామానికి చెందిన రైతు పాస్ బుక్ లో పేరు మార్పు కోసం ఇటీవల దరఖాస్తు చేసుకున్నారు. అందుకుగాను గత కొన్ని రోజులుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. ఈ క్రమంలోనే పేరు మార్చాలంటే పైసలు ఇవ్వాల్సిందే అంటూ తాసిల్దార్ రాజారావు డిమాండ్ చేయడంతో రైతు 5000 రూపాయలు తాసిల్దార్ కు లంచం ఇచ్చాడు.అయినా తృప్తి పడని తహసిల్దార్ రాజారావ్ ఇదేంటి ఐదు వేలేనా గుంటకు వెయ్యి చొప్పున ఇవ్వాల్సిందే ఇంకో వెయ్యి కూడా పంపించు అంటూ ఆదేశించారు. దీంతో చేసేదేమీ లేక రైతు సరే పంపిస్తా అంటూ రైతు కార్యాలయం నుండి వెళ్లిపోయాడు. ప్రజలకు ఉచితంగా అందించాల్సిన సేవలకు మండల స్థాయి అధికారే లంచం డిమాండ్ చేయడంతో ఆ రైతు తన సెల్ఫోన్లో ఈ దృశ్యాలను చిత్రీకరించారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ గా మారింది. లక్షలకు లక్షలు జీతాలు తీసుకుంటున్న ప్రభుత్వ అధికారులు బల్ల కింద చేతులు పెట్టడం మాత్రం మానడం లేదు అనేందుకు అశ్వాపురం తహసిల్దార్ రాజారావు ఘటనే ఓ ఉదాహరణ. తహసీల్దార్ వసూళ్లు దందా పై కలెక్టర్ సీరియస్ అయ్యారు. వెంటనే బదిలీ చేశారు.

## శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల శ్రీవారిని బుధవారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి కలిసి దర్శనం చేసుకున్నారు. పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి వేరువేరుగా స్వామి వారి దర్శనం అనంతరం రంగనాయకుల మండపం లో అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు. టీటీడీ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# జూబ్లీహిల్స్ బై పోల్ లో నందమూరి వారసురాలు

హైదరాబాద్, జూన్ 25, తెలుగు రాజకీయాల్లో నందమూరి కుటుంబానికి ప్రత్యేక స్థానం. ఎన్టీఆర్ వారసులుగా నందమూరి హరికృష్ణతో పాటు బాలకృష్ణ రాజకీయం చేశారు. ప్రస్తుతం నందమూరి బాలకృష్ణ హిందూపురం ఎమ్మెల్యేగా ఉన్నారు. మరోవైపు టిడిపిలో క్రియాశీలకంగా అవుతామనుకున్న తరుణంలో నందమూరి తారకరత్న మృతి చెందారు. జూనియర్ ఎన్టీఆర్ తో పాటు కళ్యాణ్ రామ్ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కానీ వారి సోదరి సుహాసిని మాత్రం యాక్టివ్ గా ఉన్నారు. తెలంగాణలో జరిగే ఉప ఎన్నికల్లో ఆమె పోటీ చేస్తారని ప్రచారం నడుస్తోంది. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యంగా మారింది. ఇప్పటికే అన్ని పార్టీలు సన్నాహాలు ప్రారంభించాయి. బిఆర్ఎస్ ఎమ్మెల్యే కావడంతో ఆ పార్టీ సెంటిమెంట్ వస్త్రాలను బయటకు తీస్తోంది. మరోవైపు కంటోన్మెంట్ తరహాలోనే ఈ సీట్లో పాగా వేయాలని కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది.అనుకోని అవకాశంగా తెలుగుదేశం పార్టీభావిస్తోంది. వాస్తవానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి గెలిచిన మాగంటి గోపీనాథ్ తెలుగుదేశం పార్టీకి చెందినవారు. టిడిపి ఎమ్మెల్యేగా గెలిచి బీఆర్ఎస్ లోకి ఫిరాయించారు. అందుకే ఉప ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి పోటీ చేస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. టిడిపికి మిత్రపక్షాలుగా ఉన్న బిజెపి, జనసేనతో తెలుగుదేశం పార్టీ చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అక్కడ అభ్యర్థిత్వంపై ఒక అంచనాకు వచ్చినట్లు ప్రచారం సాగుతోంది. ఈ స్థానానికి అక్టోబర్లో ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంది. దీనికి సంబంధించి సెప్టెంబర్లో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు.అధికార కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో ముందుంది. ఎలాగైనా ఈ స్థానాన్ని నిలబెట్టుకోవాలని చూస్తోంది. నియోజకవర్గంలో పరిస్థితుల అధ్యయనం, నిర్ణయాల కోసం పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ తో కూడిన కమిటీని సీఎం రేవంత్ ఏర్పాటు చేశారు. 2009 పునర్విభజనతో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఏర్పడింది. 2014 నుంచి వరుసగా గెలుస్తూ వచ్చారు మాగంటి గోపీనాథ్. 2014లో టిడిపి నుంచి, 2018, 2023 ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి గెలుపొందారు. ఖైరతాబాద్ నుంచి విడిపోయి జూబ్లీహిల్స్ నియోజకవర్గం గా అవతరించింది. 2009లో మాత్రం కాంగ్రెస్ పార్టీ నుంచి విష్ణువర్ధన్ రెడ్డి గెలిచారు.ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి అజారుద్దీన్, పిజిఆర్ కుమార్తె విజయా రెడ్డి, నవీన్ యాదవ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఇక్కడ ముస్లిం మైనారిటీ ఓటింగ్ కీలకం. కాంగ్రెస్ ఎంఐఎం మధ్య ఒప్పందం కుదిరితే మాత్రం ఇక్కడ సమీకరణలు మారడం ఖాయం. మరోవైపు గోపీనాథ్ కుటుంబం నుంచే బిఆర్ఎస్ అభ్యర్థి పోటీ చేసే అవకాశం ఉంది. సాధ్యం కాకుంటే మాత్రం మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డికి సీటు కేటాయించే పరిస్థితి కనిపిస్తోంది. అయితే తెలుగుదేశం పార్టీ మాత్రం మిగతా రెండు మిత్రపక్షాలతో కలిపి ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. అటు మాగంటి గోపీనాథ్ చంద్రబాబుకు కావలసిన మనిషి. అందుకే ఆయన మరణ సమయంలో లోకేష్ ప్రత్యేకంగా పరామర్శించారు వారి కుటుంబ సభ్యులను.

# రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు ::

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

## ఎరువుల సరఫరా పై కంపెనీ డీలర్లతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా,జూన్-25(ప్రజాబలం ప్రతినిధి)**రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఎరువుల సరఫరా పై కంపెనీ ప్రతినిధులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో అవసరమైన మేర స్టోరేజి అందుబాటులో ఉందని, రైతులకు అవసరమైన మేర ఎరువులను స్టోర్ చేయాలని అన్నారు. ప్రైవేట్ డీలర్లకు ఖరీఫ్ సీజన్ లో ఎంత ఎరువుల అలాట్మెంట్ ఉంది, రైతులకు ఏ మేర విక్రయం చేశారు, ప్రస్తుతం ఎంత అందుబాటులో ఉంది వంటి వివరాలను ఆరా తీశారు.ప్రతి డీలర్ నిబంధనల ప్రకారం ఆన్ లైన్ ఈపాస్ యంత్రాల ద్వారా మాత్రమే ఎరువుల విక్రయం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.బల్క్ స్టాక్ పెట్టుకొని కృత్రిమ కొరత సృష్టించడం వంటి పనులకు ఆస్కారం లేదని ఆయన స్పష్టం చేశారు.రైతులకు ఇబ్బందులు లేకుండా ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎరువుల షాపులకు ఎంత స్టాక్ ఏ సమయంలో సరఫరా చేస్తున్నారు, ప్రతి షాప్ వద్ద ప్రస్తుతం ఎంత స్టాక్ ఉంది వివరాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జలి బేగం, వివిధ ఎరువుల కంపెనీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మారకద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు ఎక్సైజ్ ఎస్సై




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జూన్ 25 :** బుధవారం రోజున మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగే దుష్పరి మానాల గురించి వాటి నిర్మూలనకై అవగాహన కార్యక్రమాన్ని ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎస్సై %శ్రీ%. లింగయ్య గౌడ్ వారి ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ అండ్ ఇంటర్ కాలేజ్ బండారుపల్లి లో నిర్వహించడం జరిగింది. మారకద్రవ్యాలు నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రగ్స్, గంజాయి, ఓపియం మొదలైన మాదకద్రవ్యాలను వినియోగించిన, సరపర చేసిన నిలువ చేసిన వారిపై %NDPS Act% ప్రకారం కేసులు నమోదు చేస్తున్నట్లు ఎస్సై గారు తెలిపారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు కాకుండా చదువుపై శ్రద్ధ పెట్టాలని మరియు మీ తోటి విద్యార్థులు ఎవరైనా గంజాయి , డ్రగ్స్ తీసుకోవడం చూసిన అధికారులకు ఫిర్యాదు చేయాలని మత్తు పదార్థాలు తీసుకునేవారు ఒంటరిగా ఉండటం, కళ్ళు ఎర్రబడటం, చేతులకు సిరంజి గుర్తులు కలిగి ఉండుట లక్షణాలను గమనించిన అధికారులకు సమాచారం అందించగలరని ఎస్ఐ గారు చెప్పారు.



సమాజంలో జరిగే అనేక నేరాలు డ్రగ్స్, గంజాయి తీసుకోవడం వల్ల జరుగుతున్నాయని నేరం నివారణలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని కోరారు. మీ ఉన్నతమైన భవిష్యత్తు ను మత్తు పదార్థాల వలన నాశనం చేసుకోరాదు అని ఎస్ఐ గారు విద్యార్థులకు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై టి లింగయ్య గౌడ్ %Model School% ప్రిన్సిపాల్ %S.Devaki% , లెక్చరులు, విద్యార్థులు మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# 29వ తేదీన కోడెల పంపిణీ కార్యక్రమం.

## అర్హులైన రైతులు సంబంధిత పత్రాలతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి.

## ఆలయ ఇన్చార్జి ఈవో రాధాబాయి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ఈనెల 29వ తేదీన వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇన్చార్జ్ ఈవో రాధాబాయి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ గోశాలలోని 250 కోడెలను ఆదివారం ఉదయం పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైతులు అర్హులని స్పష్టం చేశారు. కోడెల కోసం అర్హత కలిగిన రైతులు జిల్లా వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులు పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు మొదలు సంబంధిత ధ్రువపత్రాలతో జిల్లా వెబ్సైట్లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. కోడెలు పంపిణీ చేసే రోజున రైతులు ఆన్లైన్లో నమోదు చేసిన ఆ సర్టిఫికెట్ల పత్రాలు వెంట తీసుకురావాలని తెలిపారు. అర్హులైన రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు. జియో ట్యాగింగ్ ఉన్న కోడెలు, వెబ్సైట్లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని స్పష్టం చేశారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా, పక్కాగా చూసుకోవాలని సూచించారు.

# మహిళలు అభివృద్ధి సాధించేందుకే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు

## వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు అభివృద్ధికి ముందుకు సాగాలి

## మహిళా సాధికారితే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది



**దామెర మండల ప్రతినిధి హనుమకొండ జిల్లా (ప్రజాబలం) జూన్ 25:** దామెర మండలం ల్యాదల్ల లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పరకాల స్కిల్ డెవలప్మెంట్, మినీ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ ఫర్ వుమెన్ ప్రాంగణంలో ఓరియంటేషన్ ప్రోగ్రాంలో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి , జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వి-హబ్ సీఈవో సీతా, ఇతర అధికారులు పరకాల నియోజకవర్గానికి చెందిన మహిళలు ఆర్థికంగా అభివృద్ధిని సాధించేందుకు పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ ను దృఢ సంకల్పంతో ఏర్పాటు చేస్తున్నామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు అన్నారు.

బుధవారం హనుమకొండ జిల్లా దామెర మండలం ల్యాదెల్లల్లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ లో పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమం ( ఓరియంటేషన్ ప్రోగ్రాం )ను సెర్ప్, వి-హబ్, డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో నిర్వహించారు. అంతకుముందు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆవరణలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ఇతర అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు మొక్కలు నాటారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు...మాట్లాడుతూ ప్రతి ఇంటిలోఒక మహిళ ప్రాథమికంగా చిన్న పారిశ్రామికవేత్తగా అంచెలంచలుగా ఎదగడానికి ఇది ఒక పునాది అని పేర్కొన్నారు. ఆలోచన, ఉత్సాహం ఉంటే సరిపోదని దానికి ఎంతోమంది సహకారం అవసరమని అన్నారు. ఒకరోజు పేపర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను పారిశ్రామిక వేత్తలుగా, కోటీశ్వరులను చేయాలనే వివరాలతో కూడిన వార్తను తాను చదివిన తర్వాత పరకాల నియోజకవర్గంలోని మహిళలను ఆర్థికంగా ఎదిగే విధంగా తోడ్పాటు అందించాలని బలమైన సంకల్పం తనలో కలిగిందన్నారు. ఇదే విషయాన్ని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా అండగా నిలిచారని పేర్కొన్నారు. దీనిలో భాగంగానే జిల్లా కలెక్టర్, డిఆర్డిఏ, వి-హబ్ అధికారులతో పలుమార్లు సుదీర్ఘంగా చర్చించి పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మ్యానుఫ్యాక్చరింగ్ తో పాటు మహిళా డెయిరీ,ఏర్పాటుకు కార్యరూపం తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, డిఆర్డిఏ, వీ హబ్ అధికారులు తాను ఊహించిన దానికంటే ఎక్కువగా పనిచేశారని, అందుకు వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలనే ఆలోచన తనదని, దాన్ని కార్యరూపం దాల్చేలా చేసింది జిల్లా కలెక్టర్, డిఆర్డిఓ, ఇతర అధికారుల కృషి, సహకారంతోనే సాధ్యమవుతుందన్నారు. మహిళా శక్తిని తట్టుకునే



శక్తి ఈ ప్రపంచంలో దేనికి లేదని, సాధ్యము కాదు అని అన్నారు. ఒక ఇంట్లో మహిళ ఆలోచనా విధానంతోనే ఆ కుటుంబంలోని భవిష్యత్ తరాలు బాగుంటాయని పేర్కొన్నారు. అందుకే మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు ఆలోచన చేసి ముందుకు సాగాలని అన్నారు. తాను తొలిసారిగా 1994లో ఎమ్మెల్యేగా ఎన్నికై వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు పేర్కొన్నారు. 1999లోను దేశంలో మరెక్కడా లేని విధంగా పాకాల మహిళా బ్యాంకును ఏర్పాటు చేశామని, ఇప్పుడు దాని మూలధనం రూ. ఐదు కోట్ల టర్నోవర్ తో విజయవంతంగా ముందుకు సాగుతుందన్నారు. ఆనాడే ప్రతి మండలంలో మహిళా సమైక్య భవనాలను నిర్మించామన్నారు. పాకాల మహిళా బ్యాంక్ నేటికి విజయవంతంగా సాగుతుందంటే మహిళల క్రమశిక్షణ, అంకితభావమేనని అన్నారు. పరకాల నియోజకవర్గానికి చెందిన మహిళలు ఆర్థిక పురోభివృద్ధిని సాధించేందుకు స్కిల్ డెవలప్మెంట్, డెయిరీ, స్టిచ్చింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి అన్ని సౌకర్యాలు అందించడానికి తనతో పాటు అధికారులు ఉన్నారని, ఇక మీరే అభివృద్ధి చెందాలని మహిళలను ఉద్దేశించి అన్నారు. మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ లో తయారయ్యే వస్తువులు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి కూడా వి-హబ్ తోడ్పాటునందిస్తుంద న్నారు. పరకాల నియోజకవర్గంలోని మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కలెక్టర్, అధికారుల సహకారంతో దేశంలోనే పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ కు ప్రత్యేక గుర్తింపు పొందే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. దీనికి మహిళల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళా డెయిరీ ని వచ్చే నెలలో ప్రారంభించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మహిళలు సాధికారతను సాధించాలని అన్నారు. మహిళలు అత్యున్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల అభివృద్ధికి విహబ్ ను ఏర్పాటు చేసిందన్నారు. వి హబ్ ద్వారా మహిళలు చేసే బిజినెస్ ను ప్రోత్సహించాలి, మార్గ నిర్దేశం, మార్కెటింగ్ చేయడానికి, నిధులు సమకూర్చడం చేస్తుందన్నారు. వి హబ్ వివిధ కార్యక్రమాలను చాలా విజయవంతంగా నిర్వహిస్తుందన్నారు. ఖమ్మం లో తాను పనిచేసినప్పుడు వి హబ్ భాగస్వామ్యం తో మహిళా ఫెడరేషన్ ద్వారా మిర్చి కొనుగోలు చేసి సంవత్సరానికి రెండు కోట్ల రూపాయలు ఆ మహిళా సంఘాలకు వచ్చాయన్నారు. మహిళలు ఏదైనా చేయాలనుకుంటే లిమిట్స్ లేవన్నారు. మహిళలు ఏదైనా చేయడానికి ముందుకు వచ్చినట్లయితే శిక్షణ ఇవ్వడానికి, తప్పకుండా ప్రోత్సహిస్తామని చెప్పారు. ప్రపంచ కుబేరులలో టాప్ 5 లో ఉన్న వారెన్ బఫెట్ ను ఒకరు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మహిళా సాధికారత ఆ రోజుల్లో ఉంటే తాను ఈ స్థాయికి వచ్చేవాడిని కానని అన్నారట. దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు మహిళా సాధికారతకు ఎంత ప్రాముఖ్యత ఉందని అన్నారు. మహిళా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కు పేరొందిన శిక్షణ సంస్థలను వచ్చేటట్లు ఎమ్మెల్యే కృషి చేశారని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వీ హబ్ సీఈవో సీత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా వ్యాపారవేత్తలకు ఆర్థిక బలాన్ని వీ హబ్ అందించి ప్రోత్సహిస్తుందన్నారు. మహిళలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా తమ వంతు భాగస్వామ్యాన్ని అందిస్తామన్నారు. లాదేళ్లలో ఏర్పాటు చేస్తున్న పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ జాతీయస్థాయిలో రోల్ మోడల్ గా నిలవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను మాట్లాడుతూ పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్, మహిళా డెయిరీ ఏర్పాటు గురించిన వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, దామెర తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, వీహబ్ ప్రతినిధులు, పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ మిషన్

**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ 25 (ప్రజాబలం ప్రతినిధి)**స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణలో భాగంగా ఎంపీడీవోఎస్ , ఎంపీఓఎస్ , ఏపిఓఎస్ , ఏపీఎమ్మెస్ , పీస్, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025 జాతీయస్థాయి అవార్డులకు సంబంధించి గూగుల్ మీట్ విసి నిర్వహించడం జరిగింది ఇందులో కేంద్ర స్థాయి బృందాలు గ్రామాలను సందర్శించి గ్రామాలలో ఓడిఎఫ్ ప్లస్ లో భాగంగా అభివృద్ధి చేసిన పనులను ప్రత్యక్షంగా పరిశీలించి మార్పులు ఇవ్వడం జరుగుతుంది ప్రత్యక్ష పరిశీలనకు 120 మార్కులు సర్వీస్ లెవెల్ ప్రోగ్రెస్ 240 మార్కులు మొబైల్ యాప్ ద్వారా సిటిజన్ ఫీడ్బ్యాక్ 100 మార్కులు డైరెక్ట్ అబ్జర్వేషన్ 540 మార్కులు మొత్తము 1000 మార్కులు ఉంటావని తెలపడం జరిగింది మరియు స్వచ్ఛ సర్వేక్షన్ టీం వచ్చినప్పుడు గ్రామాలలో పరిశీలించే అంశాల గురించి తెలియజేయడం జరిగింది ఓడిఎఫ్ ప్లేస్ లో భాగంగా గ్రామాలలో గమనించే అంశాలు అందరికీ టాయిలెట్లు ఉండాలి మరియు వాడకంలో ఉండాలి తడి చెత్త పొడి చెత్తను ఇంటి వద్దనే వేరుచేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ కు ఇవ్వడం గృహాల నుండి సేకరించిన తడి పొడి చెత్తను కంపోస్ట్ పిట్ల వద్ద మరల వేరుచేసి తడి చెత్త ద్వారా సేంద్రియ ఎరువు వర్మీ కంపోస్ట్ తయారు చేయడం పొడి చెత్తను స్క్రాప్ డీలర్లకు అమ్మడం మురికి నీటి నిర్వహణలో లో భాగంగా ఇంటింటికి ఇంకుడు గుంతల నిర్మాణము మరియు మురుగు నీటిని డ్రైనేజ్ కు తరలించినప్పుడు డ్రైనేజీ చివర డ్రైనేజ్ ఎండింగ్ పాయింట్ సోక్ పిట్ లు నిర్మించడం మరియు ప్లాస్టిక్ ఇతర వస్తువులను స్క్రాప్ డీలర్లకు అమ్మడం లేదా ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్కు తరలించడం అంతేకాకుండా గ్రామాల్లో నిండిన సెప్టిక్ ట్యాంక్ లోని మల బురదను ఫెకల్ స్లడ్జ్ మేనేజ్మెంట్ ప్లాంట్ నకు పంపించడం, గ్రామాన్ని చెత్త లేకుండా పరిశుభ్ర గ్రామంగా ఉండే విధంగా చేయాలి . జిల్లా స్థాయిలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్, గోబర్ధన్ ప్లాంట్లను సందర్శించడం మొదలగు అంశాలపై స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ ఫీల్డ్ వెరిఫికేషన్ జరుగుతుందని తెలియజేయడం జరిగిందిఇట్టి కార్యక్రమంలో జడ్పీ సీఈఓ వినోద్ , డి ఆర్ డి ఓ శేషాద్రి ,డిపిఓ షర్ఫుద్దీన్ ,డిఎల్పిఓ నరేష్ , స్వచ్ఛభారత్ మిషన్ బృందం సురేష్ కన్సల్టెంట్ బి ప్రేమ్ ఎమ్ ఐ ఎస్ కన్సల్టెంట్ పాల్గొన్నారు.



## విద్యా రంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి

## రాష్ట్ర కార్మిక,భూగర్భ గనుల శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 25 :** రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక, భూగర్భ గనుల శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి అన్నారు.బుధవారం జిల్లాలోని భీమారం మండలంలో కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో అదనపు వసతిగృహ గదులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ విద్యా రంగ బలోపేతం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని,విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించడం జరిగిందని తెలిపారు.అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, విద్యుత్,మూత్రశాలలు, ప్రహారీగోడ ఇతర అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు.ఇందులో భాగంగా కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో 66 లక్షల రూపాయల సమగ్ర శిక్ష నిధులతో అదనపు వసతిగృహ గదులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలలో నిలువాలని ఆకాంక్షించారు.అనంతరం మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు పట్టాలు పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ లతో కలిసి హాజరై లబ్దిదారులకు పట్టాలు అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను నిజం చేసి అర్హులైన పేదలకు గూడు కల్పించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తూ అర్హులైన లబ్దిదారులకు ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు.నిరుపేదలకు ఆశ్రయం కల్పిస్తూ స్థిర నివాస హక్కును అందిస్తుందని,రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 3 వేల 500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు.స్వంత ఇంటి స్థలం కలిగి ఉండి అర్హత గల లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద ఆర్థిక సహాయం అందిస్తుందని, ఇంటి నిర్మాణానికి ఉచితంగా ఇసుకను సరఫరా చేస్తుందని, లబ్దిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకొని పథకం లబ్ది పొందాలని తెలిపారు. మండలంలోని 10 గ్రామపంచాయతీలకు చెందిన 345 మంది లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు రైతు శ్రేయస్సుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతుభరోసా నిధులను అర్హులైన రైతుల ఖాతాలలో జమ చేయడంతో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని, వానాకాలం పంట సాగు ప్రారంభానికి ముందే పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం ఉపాధ్యాయులు,ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీ. ఎస్. గారి చేతుల మీదుగా NSPC 2025 పోస్టర్ ఆవిష్కరణ.

## జూలై 1 నుంచి విద్యార్థుల కోసం పర్యావరణ క్విజ్ పోటీకి నమోదు ప్రారంభం..



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జూన్ 25:** ములుగు జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ 2025 పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. "వాతావరణ మార్పుల పర్యవసానాల నుండి రక్షణకు విద్యార్థులలో పర్యావరణ నైపుణ్యాలు, జీవనశైలిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. మొక్కలు నాటటం, నీటి సంరక్షణ, వ్యర్థాల వేరుచేసే అలవాట్లను విద్యార్థులలో అలవరచాల్సిన అవసరం ఉంది," అని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేషనల్ గ్రీన్ కార్ప్స్ తయారుచేసిన పోస్టర్ ని విడుదల చేసి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా లోని అన్ని విద్యా సంస్థలు ఈ పోటీలో పాల్గొన వలసిందిగా పిలుపునిచ్చారు.

HARIT - The Way of Life అనే థీమ్‌పై దేశవ్యాప్తంగా %చీూాజ% పోటీని పర్యావరణ సంరక్షణ గతివిధి (%ూూ+%) నిర్వహిస్తోంది. ఈ పోటీకి జూలై 1 నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంటుంది. ఈ పోటీకి కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వ శాఖల సహాయ సహకారం ఉంది. ఫలితాలు ఆగస్టు 30న ప్రకటించబడతాయి.

1వ తరగతి నుండి పరిశోధన విద్యార్థుల వరకు ఐదు విభాగాలలో పోటీ నిర్వహించబడుతుంది. EcoMitram App ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలి. హిందీ, ఇంగ్లీష్, మరిన్ని భాషలలో క్విజ్ లభ్యం. రిజిస్ట్రేషన్ ఫీజు లేదు ు మొక్క నాటుతున్న, నీరు సేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న సెల్ఫీ అప్లోడ్ చేయాల్సి ఉంటుంది.

గత సంవత్సరాలలో లక్షలాది మంది విద్యార్థులు పాల్గొన్న %చీూాజ% పోటీలో ఈ ఏడాది మరింత విస్తృతమైన విద్యార్థుల బాగస్వామ్యం ఆశిస్తున్నారు. అన్ని విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులూ విద్యార్థులను ప్రోత్సహించాలి అని కోరారు. ఈ పోటీలో ఈసారి మరింతవిశాలమైన భాగస్వామ్యాన్ని ఆశిస్తున్నారు. పోటీ ఐదు విభాగాల్లో నిర్వహించబడుతుంది: 1వ తరగతి నుండి 5వ తరగతి, 6వ తరగతి నుండి 8వ తరగతి, 9వ తరగతి నుండి 12వ తరగతి, డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు ఇంతే కాక ఇతరులు / సామాన్య పౌరులు కూడా పాల్గొనవచ్చు. పోటీలో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి %జు%-సర్టిఫికెట్ లభిస్తుంది. విద్యా సంస్థలకూ ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడుతుంది.

ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, క్వాలిటీ కోఆర్డినేటర్ కాటం మల్లారెడ్డి, కలెక్టర్ ఆఫీస్ పాలనాధికారి అల్లం రాజ్ కుమార్, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ తులా రవి తదితరులు పాల్గొన్నారు.

వివరాలకు జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ గారిని 9912342270 నందు సంప్రదించగలరు మరియు %https://e comitram. app/nspc% లు సందర్శించగలరు.

# రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 25 :** రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి.ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్లతో కలిసి పోలీసు, రవాణా,రోడ్లు-భవనాలు, పంచాయతీరాజ్,జాతీయ రహదారుల సంస్థ అధికారులు,ఆర్.టి.సి. అధికారులు,మున్సిపల్ కమీషనర్లు,రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రహదారులపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలు(బ్లాక్ స్పాట్) లను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. జాతీయ రహదారి 363లో బ్రేక్ డౌన్ వాహనాలను హైవే మొబైల్ వాహనాల ద్వారా క్లియర్ చేయాలని,రహదారుల మధ్యలో విద్యుత్ స్తంభాలను అవసరం మేరకు తొలగించాలని తెలిపారు.పట్టణంలోని వైన్షాపుల వద్ద పార్కింగ్ సౌకర్యం కల్పించి రహదారి వినియోగదారులకు అసౌకర్యాన్ని నివారించాలని,మిషన్ భగీరథ అధికారులు పైప్లైన్ మరమ్మత్తుల సమయంలో ముందస్తు సమాచారం అందించాలని,రహదారులపై కేజ్ వీల్స్ వినియోగాన్ని నిర్మూలించే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మున్సిపల్ కమీషనర్లు తమ పరిధిలో కూరగాయల మార్కెట్ కోసం వెంటనే స్థలాన్ని గుర్తించాలని, రహదారులు,కూడళ్ళ వద్ద కూరగాయల విక్రయాన్ని నివారించి ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రహదారులపై పశువుల వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు రహదారులపై అడ్డంకులు కలిగించే పశువుల యజమానులకు జరిమానా విధించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం,రోడ్డు భద్రతా నిబంధనలు ఉల్లంఘించడంపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.భవనాలలో సెల్లార్ను పార్కింగ్ కోసం మాత్రమే వినియోగించాలని తెలిపారు.జాతీయ రహదారి 63కి ఇరువైపులా షోల్డర్లు,వంతెనలు, కల్వర్టులకు పెయింటింగ్, క్రాస్-డ్రైనేజ్ వ్యవస్థ, నాలుగు వరుసల కాన్ఫిగరేషన్ నవీకరణ అంశాలపై పర్యవేక్షించాలని, ఆప్టికల్ ఫైబర్ కేబుల్ అధికారులు ముందస్తు అనుమతి లేకుండా రహదారులపై ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించకూడదని తెలిపారు.జిల్లాలోని 4 నిర్దిష్ట ప్రదేశాలలో ఫుట్ఓవర్ వంతెనలు నిర్మించాలని, మంచిర్యాల పట్టణం,నస్పూర్,క్యాతనపల్లి మున్సిపాలిటీ వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.మూలమలుపులు, వేగనిరోధకాలు,వేగ పరిమితి,యుటర్న్,ఇతర సూచికలను ఏర్పాటు చేసి వాహనదారుల రక్షణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.రహదారుల మరమ్మత్తులు జరిగే ప్రాంతాలలో సూచిక బోర్డుల ఏర్పాటు,ప్రమాదాల నియంత్రణలో భాగంగా విస్తృతస్థాయి తనిఖీలు చేపట్టాలని,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు,ఇతర వాహనచోదకులు సీట్బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి వాహనాల వేగ నియంత్రణ, సూచిక బోర్డులు, రేడియమ్స్,లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని,ఈ క్రమంలో అవసరమైన అటవీ అనుమతులు పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్,జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్,ఆబ్కారీ, రోడ్లు-భవనాలు,జాతీయ రహదారుల సంస్థ అధికారులు,మున్సిపల్ కమీషనర్లు,పోలీసు శాఖల అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి,డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

## లక్షెటిపేట ఎస్సై గోపతి సురేష్




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూన్ 25 :** గంజాయి,డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని లక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్ అన్నారు. పట్టణంలోని రాఘవేంద్ర కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థులచే పట్టణంలో డ్రగ్స్ వలన కలిగే అనర్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఒకసారి డ్రగ్స్,గంజాయికి అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని, వాటిని అంతం చేసేందుకు పోలీస్ శాఖ,ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం,జరుగుతుందని,ఎవరైనా వాడిన, విక్రయించినట్లు తెలిసిన వెంటనే పోలీస్ లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఫ్లకార్డులతో పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈర్యాలీ ఉత్కూర్ చౌరస్తా నుండి గాంధీ చౌక్ మీదుగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనిల్,అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ అకడమిక్ శిల్ప,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజ్, టీచింగ్ హాస్పిటల్ లో సౌకర్యాలను పరిశీలించినఎండి

## టిజిఎంఎస్ఐడిసి జి. ఫణిందర్ రెడ్డి, ఐ ఏ ఎస్



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా బలం) జూన్ 25 :** బుదవారం ప్రభుత్వ వైద్య కళాశాలలో తనిఖీలలో భాగంగా స్థానిక ప్రభుత్వ మెడికల్ కాలేజీ, ఆస్పత్రిని రాష్ట్రం నుండి విచ్చేసిన పరిశీలక బృందం ఎండి టిజిఎంఎస్ఐడిసి జి. ఫణిందర్ రెడ్డి, ఐ ఏ ఎస్, డాక్టర్ రాజారావు ప్రిన్సిపాల్ ఉస్మానియా మెడికల్ కాలేజ్ , మెంబర్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వరంగల్, TG MS IDC ఇంజనీర్, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ తో కలసి సౌకర్యాల గురించి సేవలను పరిశీలించారు.

ఈ యొక్క పరిశీలక బృందం వైద్య కళాశాలలో NMC నిబంధన సంబంధించి అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా విషయాలపై క్షుణ్ణంగా తనిఖీ చేశారు.



ఈ సందర్భంగా కళాశాలలోని బయోక్ కెమిస్ట్రీ , డిమాన్స్ట్రేషన్ రూమ్, ఫిజియాలజీ ,ఫిజియాలజీ ల్యాబ్, హిస్టాలజీ ల్యాబ్ , డిస్సెక్షన్ హాల్, మ్యూజియం, ఎంబ్లెమింగ్ రూమ్, ఇస్టో పేతాలజీ ల్యాబ్, గర్ల్స్ బాయ్స్ హాస్టల్స్ ,లెక్చర్ హాల్ వన్ ,లెక్చర్ హాల్ టు , లైబ్రరీ మొదలగు అన్ని డిపార్ట్మెంట్లను ప్రత్యేకంగా పరిశీలించి వాటికి సంబంధించి వివరాలను ప్రిన్సిపల్ Dr మోహన లాల్, వైస్ ప్రిన్సిపల్ %ణతీ% లక్పతి అన్ని రంగాల వివరాలను తెలిపారు.

వైద్య కళాశాలలో లేని సౌకర్యాలను గురించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని, NMC నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఆదేశించారు.

ఆస్పత్రిలో సేవల గురించి ఆరా తీశారు. జనరల్ ఆస్పత్రిలోని అన్ని Op ,IP, ప్రసవ సేవలను, ల్యాబ్లను, పిల్లల వార్డు పురుషుల మరియు స్త్రీల సాధారణ వార్డులను, క్యాజువాలిటీని, ఆపరేషన్ థియేటర్లను వివిధ స్పెషలిస్టుల సేవలను మరియు విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి %చీవీజ% నిబంధనలను అనుసరించి లేని సౌకర్యాల కోసం గాను ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు.

## ఎల్లారెడ్డిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది సమీక్ష సమావేశం.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట, ( ప్రజాబలం ),** తేదీ25-06-2025 బుధవారం రోజున ఎల్లారెడ్డిపేట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సిబ్బందికి, బొప్పాపూర్ ఆరోగ్య ఉప కేంద్రం యందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత వైద్య సిబ్బందికి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి, కేంద్ర ఆరోగ్య పథకాలపై దిశా నిర్దేశం చేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్ కుమార్, డి ఐ ఓ డాక్టర్ సరియా అంజు, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మరియు సిహెచ్ఓ బాలచంద్రం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# యువత - మత్తు కోరల్లో చిక్కుకున్న భవిష్యత్తు: గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తున్న విషవలయం




నేటి యువత దేశానికి, రాష్ట్రానికి వెన్నెముక. రేపటి పౌరులుగా, నాయకులుగా, ఆవిష్కర్తలుగా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత వారిపై ఉంది. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో యువతలో చాలామంది మద్యపానం, ధూమపానం, గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు బానిసలై వారి బంగారు భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్న దృశ్యం కలవరపెడుతోంది. ఇది కేవలం వారి వ్యక్తిగత జీవితాలకే పరిమితం కాకుండా, సమాజంపై, దేశ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ వ్యసన విషవలయం పట్టణాల నుంచే కాకుండా, ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలకు కూడా వేగంగా విస్తరిస్తోంది.

మద్యం, సిగరెట్లు, గంజాయి వంటి మత్తు పదార్థాలు కేవలం శారీరక ఆరోగ్యాన్నే కాక, మానసిక ఆరోగ్యాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీస్తాయి. దీర్ఘకాలిక కాలేయ వ్యాధులు, గుండె సమస్యలు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు ఒక వైపు , మెదడుపై దుష్ప్రభావం చూపడం వల్ల నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం కోల్పోవడం, భావోద్వేగ నియంత్రణ లోపించడం, జ్ఞాపకశక్తి క్షీణించడం, చదువుపై దృష్టి పెట్టలేకపోవడం వంటి మానసిక సమస్యలు మరో వైపు వారి జీవితాలను అల్లకల్లోలం చేస్తున్నాయి. క్రమంగా, ఈ వ్యసనాలు వారిని నేరాల వైపు, ఆర్థిక సమస్యల వైపు, సామాజిక విచ్ఛిన్నం వైపు నెట్టివేస్తున్నాయి. కుటుంబాలకు భారంగా మారడమే కాకుండా, సమాజంలో శాంతి భద్రతలకు కూడా విఘాతం కలిగిస్తున్నాయి.

ఈ వ్యసనాలకు యువత బానిసలు కావడానికి అనేక కారణాలున్నాయి. వాటిలో ప్రధానమైనవి : గ్రామాల్లో కూడా బెల్ట్ షాపుల రూపంలో మద్యం విచ్చలవిడిగా లభించడం, కిరాణా దుకాణాలు, పాన్ షాపుల్లో ఎలాంటి వయసు పరిమితి లేకుండా సిగరెట్లు, గుట్కా వంటివి దొరకడం ఈ సమస్యకు ప్రధాన కారణం. అధికారుల పర్యవేక్షణ లోపించడం, చట్టాలను పటిష్టంగా అమలు చేయకపోవడం దీనికి ఆజ్యం పోస్తున్నాయి.

పోటీ ప్రపంచంలో చదువు, ఉద్యోగ అవకాశాల కోసం పడే ఒత్తిడిని తట్టుకోలేక కొందరు యువత మత్తుకు బానిసలవుతున్నారు. సరైన ఉద్యోగాలు లేక నిరాశకు లోనవడం కూడా వారిని చెడు వ్యసనాలకు పురికొల్పుతోంది. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల తగిన శ్రద్ధ చూపకపోవడం, వారిని పర్యవేక్షించకపోవడం, స్నేహపూర్వకంగా ఉండకపోవడం వల్ల యువత బయట తప్పు ద్రోవ పడుతున్నారు. పాఠశాలలు, కళాశాలల్లో వ్యసనాల గురించి సరైన అవగాహన కల్పించకపోవడం కూడా ఈ సమస్య తీవ్రతను పెంచుతోంది.

తోటి స్నేహితుల ప్రభావం, సినిమాల్లో మత్తు పదార్థాల వాడకాన్ని ఆకర్షణీయంగా చూపించడం యువతను చెడు మార్గంలోకి లాగుతున్నాయి. అవే జీవితానికి ఆనందాన్నిస్తాయనే భ్రమలో పడి వారు తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు.

ఉమ్మడి కుటుంబ వ్యవస్థలు కనుమరుగవడం, వ్యక్తిగత స్వేచ్ఛకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వంటి సామాజిక మార్పులు కూడా యువతపై పర్యవేక్షణ తగ్గించి, వ్యసనాల వైపు మొగ్గు చూపేలా చేస్తున్నాయి.

ఎన్సీబీ శ్రీ దీబతీఘుబ%) గణాంకాల ప్రకారం, దేశవ్యాప్తంగా దాదాపు 14 కోట్ల మంది డ్రగ్స్ వినియోగదారులు ఉన్నారని తెలుస్తోంది. దేశవ్యాప్తంగా మత్తు బారినపడిన వ్యసనపరుల్లో 80% మంది 35 ఏళ్ల లోపు వారేనని ఒక నివేదిక (ప్రపంచ మాదకద్రవ్య నివేదిక) ధృవీకరిస్తోంది.

మాదక ద్రవ్యాలను వినియోగించే ప్రతి ఐదుగురిలో ఒకరు 21 సంవత్సరాలలోపు వారేనని ఒక సమాచారం చెబుతోంది.

భారతదేశంలో ఎక్కువగా 18 నుంచి 30 ఏళ్ల మధ్య ఉన్న యువతే డ్రగ్స్ కు దాసోహం అవుతున్నారని, మరియు 25 నుంచి 35 ఏళ్ల వారే అధికమని గణాంకాలు తెలియజేస్తున్నాయి.

గత ఏడాది కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు సమర్పించిన నివేదిక ప్రకారం, దాదాపు 1 కోటి 58 లక్షల మంది మైనర్లు మత్తు పదార్థాలకు అలవాటు పడినట్లు వెల్లడైంది.

పంజాబ్ రాష్ట్రంలో 70% కంటే ఎక్కువ యువత మాదకద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వమే ఉన్నత న్యాయస్థానానికి నివేదించింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదక ద్రవ్యాల వినియోగం అత్యంత ప్రమాదకర స్థాయిలో పెరుగుతోందని, పదేళ్ల ప్రాయం నుంచే కొందరు బాలలు వీటికి అలవాటు పడుతున్నారని, ఏకంగా 3.17 లక్షల మంది బాలలు ఈ మత్తు వలలో చిక్కుకున్నారని ఒక సర్వే తెలిపింది. రాష్ట్రంలో 20.19 లక్షల మంది మాదకద్రవ్యాల వ్యసనపరులు ఉండగా, వారిలో 15.70% మంది బాలలే ఉండటం ఆందోళన కలిగిస్తోంది.

మాదకద్రవ్యాల సమస్య జాతీయంగానే కాకుండా, తెలంగాణలోనూ ఆందోళనకరంగా ఉంది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (%చీజ=దీ%) నివేదికల ప్రకారం, రాష్ట్రంలో మాదకద్రవ్యాల కేసుల సంఖ్య 2019లో 464 ఉండగా, 2021 నాటికి 1346కు గణనీయంగా పెరిగింది. తాజా నివేదికల ప్రకారం, తెలంగాణలో సుమారు 29 లక్షల మంది డ్రగ్స్ వినియోగదారులు ఉన్నారని అంచనా. వీరిలో 15 లక్షలకు పైగా గంజాయి, ఓపియాయిడ్లు వంటివి వాడుతున్నారు. ముఖ్యంగా యువత ఈ వ్యసనాలకు ఎక్కువగా బానిసల వుతున్నారు. ఒక నివేదిక ప్రకారం, హైదరా బాద్‌లో యువత మరియు కౌమారదశలో ఉన్నవారి లో మాదకద్రవ్యాల వ్యసనం "ఎపిడెమిక్ " స్థాయికి చేరుకుంది. ఈ గణాంకాలు సమస్య తీవ్రతను, దీనికి తక్షణమే పరిష్కారాలు అవసరాన్ని స్పష్టం చేస్తున్నాయి.

మద్యపానం (ఆల్కహాల్) తర్వాత గంజాయి, హెరాయిన్ మరియు నల్లమందు వంటివి ఎక్కువగా వినియోగిస్తున్నట్లు %ఖచీూణజ% నివేదికలు సూచిస్తున్నాయి.

ఈ ప్రమాదకరమైన ధోరణిని నివారించడానికి ప్రభుత్వాలు, కుటుంబాలు, విద్యాసంస్థలు, పౌర సమాజం సమష్టిగా, సమగ్రంగా కృషి చేయాలి. ప్రభుత్వం మత్తు పదార్థాల విక్రయంపై కఠినమైన నియంత్రణలు విధించాలి. బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధించి, అక్రమ విక్రయాలను అరికట్టాలి. డ్రగ్స్ సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అదనపు పోలీసు బలగాలను నియమించి, నిఘాను పటిష్టం చేయాలి.

పట్టణ, గ్రామీణ యువతలో అవగాహన కల్పించడానికి పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి. పాఠశాలలు, కళాశాలల్లో మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రత్యేక తరగతులు, సెమినార్లు, వర్క్ షాప్‌లు నిర్వహించడం, కౌన్సిలింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం అవశ్యం. సామాజిక మాధ్యమాల ద్వారా కూడా విస్తృత ప్రచారం చేయాలి. తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పి, వారి సమస్య లను ఆలకించాలి. వారికి సరైన మార్గదర్శకత్వం అందిస్తూ, మంచి అలవాట్లను ప్రోత్సహించాలి. పిల్లల ప్రవర్తనలో ఏవైనా మార్పులు గమనిస్తే వెంటనే స్పందించి, తగిన సహాయం అందించాలి.

పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు వ్యసన విముక్తి కేంద్రాలను ఏర్పాటు చేసి, బానిసలైన వారికి పునరావాసం కల్పించాలి. కౌన్సిలింగ్, థెరపీల ద్వారా వారిని సాధారణ జీవితంలోకి తీసుకురావాలి.

ప్రత్యామ్నాయాల కల్పన: యువతకు క్రీడలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వృత్తి విద్యా కోర్సుల్లో పాల్గొనే అవకాశాలను కల్పించడం ద్వారా వారి శక్తిని నిర్మాణాత్మక మార్గాల్లోకి మళ్లించవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో యువ కేంద్రాలను ఏర్పాటు చేసి, వారికి నైపుణ్య శిక్షణ అందించి, ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచాలి. యువత మన దేశ భవిష్యత్తు వారిని మత్తు కోరల నుండి రక్షించడం మనందరి సామాజిక బాధ్యత. సమిష్టి కృషితోనే ఈ మహమ్మారిని అరికట్టి, ఆరోగ్యవంతమైన, అభివృద్ధి చెందిన సమాజాన్ని నిర్మించగలము లేదంటే, మన భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడటం ఖాయం. భవిష్యత్ తరాలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనందరి పైనా ఉంది.

మాదక ద్రవ్యాల నియంత్రణలో ప్రభుత్వ ప్రయత్నాలు: ఆశించిన ఫలితాల కోసం సమష్టి కృషి అవసరం

ఈ సమస్య తీవ్రతను గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై నియంత్రణకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే, క్షేత్ర స్థాయిలో ఇంకా అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి.

కేంద్ర ప్రభుత్వం నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (%చీజదీ%) ద్వారా మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, ఉత్పత్తిని అరికట్టడానికి నిఘా పెంచింది. సరిహద్దుల్లో, పోర్టులలో తనిఖీలను పటిష్టం చేస్తూ, అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నెట్‌వర్క్‌లను ఛేదించడానికి ఇతర దేశాలతో సమన్వయం చేసుకుంటోంది. నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (%చీణూూ%) చట్టం, 1985 ను పటిష్టంగా అమలు చేస్తోంది. దీని కింద మాదక ద్రవ్యాల ఉత్పత్తి, అమ్మకం, కొనుగోలు, వినియోగానికి సంబంధించిన నేరాలకు కఠిన శిక్షలు విధిస్తోంది. యువతలో మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని నివారించడానికి, బాధితులకు చికిత్స అందించడానికి జాతీయ స్థాయి కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తోంది. 'నషా ముక్త్ భారత్ అభియాన్' వంటి కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పన, వ్యసన విముక్తి కేంద్రాల ఏర్పాటును ప్రోత్సహిస్తోంది. మాదక ద్రవ్యాల వినియోగం తీరు, వ్యసనానికి కారణాలు, దాని ప్రభావాలపై డేటా సేకరించి, నివారణకు సంబంధించిన పరిశోధనలను ప్రోత్సహిస్తోంది.

మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నియంత్రించడానికి అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాలు, సంస్థలతో ఒప్పందాలు చేసుకుని, సహకారాన్ని కొనసాగిస్తోంది.

తెలంగాణ రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. డ్రగ్స్, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడానికి పోలీస్, ఎక్సైజ్ శాఖలు సంయుక్తంగా దాడులు నిర్వహిస్తున్నాయి. నగరాల్లో, ముఖ్యంగా విద్యాసంస్థల పరిసరాల్లో నిఘా పెంచాయి. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల్లో మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడానికి 'ప్రహరీ క్లబ్‌లు' వంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తోంది. 'మత్తువదలరా' వంటి నినాదాలతో ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది. మాదక ద్రవ్యాలకు బానిసలైన వారికి కౌన్సిలింగ్ అందించడానికి, వ్యసన విముక్తి కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. బాధితులకు పునరావాసం కల్పించడంపై కూడా దృష్టి సారిస్తున్నారు. మాదక ద్రవ్యాల సరఫరాదారులు, వినియోగదారులపై కఠిన చర్యలు తీసుకుంటోంది. డ్రగ్స్ కేసుల్లో పట్టుబడిన వారిపై %చీణూూ% చట్టం కింద కేసులు నమోదు చేసి జైలు శిక్ష విధించబడుతోంది. కేవలం పోలీసు చర్యలతోనే కాకుండా, సామాజిక బాధ్యతగా ప్రజలు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు ఈ సమస్యపై దృష్టి సారించాలని, యువతను రక్షించాలని ప్రభుత్వం పిలుపునిస్తోంది. ప్రభుత్వాలు ఎంత ప్రయత్నించినా, మాదక ద్రవ్యాల సమస్య ఇంకా తీవ్రంగానే ఉంది. దీనికి అనేక కారణాలున్నాయి: గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ బెల్ట్ షాపుల ద్వారా మద్యం, పాన్ షాపుల్లో సిగరెట్లు, గుట్కా వంటివి ఎలాంటి వయసు నిబంధనలు లేకుండా విచ్చలవిడిగా లభిస్తున్నాయి. వీటిపై పటిష్టమైన నిఘా, నియంత్రణ అవసరం.

మాదక ద్రవ్యాల వ్యాపారులు కొత్త కొత్త మార్గాలను, పద్ధతులను అనుసరిస్తూ చట్టాలను తప్పించుకుంటున్నారు. డార్క్ వెబ్, క్రిప్టోకరెన్సీల ద్వారా అక్రమ వ్యాపారం పెరిగింది. వ్యసన విముక్తి కేంద్రాలు, కౌన్సిలింగ్ సెంటర్లు ఇంకా సరిపడా సంఖ్యలో లేవు. ఉన్న వాటిలో కూడా సరైన సేవలు అందుబాటులో లేకపోవడం ఒక సమస్య. పిల్లలు వ్యసనాలకు బానిస అవుతున్నారని గుర్తించడంలో లేదా గుర్తించినా తగిన చర్యలు తీసుకోవడంలో కొంతమంది తల్లిదండ్రులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కేవలం ఉపన్యాసాలు, ర్యాలీలకు పరిమితం కాకుండా, యువతకు సులభంగా అర్థమయ్యే రీతిలో, వారి ఆలోచనలకు తగ్గట్టుగా వినూత్న అవగాహన కార్యక్రమాలు రూపొందించాలి. వ్యసన విముక్తి పొందిన వారికి సమాజంలో తిరిగి కలిసిపోవడానికి, ఉపాధి పొందడానికి తగిన పునరావాస కార్యక్రమాలు తక్కువగా ఉన్నాయి. దీనివల్ల వారు మళ్లీ వ్యసనాల్లోకి జారుకునే ప్రమాదం ఉంది. మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయం. అయితే, ఈ మహమ్మారిని సమూలంగా నిర్మూలించాలంటే ప్రభుత్వంతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ – తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మత పెద్దలు, స్వచ్ఛంద సంస్థలు – సమష్టిగా కృషి చేయాలి. చట్టాల అమలుతో పాటు, ప్రజల్లో అవగాహన పెంచడం, వ్యసన విముక్తికి పూర్తిస్థాయి మద్దతు ఇవ్వడం, యువతకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలు చూపడం ద్వారానే ఈ సమస్యను అధిగమించి, సురక్షితమైన భవిష్యత్తును నిర్మించగలం.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి




బుధవారం దామెర మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు ప్రకాష్ రెడ్డి పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వదేయమని. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. లబ్ధిదారులకు విడుదల వారీగా రూ 5 లక్షల అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇళ్లను నిర్మించుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. అలాగే ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని, అలాగే ప్రభుత్వ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు.

## రాజన్న ఆలయంలోని పలు విభాగాలలో ఈవో ఆకస్మిక తనిఖీ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** బుధవారం రోజున వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో రాధాబాయి ఆలయంలోని శానిటేషన్, సెంట్రల్ గోదాం, భక్తులకు ఉచితంగా వితరణ చేసే పులిహోర ప్రసాదం తయారీని ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఈవో వెంట పర్యవేక్షకులు జీ. శ్రీనివాస్, రాజన్న ఆలయ ఎస్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయాన్ని పండుగ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు అధిక ప్రాధాన్యత

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూన్ 25 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా, అందోల్ వ్యవసాయ క్లస్టర్ సంగుపేట, గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన, రైతు పండుగ సంబరాల్లో ఆయన పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన రైతులను అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, వ్యవసాయం దండగ,నుంచి పండుగగా, మార్చింది ప్రజా ప్రభుత్వం అన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేతృత్వంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా, రాష్ట్రంలో 9, రోజుల్లో 9000, కోట్ల రూపాయలు, రైతు భరోసా పథకంలో భాగంగా రైతుల ఖాతాల్లో ప్రభుత్వం, రైతులకు పెట్టుబడి సహాయాన్ని, జమచేసి, రైతులకు అండగా నిలిచింది అన్నారు, సంగారెడ్డి జిల్లాలో 3,12,879, మంది రైతుల ఖాతాలలో రూ,383, 48, కోట్ల రూపాయలు, ఎకరాకు 6000 చొప్పున, పెట్టుబడి డబ్బులు రైతు భరోసా పథకం కింద జమ చేసినట్లు తెలిపారు, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం, రైతు సుభిక్షంగా ఉండేలా కృషి చేస్తున్నది అన్నారు, రైతు రాజుగా ఉండేలా, వ్యవసాయాన్ని పండుగలా మార్చే విధంగా, ప్రభుత్వం రైతు సంక్షేమమె ధ్యేయంగా, రైతు భరోసా పథకంతో పాటు, సన్నధాన్యానికి క్వింటాల్కు, రూ,500, బోనస్, రూ, 2,లక్షల రుణమాఫీ,లాంటి పతాకాలను సమర్ధవంతంగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సారధ్యంలోని ప్రజాప్రభుత్వానికి దక్కుతుందన్నారు, జిల్లాలో రైతు భరోసా 95,%, మంది రైతులకు అందజేసినట్లు, మిగిలిన 5% మంది రైతులకు రైతు భరోసా అందించనున్నట్లు తెలిపారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి,ప్రావీణ్య, మాట్లాడుతూ, జిల్లాలో రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందిన రైతులు, రైతు భరోసా డబ్బులను, వినియోగించుకొని, నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన లైసెన్స్ డీలర్ల వద్ద, కొనుగోలు చేసి, బంగారు పంటలు పండించాలని, ఈ సందర్భంగా జిల్లాలోని రైతులకు తెలియ చేశారు, ఈ కార్యక్రమంలో, జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, జగన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి, శివప్రసాద్, ఆర్డీవో పాండు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు,రైతు సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు....

## రాజధాని నిర్మాణానికి బంగారు గాజులు విరాళం

అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి మంగళవారం ఇద్దరు మహిళలు విరాళం ఇచ్చారు. తెనాలికి చెందిన నన్నపనేని ఉదయలక్ష్మి 36 గ్రాముల 546 మిల్లీగ్రాముల బంగారు గాజులతో పాటు రూ.1 లక్ష చెక్కును విరాళంగా సీఎం చంద్రబాబుకు అందించారు. అదేవిధంగా విజయవాడకు చెందిన వెలగపూడి చంద్రావతి రూ.50 వేల విరాళం ఇచ్చారు. వృద్ధులైన ఆ ఇద్దరు మహిళలు రాష్ట్రానికి మంచి రాజధాని ఉండాలని ఆకాంక్షతో విరాళం ఇవ్వడం గొప్ప విషయమని సీఎం అభినందించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**దామెర మండల ప్రతినిధి (ప్రజాబలం) జూన్ 25 :** బుధవారం దామర మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. లబ్ధిదారులకు విడుదలవారీగా రూ 5లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇళ్లను నిర్మించుకోవాలని,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని,అలాగే ప్రభుత్వఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు.

# పుల్కల్ మండలంలో ఘనంగా రైతు భరోసా సంబరాలు

ప్రజా పాలనలో ప్రజలకు నేస్తంగా ప్రభుత్వం పని చేస్తుంది

రైతు వేదికలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గారెడ్డి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూన్ 25 ప్రజాబలం** )సంగారెడ్డి జిల్లా, అందోల్ నియోజకవర్గం పుల్కల్ మండల పరిధిలోని, గొంగులూరు, పుల్కల్, పెద్దరెడ్డిపేట, గ్రామాలలో రైతు భరోసా పండగ సంబరాలు ఘనంగా నిర్వహించారు, ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, రైతు వేదికలలో జరిగిన, ముఖ్యమంత్రి సంభాషణలో, రైతుల గురించి మాట్లాడిన తీరు, రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దుర్గారెడ్డి, అన్నారు, ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఏమేమి కావాలో అవన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని ఆయన తెలిపారు, రైతు భరోసా ద్వారా అనేకమంది రైతులకు, పెట్టుబడి సహాయం లభించడం వారికి ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి కి, ప్రభుత్వానికి, ప్రజల తరపున రైతుల తరఫున ఆయన అభినందనలు తెలియజేశారు, రెండు లక్షల వరకు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇలా అనేక సంక్షేమ పథకాలు, ప్రజలకు నెరవేర్చడం, ఒక్క కాంగ్రెస్ పార్టీ వలనే అయిందని, ప్రజలకు నేస్తంగా ప్రభుత్వం పని చేస్తుందని మునుముందు ఇంకా సంక్షేమ పథకాలు, ప్రజల కోరిక మేరకు ప్రభుత్వం ఇస్తుందని, ఆయన తెలిపారు, రైతుల ముందు భవిష్యత్తు కోసమే, 160 కోట్లతో కెనాల్ సిసి పనులు ప్రారంభించడం జరిగిందని, రైతు మేలుకొరకే ప్రభుత్వం నుండి రాష్ట్ర వైద్య శాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ, ముందు చూపుతో, అనేక పెద్ద పెద్ద పనులను చేస్తున్నాడని, మండలంలోని ప్రజలందరూ ఆయనకు రుణపడి ఉండాలని, కాంగ్రెస్ పార్టీ తరపున రైతుల తరఫున, మంత్రివర్యులకు



ధన్యవాదాలు తెలుపుతున్నామని, ఆయన చెప్పారు, ఈ కార్యక్రమంలో ఏవో చైతన్య, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎట్టి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులు ఉదయ్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఇమ్రాన్, మాజీ జెడ్పిటిసిలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు....

# అగ్రహారం హనుమాన్ దేవాలయం ముందు ఘోర రోడ్డు ప్రమాదం.

## అక్కడికక్కడే మృతి చెందిన ద్విచక్ర వాహనదారుడు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** బుధవారం రోజున వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన శేఖర్ అనే వ్యక్తి దుర్మరణం చెందాడు. శేఖర్ స్థానికంగా ఓ పెట్రోల్ బంకులో పనిచేస్తూ జీవన కొనసాగిస్తున్నాడు. బుధవారం ఉదయం టాటా ఏసీ గూడ్స్ ఆటో వాహనం అగ్రహారం హనుమాన్ దేవాలయం ముందు యూటర్న్ తీసుకుంటుండగా ద్విచక్ర వాహనంపై అతివేగంగా వచ్చి శేఖర్ ఢీకొట్టాడు. అతివేగంగా ఆటోను ఢీకొట్టడంతో శేఖర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ప్రమాదంలో స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరుగుతున్న వరుస ప్రమాదాలతో వాహనదారులంతా నెమ్మదిగా మరియు జాగ్రత్తగా నడపలని, ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి, వాహనాలు నడపాలని పోలీసులు సూచిస్తున్నారు.

# యువత మాదక ద్రవ్యాల భారిన పడొద్దు...

జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల,జిల్లా హాస్పిటల్ ను తనిఖీ.

మెడికల్ స్టూడెంట్స్ కు అన్నీ రకాల వసతులను కలిపించాలి,నాణ్యమైన విధ్యను భోదించాలి.

జిల్లా హాస్పిటల్ కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి,హాస్పిటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి.

డ్రగ్ కంట్రోల్ అడ్మిన్ డీజీ ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ షా నవాజ్ ఖాసిం ఐపిఎస్.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/బుధవారం నాడు సంగారెడ్డి జిల్లా హాస్పిటల్, మెడికల్ కళాశాలను సందర్శించిన డ్రగ్ కంట్రోల్ అడ్మిన్ డీజీ ,ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ షా నవాజ్ ఖాసిం ఐపిఎస్ ఈ సందర్భంగా మెడికల్ విద్యార్థులకు ఉండవలసిన కనీస వసతులు క్లాస్ రూమ్స్,మెడికల్ ల్యాబ్స్,విద్యార్థుల హాస్టల్ రూమ్,తదితర వసతులను ఆయన తనిఖీ చేశారు,ఆనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ భోజనం,నాణ్యతను, క్లాస్ భోదించే విధానం గురించి అడిగి తెలుకున్నారు,మెడికల్ విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని, విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని,విలువలతో కూడిన విధ్యను అందించాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు,యువత మాదక ద్రవ్యాల భారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,జిల్లా పోలీసుశాఖ కో-ఆర్డినేషన్ తో విద్యార్థులల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు,అనంతరం జిల్లా హాస్పిటల్ ను సందర్శించి,





హాస్పిటల్ పరిసరాల పరిశుభ్రతను, పురుషుల, మహిళల వర్డ్స్ పరిశుభ్రత, ఐ.సి.యు లో ఉండవలసిన అత్యవసర సదుపాయాలను పరిశీలించారు. అదేవిధంగా రోగులకు అందించే ఆహారం తయారీ నాణ్యతను ఆయన తనిఖీ చేశారు,కార్పొరేట్ హాస్పిటల్లకు ధీటుగా మెరుగైన వైద్య సేవలను అందించాలని హాస్పిటల్ యాజమాన్యానికీ సూచనలు చేశారు,ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఐఎఎస్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,మెడికల్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ మాధురి, సూపరిండెంట్ అనిల్ కుమార్, సంగారెడ్డి డియస్పీ సత్యయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న కోడెలకు దాన కోసం పచ్చిగడ్డి సాగు చేయాలి.

3 గ్రామాలలోని 82 ఎకరాల ప్రభుత్వ భూముల్లో పెంచాలని ఆదేశం.

గోశాలలో నియమించిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలి.

తిప్పాపూర్ గోశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన గోశాలలోని కోడెల దాన కోసం పచ్చి గడ్డిని సాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ గోశాలను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గోశాల ఆవరణ, కోడెలు, గడ్డిని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గోశాల ఆవరణలో మట్టిని చదును చేయించాలని సూచించారు. కోడెలకు నిత్యం పచ్చి గడ్డి అందించేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వేములవాడ పరిధిలోని హనుమక్క పల్లి లో 22 ఎకరాలు, మర్రిపల్లిలో 40 ఎకరాలు, మూడపల్లిలోని 20 ఎకరాలు మొత్తం 82 ఎకరాల ప్రభుత్వ భూములలో పచ్చి గడ్డి పెంపకానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డిని ఆదేశించారు. అలాగే గోశాలలో పనిచేసేందుకు ఇటీవల నియమించిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని, వారికి డ్రెస్ కోడ్, ఐడి కార్డు అందించాలని సూచించారు. సిబ్బంది నిర్వహించవలసిన విధులపై శిక్షణ అందజేయాలని, అలాగే సైలేజ్ బేరింగ్ మిషన్ కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రాజన్న ఆలయ ఇన్చార్జి ఈవో రాదాబాయి, పశు సమర్ధక అధికారి రవీందర్ రెడ్డి, రాజన్న ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భారత మాజీ ప్రధాని వి.పి.సింగ్ 94వ జయంతి సందర్భంగా ఘన నివాళి.

## ఉమ్మడి జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** భారతదేశ చరిత్రలో తొలిసారిగా వెనుకబడిన తరగతులకు రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు హక్కు కల్పించిన మహానేత, భారత మాజీ ప్రధాని విశ్వనాథ ప్రతాప్ సింగ్ 94వ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. 1993 లో కేంద్ర ప్రభుత్వ స్థాయిలో బీసీలకు విద్య, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు అమలులోకి రావడం ద్వారా వి.పి.సింగ్ దూర దృష్టి, సామాజిక న్యాయం పట్ల నిబద్ధత స్పష్టమవుతుందన్నారు. ఆయన ఆధ్వర్యంలో మండల కమిషన్ సిఫార్సులు అమలై, బీసీ వర్గాలకు నిజమైన సాధికారిత దిశగా ప్రణాళికలు రూపొందించబడినవి అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ తెలివితేటలు ఉన్నప్పటికీ ఆర్థికంగా వెనుకబడిన బీసీ వర్గాల అభివృద్ధికి బీజాలు వేసిన విపి సింగ్ సేవలు మరువలేనివి, ఆయన చూపిన మార్గంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నడవాలని, బీసీలు రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చెందేందుకు మరిన్ని చట్టాలు, సంక్షేమ పథకాలు రూపొందించాల్సిన అవసరం ఉంది అని ఆయన అన్నారు.

సామాజిక న్యాయం, సమాన అవకాశాల పరిరక్షణకు ఆయన చేసిన సేవలు ఆదర్శప్రాయమని, బీసీ వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం నేటికీ ప్రేరణగా నిలుస్తుంది అని పేర్కొన్నారు. బీసీ సంఘాలు, మేధావులు, సామాజికవేత్తలు ఆయన సేవలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని అన్నారు.

## మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా- అవగాహన వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు.

### విద్యార్థి దశ నుండే డ్రగ్స్ పైన అవగాహన కలిగి ఉండాలి, వేములవాడ రూరల్ ఎస్సై అంజయ్య.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా - అవగాహన వారోత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల యందు విద్యార్థులచే చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల గురించి, వాటి వల్ల జరిగే నష్టం గురించి విద్యార్థి దశ నుంచే మాదకద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కలిగి ఉంటే వాటి జోలికి వెళ్ళకుండా వారితోపాటు వారి చుట్టుపక్కల ఉన్న వారికి కూడా అవగాహన కల్పిస్తారు. తద్వారా ప్రతి ఒక్కరికి అవగాహన ఏర్పడుతుంది. మాదకద్రవ్యాల గురించి ఏదైనా సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1908 నెంబర్ కి సమాచారం ఇవ్వాలి అని తెలిపారు.




## సింగరేణి భవిష్యత్తు కోసం కృషి చేస్తా

### -14 మంది డిపెండెంట్లకు నియామక పత్రాల పంపిణీ
### -కార్మిక శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 25:**సింగరేణి భవిష్యత్తు కోసం కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మందమర్రి ఏరియా జీఎం కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనింగ్, కార్మిక శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి పాల్గొని 14 మంది బొగ్గుగని కార్మికుల డిపెండెంట్లకు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బొగ్గుగని కార్మికులంటే మా కాకా వెంకటస్వామికి అమితమైన ప్రేమ ఉండేదన్నారు. ఆయన కేంద్ర కార్మిక మంత్రిగా ఉన్న సమయంలో, నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థ మూసివేయకుండా అప్పటి ప్రధాన మంత్రి పీవీ నరసింహారావుతో చర్చించి, ఎన్టీపీసీ నుంచి రూ.400 కోట్లు రుణం ఇప్పించి సంస్థను ఆదుకున్నారన్నారు. లక్షలాది కార్మిక కుటుంబాలకు బాసటగా నిలిచారనీ ఈరోజు సింగరేణి సంస్థ లాభాల బాటలోకి రావడానికి, కార్మికుల క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం ప్రధాన కారణమన్నారు. తెలంగాణలోనే అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు."గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో, సంస్థ అభివృద్ధికి తగిన ప్రయత్నం జరగలేదనీ కేవలం నిధుల వాడకానికే పరిమితమైందన్నారు. ఇకపై కొత్త గనులు, కొత్త ఉద్యోగ అవకాశాలు తీసుకురావడంపై దృష్టి పెడతామన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టే టెండర్లలో సింగరేణి సంస్థ నేరుగా పాల్గొనగలిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న కుటుంబాలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగావకాశం వారి జీవితాలకు మేలు చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య మందమరి ఏరియా కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, ఎస్ ఓ టు జి ఎం విజయ ప్రసాద్ పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, సీనియర్ పిఓ కార్తీక్ సత్యనారాయణ ఆఫీస్ సూపరిండెంట్ రాజలింగు తదితరులు పాల్గొన్నారు.



## పౌష్టికాహారం అందిస్తూ, పాఠాలు బోధించాలి.

### అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ.
### కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.

**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పౌష్టికార అందిస్తూ పాఠాలు బోధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాలను బుధవారం ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకి అందిస్తున్న కోడిగుడ్లు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. పిల్లలకు పౌష్టికారు అందిస్తూ పాఠాలు బోధించాలని సూచించారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలలో తరగతులను పరిశీలించారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు విధులకు హాజరు కాకపోవడంతో పరిశీలించి, విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్ ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు.




## కార్మిక శాఖ మంత్రి వివేక్ కి జీఎం ఆఫీస్ పిట్ కమిటి సత్కారం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 25:**మందమర్రి జిఎం కార్యాలయంలో జరిగిన కారుణ్య నియామక పత్రాల అందజేత కార్యక్రమం సందర్భంగా కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామినీ జి.ఏం కార్యాలయం ఏఐటీయూసీ ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్, జీఎం ఆఫీస్ స్ట్రక్చర్ కమిటీ సభ్యులు సి.వి. రమణ, పిట్ కమిటీ సభ్యులు బింగి సత్యనారాయణ, అనంతలక్ష్మి, తోకల జ్యోతి, రమ్యసుధ, సుమలత, జలధి, లక్ష్మణ్, లక్కాకుల శ్రీనివాస్, ఇనుముల రాములు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ.







**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గొర్రె రాజవ్వ - మైసయ్యలకు చెందిన ఇల్లు సోమవారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురికాగా బుధవారం రోజున బాధిత కుటుంబ సభ్యులను బి.ఆర్.ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. ముందుగా ప్రమాదం జరిగిన ఇంటిని పరిశీలించి రాజవ్వ కుటుంబ సభ్యులతో ఆయన మాట్లాడారు. ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం కావడం చాలా బాధాకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కోసుకుల రవి, సీనియర్ నాయకులు ఏషా తిరుపతి, గడ్డం హనుమాన్లు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు తీగల శ్రీనివాస్, పసుల అంజి, సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, గ్రామస్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మల్యాల గ్రామంలో బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న మహిళ.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, చందుర్తి, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన కొలుకుల లక్ష్మి గత కొద్ది రోజులుగా బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్నది. బుధవారం తెల్లవారుజామున వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న లక్ష్మి. క్యాన్సర్ బారిన పడ్డ లక్ష్మీ మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు తెలిపారు. మృతులారికి ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. కోడలు ఫిర్యాదు మేరకు చందుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గుడివాడ ఎమ్మెల్యే రాముకు మంత్రి లోకేష్ ఆత్మీయ పలకరింపు

మచిలీపట్నం పర్యటనకు వెళ్తున్న నారా లోకేష్ కు నిమ్మకూరులో ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము,వర్ల కుమార్ రాజా, తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతం పలికారు. ఎన్టీఆర్ స్వగృహం నిమ్మకూరులో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా తో కలిసి, పుష్పగుచ్చాలు అందిస్తూ లోకేష్ కు ఎమ్మెల్యే రాము స్వాగతం పలికారు. గజ మాలలతో సత్కరించారు. నిమ్మకూరు ఆడపడుచులు మంగళ హారతులిచచారు. అందరూ బాగున్నారా అంటూ నిమ్మకూరు గ్రామస్తులు, టిడిపి శ్రేణులను లోకేష్ కుశల ప్రశ్నలడిగారు. చెయ్యి పట్టుకుంటూ, భుజం తడుతూ ఎమ్మెల్యే రాము, కుమార్ రాజా, నిమ్మకూరు గ్రామస్తులను ఆత్మీయంగా పలకరించారు. లోకేష్ వెంట ర్యాలీగా మచిలీపట్నం ఎమ్మెల్యేలు తెలుగు తమ్ముళ్లు తరలివెళ్లారు.

## యువత క్రీడల్లో రాణించాలి.

### వేములవాడలో ముద్ర కోలా వెంకన్న ప్రీమియం క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన చల్మెడ.








**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** యువత క్రీడల్లో రాణించాలని బి ఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. బుధవారం వేములవాడ పట్టణానికి చెందిన 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ముద్ర కోలా వెంకన్న ఆధ్వర్యంలో హైబీపీ గ్యాస్ గోదాం మైదానంలో ఏర్పాటు చేసిన వెంకన్న ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ను చల్మెడ లక్ష్మీనరసింహారావు టాస్ వేసి ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులతో మాట్లాడి టోర్నమెంట్ను విజయవంతం చేయాలన్నారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల్లో రాణించి వారి ప్రతిభ చాటుకోవాలి అన్నారు. యువతను ప్రోత్సహించి ఇలాంటి టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వాహకులకు మాజీ కౌన్సిలర్ ముద్రకోల వెంకటేశం ను ఆయన అభినందించారు. అనంతరం చల్మెడకు నిర్వాహకులు, క్రీడాకారులు శాలువాతో ఘనంగా సత్కరించి, సన్మానించారు. మూడు రోజులపాటు జరిగే ఈ టోర్నమెంట్లో 17వ వార్డు నుండి నాలుగు జట్లు పాల్గొంటున్నాయని శుక్రవారం ఫైనల్ మ్యాచ్ జరగనున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, జోగిని శంకర్, సిరిగిరి చందు, గోలి మహేష్, నాయకులు కొండ కనకయ్య, అంజద్ పాషా, సందీప్, పర్వేజ్, గణేష్, రాకేష్, గోస్కుల రవి, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, టోర్నమెంట్ నిర్వాహకులు వడ్లూరి విష్ణు, మిరియాల సంతోష్, కందుకూరు తారక్, శీలం విజయ్ యాదవ్, మద్దినేని హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి లింగయ్య స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

## -మరణించిన వ్యక్తులను మననం చేసుకోవడం ప్రేమకు నిదర్శనం
## -రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన గనుల శాఖ మంత్రి డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 25:**మందమర్రికి చెందిన దివంగత అసోసియేట్ ప్రొఫెసర్ జి లింగయ్య స్వచ్ఛంద సంస్థ విద్యాభివృద్ధి కోసం చేస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన గనుల శాఖ మంత్రి డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు లింగయ్య స్వచ్ఛత సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యాసామాగ్రి పంపిణీ మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులను విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దివంగత ప్రొఫెసర్ ఎంతగానో కృషి చేశారని తాను కూడా విన్నానని చెప్పారు. మందమర్రి మండల వ్యాప్తంగా 200 మందికి పైగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు ఇతర విద్య సామాగ్రి అందజేయడం మామూలు విషయం కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అధిక శాతం పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకుంటున్నారనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని స్వచ్ఛంద సంస్థ ద్వారా సహకారం అందించడం గొప్ప విషయం అన్నారు. మరణించిన సోదరుని జ్ఞాపకాలను మంచిని విద్యార్థులకు తీసుకు వెళుతూ వారికి అండగా వస్తువులను ఉచితంగా అందజేసే సేవా గుణం అతని సోదరుడు చందర్ కు ఉండటం గొప్ప విషయమన్నారు. ఈ సంస్థకు తన సహకారం ఉంటుందని పేర్కొన్నారు. తన తండ్రి దివంగత కాక వెంకటస్వామి ప్రజలకు చేసిన సేవలను ముందుకు తీసుకు వెళుతున్నానని చెప్పారు. తన తండ్రి నిలబడుతున్న తన తండ్రి నెలకొల్పిన విశాఖ చారిటబుల్ ట్రస్టు ద్వారా అటు ప్రజలకు సేవలందిస్తూనే విద్య వైద్యానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి సంబంధించి ప్రణాళిక బద్ధంగా పనిచేస్తుందని అన్నారు.



పాఠశాలలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తూ మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కార్మిక ఉపాధి కల్పన గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఓ మంచి కార్యక్రమంలో పాల్గొ పాల్గొన్న అనే అనుభూతి దక్కిందన్నారు. అనంతరం 3 మంది విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు ఇతర విద్యాసామాగ్రి ఎంఈఓ తో కలిసి పంపిణీ చేశారు. అంతకుముందు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులుమంత్రి కి ఘన స్వాగతం పలికారు. ప్రముఖ వేద పండితుడు అనంత ఆచార్యులు ఆశీర్వచనాలు అందజేసి వెంకటేశ్వర స్వామి విగ్రహం వద్ద పూజ చేసిన శాలువతో సత్కరించారు. ఉపాధ్యాయులు కూడా మంత్రిని ఘనంగా సన్మానించారు. లింగయ్య చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మంత్రికి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, తహాసిల్దార్ పనకంటి సతీష్ కుమార్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు రామ్ వెంకటేశ్వర్లు, చిలుముల శ్రీనివాస్, తుంగపండి శంకర్, భీం పుత్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 27న హైదరాబాదులో జరిగే ధర్నాను విజయవంతం చేయండి.

## డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు.... ఆవాల నరహరి




**హుజరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూన్ 25** ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసే విధానాలను ప్రతిఘటిస్తూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి అన్నారు. బుధవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోరపల్లిలో కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో తెచ్చిన 25 జీవో నిబంధనలను రద్దు చేయాలని, విద్యా వ్యవస్థను ధ్వంసం చేసే విధానాలను మానుకోవాలని విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను అరికట్టి ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ విద్యను అభివృద్ధి పరచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో విదేశీ ప్రైవేట్ విశ్వ విద్యాలయాలను అనుమతివ్వకూడదని ప్రాథమిక పాఠశాలల్లో ప్రమాణాలు గల పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టి అందుకు సుశిక్షితులైన ఉపాధ్యాయులను నియమించాలని, విద్యారంగానికి 20 శాతం బడ్జెట్ కేటాయించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న 30 వేల పాఠశాలలను అభివృద్ధి చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి పథంలో నడపాలని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో 27 నా హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాకు విద్యా పరిరక్షణ కమిటీ భాగస్వామ్య సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ మండల అధ్యక్షులు వేణుమాధవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్. సమ్మయ్య, పి.రాజయ్య, పి.రాజు, కుమారస్వామి, రవికాంత్ రాజు, పద్మ,విజెందర్ రెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 25:**మున్సిపాలిటీలలో వందరోజుల ప్రణాళికలో భాగంగా మెప్మా విభాగం ఆధ్వర్యంలో పాత బస్టాండ్ ఏరియాలో చేపట్టిన స్ట్రీట్ వెండర్ ఫుడ్ ఫెస్టివల్ ను మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ప్రారంభించారు. పట్టణంలో ఉన్న మెప్మా సంఘ సభ్యురాళ్ళు వీధి విక్రయదారులు తయారు చేసినటువంటి తినుబండారాలను విక్రయించారు. ఈ కార్యక్రమంలో మెప్మా టిఎంసి రఘురాం, ఆర్పీలు రెండ్ల రుక్మిణి, తగరం అరుణ, భాస్కరీ సునీత, మద్దెల కల్పన, మొయ్య లావణ్య, సంఘ సభ్యురాలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో పూర్తయిన స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు

## రాష్ట్ర స్థాయిలో జూలై1నుండి 5వరకు ఎంపిక

## జిల్లా క్రీడల అధికారి శ్రీనివాస్



**హుజరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి జూలై25**తెలంగాణలోని స్పోర్ట్స్ పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశం కోసం బుధవారం విద్యార్థులకు ఎంపిక పోటీలు నిర్వహించామని జిల్లా క్రీడల అధికారి శ్రీనివాస్ తెలిపారు.మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో వివిధ క్రీడా పోటీలు నిర్వహించమని తెలిపారు.జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో జూలై 1 నుంచి 5 వరకు ఎంపిక పోటీలు ఉంటాయన్నారు.రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులకు 60 మంది బాలికలకు 60 మంది బాలురులకు అడ్మిషన్లు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు రమేష్,శంకరయ్య, నర్సయ్య, బన్సీలాల్,రమ, శ్రీనివాస్, కృష్ణ, దాతత్రి, శ్రీనివాస్, లక్ష్మణ్, సమ్మయ్య, ప్రతిమా, సత్యనారాయణ,శ్రీలత, శ్రీనివాస్ లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం

## రాష్ట్ర కార్మిక,భూగర్భ గనుల శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 25 :** రాష్ట్రంలో నిరుపేదల సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నెరవేరుస్తున్నామని రాష్ట్ర కార్మిక,భూగర్భ గనుల శాఖల మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.బుధవారం జైపూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,మండల తహాశిల్దార్ వనజారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుర్రం సత్యనారాయణ లతో కలిసి హాజరై లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను నిజం చేసి అర్హులైన పేదలకు గూడు కల్పించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తూ అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. నిరుపేదలకు ఆశ్రయం కల్పిస్తూ స్థిర నివాస హక్కును అందిస్తుందని,రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 3 వేల 500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. స్వంత ఇంటి స్థలం కలిగి ఉండి అర్హత గల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద ఆర్థిక సహాయం అందిస్తుందని, ఇంటి నిర్మాణానికి ఉ చితంగా ఇసుకను సరఫరా చేస్తుందని,లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకొని పథకం లబ్ధి పొందాలని తెలిపారు. బుధవారం రోజున మండలంలోని 11 గ్రామపంచాయతీలకు చెందిన 316 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని, గతంలో అందించిన 198 మంది లబ్ధిదారులతో కలిపి మొత్తం 514 మందికి అందించడం జరిగిందని, పైలెట్ ప్రాజెక్టు క్రింద మండలంలో 117 మంది లబ్ధిదారులకు పట్టాలు అందించడం జరిగిందని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు రైతు శ్రేయస్సుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతుభరోసా నిధులను అర్హులైన రైతుల ఖాతాలలో జమ చేయడంతో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని,వానాకాలం పంట సాగు ప్రారంభానికి ముందే పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు.అనంతరం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాలో 1 లక్షా 52 వేల 442 రైతుల ఖాతాలలో నగదు జమ

## జిల్లా వ్యవసాయ అధికారి కల్పన



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 25 :** రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన రైతుభరోసా పథకంలో భాగంగా 1 లక్షా 52 వేల 442 రైతుల ఖాతాలలో 198 కోట్ల 58 లక్షల 37 వేల 377 రూపాయలు జమ చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 18 మండలాలలోని 419 గ్రామాలలో 1 లక్షా 71 వేల 307 మంది రైతులకు 205 కోట్ల రూపాయల రైతు భరోసా అందించవలసి ఉండగా 1 లక్షా 52 వేల 621 మంది రైతులకు సంబంధించిన 198 కోట్ల 96 లక్షల 63 వేల 519 రూపాయలు ప్రభుత్వ ఖజానాకు పంపించడం జరిగిందని,1లక్షా 52 వేల 442 రైతుల ఖాతాలలో 198 కోట్ల 58 లక్షల 37 వేల 377 రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు.

# బావిని తవ్వి బాలుడి మృతదేహం వెలికితీత

రంగారెడ్డి మైలార్ దేవ్ పల్లి లక్ష్మి గూడా లో విషాద ఛాయలు నెలకొన్నాయి. బావిలో పడ్డ ఐదు ఎండ్ల బాలుడి మృతదేహాన్ని సహాయక బృందాలు బయటకు తీసాయి. 12 గంటలుగా సహాయక బృందాలు శ్రమించాయి. తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు కుటుంబ సభ్యులు విషాదం లో మునిగిపోయారు. మంగళవారం మధ్యాహ్నం ఐదేళ్ల ప్రిన్స్ ఆడుకుంటూ ప్రమాదవశాత్తు బావిలో పడిపోయాడు. బావిలో ఉన్న నీటిని తోడి, బుల్డోజర్స్ తో బావిని తొవ్వి మృతదేహాన్ని అధికారులు బయటకు తీసారు. తమ గారాల పట్టి ఇక లేడనే అనే విషయాన్ని తల్లితండ్రులు జీర్ణించుకోలేక పోతున్నారు. గుండెలు బాదుకుంటూ విలపిస్తున్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com